TELTEL/2021/81079

తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

సోమవారం జూలై 8,2024





## వైభవంగా ఆషాఢ బోనాలు ప్రారంభం





సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ సోమవారం జూలై 8,2024 పేజీలు :8 వెల :రూ 6/-


# ఖర్చు తక్కువ... సాగు ఎక్కువ

# 6 ప్రాజెక్టులపై స్పెషల్ ఫోకస్

-'ఆరు' త్వరగా పూర్తి చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశం

-రూ.241 కోట్లు వెచ్చిస్తే 48 వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చే అవకాశం




'**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

అసంపూర్తిగా ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడం ద్వారా వేగంగా ఆయకట్టుకు సాగునీరు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పించారు. రూ.241 కోట్లు ఖర్చు చేయడం ద్వారా 48వేల ఎకరాలకు వేగంగా సాగునీరు అందించే ఆరు ప్రాజెక్టులపై ఆయన దృష్టిసారించారు. తక్కువ ఖర్చుతో అసంపూర్తిగా ఉన్నవి పూర్తి చేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలో కృష్ణా, గోదావరి పరీవాహకాల్లో అర్ధాంతరంగా పనులు నిలిచిపోయిన ప్రాజెక్టుల వివరాలను నీటిపారుదల శాఖ ఇంజినీర్ల నుంచి తెప్పించుకుని సీఎం పరిశీలించారు. రైతులకు సాగునీరు అందించాలంటే డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఇటీవల పలు దఫాలుగా ఆరు ప్రాజెక్టులపై చర్చించిన ముఖ్యమంత్రి తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ప్రాజెక్టులు, వీలైనంత తొందరగా సాగునీటిని అందించేందుకు వీలున్న వాటిని చేపడితే రైతులకు మేలు జరుగుతుందని.. అందుకు అవసరమైన అంచనాలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఇందులో భాగంగా గోదావరి పరీవాహకంలోని నీల్వాయి ప్రాజెక్టు, పింప్రి ప్రాజెక్టు, పాలెం వాగు, మత్తడి వాగు, ఎస్సారెస్పీ స్టేజీ 2, సదర్మట్ ప్రాజెక్టులను చేపట్టాలని నిర్ణయించారు. నీల్వాయి ద్వారా మంచిర్యాల జిల్లా, పింప్రి ఎత్తిపోతల పథకం కింద నిర్మల్ జిల్లా, పాలెం వాగుతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మత్తడివాగుతో ఆదిలాబాద్ జిల్లా, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రెండో దశతో వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, జనగామ, సూర్యాపేట జిల్లాలకు, సదర్మట్ ప్రాజెక్టుతో నిర్మల్ జిల్లాలోని రైతులకు సాగునీరు అందుతుంది. వీటికి సంబంధించి పనులు పూర్తి చేసేందుకు దాదాపు రూ.241 కోట్లు ఖర్చవుతుందని నీటిపారుదల శాఖ మిగతా 2 పేజీలో

# కొట్లాడుకుంటే నీళ్లు రావు.... కన్నీళ్లే

# విడిపోయిన మనమొక్కటే

గొడవలతో అభివృద్ధికి ఆటంకం

రెండు రాష్ట్రాల మధ్య వివాదాలు ఉంటే.. నష్టమే ఎక్కువ

ఉభయ రాష్ట్రాల సమస్యల్ని ఒక దారికి తెస్తాం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బాగా పనిచేస్తున్నారు

ఏపీలో అభివృద్ధికి అడ్డుపడే భూతాన్ని భూస్థాపితం చేస్తాం

కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో తెదేపా అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

2047కి భారత్‌దేశం ప్రపంచంలోనే నంబర్-1గా ఉంటుంది. అందులో నంబర్ 1 కమ్యూనిటీగా తెలంగాణ, ఏపీలలోని తెలుగుజాతి ఉండాలి. ప్రపంచంలో భారతీయులు అగ్రగామిగా నిలవాలి. అందులో 30-35శాతం మంది తెలుగువారు చోటు సాధించాలి. తెలుగువారు గ్లోబల్ లీడర్లుగా, అగ్రగాములుగా ఉండాలి. ఇటు తెలంగాణ, అటు ఏపీ.. తనకు రెండు కళ్ల లాంటివని, తన చివరి రక్తపుబొట్టు వరకు తెలుగుజాతి ప్రయోజనాలు కాపాడుతూ, అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తానని తెదేపా అధినేత, ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. రెండు రాష్ట్రాల మధ్య వివాదాలు ఉంటే.. లాభం కంటే నష్టమే ఎక్కువ జరుగుతుందని, అందరి మనోభావాల్ని గౌరవిస్తూనే.. ఇచ్చిపుచ్చుకునే ధోరణితో వ్యవహరిస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఇటీవల ఏపీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన ఆయన ఆదివారం తొలిసారి హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌కు వచ్చారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసం నుంచి ర్యాలీగా వచ్చిన ఆయన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా మిగతా 2 పేజీలో

# గ్రూప్-1 ప్రిలిమ్స్ ఫలితాల విడుదల

## ప్రధాన పరీక్షకు 31,382 మంది అభ్యర్థులను ఎంపిక

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

రాష్ట్రంలో 563 గ్రూప్-1 సర్వీసుల పోస్టులకు నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్ష ఫలితాలను టీజీపీఎస్సీ ప్రకటించింది. ప్రధాన పరీక్షకు 31,382 మంది అభ్యర్థులను ఎంపిక చేసింది. ప్రిలిమినరీ పరీక్ష తుది 'కీ'ని అభ్యర్థుల వ్యక్తిగత లాగిన్‌లో పొందుపరిచినట్లు టీజీపీఎస్సీ వెల్లడించింది. ప్రధాన పరీక్షలు అక్టోబరు 21 నుంచి 27 వరకు జరుగుతాయని, హాల్‌టికెట్లు పరీక్ష తేదీకి వారం రోజుల ముందు వెబ్‌సైట్లో పొందుపరుస్తామని తెలిపింది. గ్రూప్-1 తుది 'కీ'లో మాస్టర్ ప్రశ్నపత్రంలో 56, 59 ప్రశ్నలను తొలగించింది. అలాగే 115వ ప్రశ్నకు ప్రాథమిక కీలో సమాధానం 2గా ఉంటే.. తుది 'కీ'లో ఒకటిగా మార్చింది. గ్రూప్-1 పోస్టులకు ఈ ఏడాది ఫిబ్రవరిలో టీజీపీఎస్సీ ప్రకటన జారీ చేసింది. ఈ మేరకు 4,03,667 మంది దరఖాస్తు చేయగా.. జూన్ 9న నిర్వహించిన రాతపరీక్షకు 3,02,172 మంది హాజరయ్యారు. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రాథమిక 'కీ'ని జూన్ 12న ప్రకటించిన కమిషన్.. జూన్ 13 నుంచి 17 వరకు అభ్యంతరాలను స్వీకరించింది. జూన్ 24న అభ్యర్థుల ఓఎంఆర్ పత్రాల ఇమేజింగ్ కాపీలను వెబ్‌సైట్లో పొందుపరిచింది. ప్రధాన పరీక్షకు మల్టీజోన్ వారీగా పోస్టుల సంఖ్యకు అనుగుణంగా 1:50 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేసింది. తెలంగాణ రాష్ట్ర సబార్డినేట్ సర్వీసు నిబంధనలు - 1996 ప్రకారం సంబంధిత కేటగిరీల అభ్యర్థుల సంఖ్య తక్కువగా ఉండడంతో ఆ మేరకు ఆయా కేటగిరీల నుంచి తదుపరి అభ్యర్థులను ఎంపిక చేసింది. క్రీడాకారుల కోటా కింద తదుపరి అభ్యర్థులను త్వరలో ప్రకటిస్తామని టీజీపీఎస్సీ తెలిపింది. గ్రూప్-1 తుది ఫలితాలు ప్రకటించిన తరువాత.. ప్రిలిమినరీ పరీక్షలో అభ్యర్థులు సాధించిన మార్కులు, కటాఫ్ మార్కులను కమిషన్ వెబ్‌సైట్లో పొందుపరుస్తామని పేర్కొంది.

# కన్వీనర్ కోటా బీటెక్ సీట్లు 70,307



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

రాష్ట్రంలో తొలి విడత ఇంజినీరింగ్ కౌన్సెలింగ్‌లో ఈసారి బీటెక్ సీట్లు తగ్గాయి. వెబ్ ఆప్షన్లు సోమవారం ప్రారంభం కానుండగా కన్వీనర్ కోటా సీట్లు 70,307 మాత్రమే అందుబాటులో ఉండనున్నాయి. ఈసారి ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు 173 ఉండగా... వాటిల్లో మొత్తం సీట్లు 98,296. ప్రైవేట్ కళాశాలల్లోని సీట్లలో 70 శాతాన్ని కన్వీనర్ కోటా కింద కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేస్తారు. ఆ ప్రకారం ఈసారి 70,307 సీట్లకు విద్యార్థులు ఐచ్ఛికాలు ఇచ్చుకోవచ్చు. గత సంవత్సరం(2023-24) తొలి విడత కౌన్సెలింగ్‌లో 173 కళాశాలల్లో 1,07,039 సీట్లు ఉండగా...కన్వీనర్ కోటా కింద 76,359 సీట్లు అందుబాటులో ఉన్నాయి. చివరి విడత పూర్తయిన తర్వాత ప్రత్యేక విడత నాటికి సీట్లు పెరిగాయి. ఆ ప్రకారం మొత్తం సీట్లు 1,16,720 అవగా...అందులో కన్వీనర్ సీట్లు 85,671. అంటే నిరుడు కంటే ఈసారి సీట్లు తగ్గాయని స్పష్టమవుతోంది. కాకపోతే రెండు, మూడు విడతల కౌన్సెలింగ్ నాటికి మళ్లీ సీట్లు చాలా వరకు పెరిగే అవకాశం ఉంది.

**ఎందుకు తగ్గాయంటే?**

ఈసారి డిమాండ్ లేని కోర్సులను మూసివేసుకొని వాటి స్థానంలో సీఎస్‌ఈ, సంబంధిత బ్రాంచీల్లో సీట్లను పెంచుకునేందుకు ఆయా కళాశాలలు ఏఐసీటీఈ నుంచి అనుమతి పొందాయి. ఆ ప్రకారం దాదాపు 8 వేల వరకు ఉండొచ్చని సమాచారం. పలు కళాశాలలు సీఎస్‌ఈ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్(ఐవోటీ), సైబర్ సెక్యూరిటీ లాంటి వాటిని కూడా మూసివేసి సీఎస్‌ఈకి దరఖాస్తు చేసుకొని(కన్వర్షన్) అనుమతి తెచ్చుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇంకా వాటికి అనుమతి ఇవ్వలేదు. విద్యాశాఖ ప్రస్తుతం సీఎం రేవంత్‌రెడ్డి వద్దే ఉన్నందున ఆయన అనుమతి ఇస్తే తప్ప వాటిని కౌన్సెలింగ్‌లో చేర్చరు. రెండో విడత నాటికైనా అనుమతి రావొచ్చని భావిస్తున్నారు. మరో వైపు ఏఐసీటీఈ నిబంధనల మేరకు ఆయా కళాశాలలు పెద్ద సంఖ్యలో అదనపు సీట్లకు అనుమతి పొందాయి. అవి దాదాపు 20,500 వరకు ఉన్నట్లు తెలుస్తోంది. వాటికి సర్కారు అనుమతి ఇస్తుందా? లేదా? అన్నది వేచిచూడాలి.

**కౌన్సెలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కమిషనర్**

రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన సికింద్రాబాద్ పాలిటెక్నిక్ కళాశాలలోని ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఇటీవలే నూతన కమిషనర్‌గా బాధ్యతలు తీసుకున్న ఆమె ఆదివారం సైతం దాదాపు రెండు గంటలపాటు ఉండి కౌన్సెలింగ్ ప్రక్రియను పరిశీలించారు. మిగతా 2 పేజీలో






# ఇచ్చిపుచ్చుకునే ధోరణితోనే పరిష్కారాలు సాధ్యం

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

2047కి భారత్‌దేశం ప్రపంచంలోనే నంబర్-1గా ఉంటుంది. అందులో నంబర్ 1 కమ్యూనిటీగా తెలంగాణ, ఏపీలలోని తెలుగుజాతి ఉండాలి. ప్రపంచంలో భారతీయులు అగ్రగామిగా నిలవాలి. అందులో 30-35శాతం మంది తెలుగువారు చోటు సాధించాలి. తెలుగువారు గ్లోబల్ లీడర్లుగా, అగ్రగాములుగా ఉండాలి.

**ఏపీ సీఎం చంద్రబాబు**

ఇటు తెలంగాణ, అటు ఏపీ.. తనకు రెండు కళ్ల లాంటివని, తన చివరి రక్తపుబొట్టు వరకు తెలుగుజాతి ప్రయోజనాలు కాపాడుతూ, అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తానని తెదేపా అధినేత, ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. రెండు రాష్ట్రాల మధ్య వివాదాలు ఉంటే.. లాభం కంటే నష్టమే ఎక్కువ జరుగుతుందని, అందరి మనోభావాల్ని గౌరవిస్తూనే.. ఇచ్చిపుచ్చుకునే ధోరణితో వ్యవహరిస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఇటీవల ఏపీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన ఆయన ఆదివారం తొలిసారి హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌కు వచ్చారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసం నుంచి ర్యాలీగా వచ్చిన ఆయన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. వేల మంది కార్యకర్తలతో ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో చంద్రబాబు మాట్లాడుతూ... తెలంగాణలో తెదేపాకు పూర్వ వైభవం వస్తుందని... ఏపీలో పార్టీ విజయానికి తెతెదేపా శ్రేణులు ప్రత్యక్షంగా, పరోక్షంగా కృషి చేశాయని అన్నారు. 'తమ్ముళ్లూ.. తెలంగాణ గడ్డపైన పుట్టిన పార్టీ ఉండాలా? వద్దా? తెలుగువారి ప్రయోజనాల కోసం తెదేపా ఉండాలా? లేదా' అని అడిగారు. 'త్వరలోనే తెలంగాణలో తెదేపాను పునర్నిర్మిస్తా. యువకుల్ని ప్రోత్సహిస్తాం. 30-40 ఏళ్ల పాటు పార్టీకి పనిచేసే సమర్థ నాయకత్వాన్ని తయారు చేసుకుందాం. ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఇక్కడ పార్టీని అభివృద్ధి చేద్దాం. త్వరలోనే నేను మళ్లీ హైదరాబాద్‌కు వస్తా. పార్టీ ఆఫీసులో సమయం ఇస్తా. మీ దగ్గరకు వచ్చి ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటా. నన్ను అకారణంగా జైల్లో పెడితే ఆరోజు హైదరాబాద్‌లో మీరు చూపించిన చొరవ నా జీవితంలో ఎప్పుడూ మరిచిపోలేను" అని అన్నారు.

**తెదేపా హయాంలో జరిగిన అభివృద్ధితో గణనీయంగా పెరిగిన తెలంగాణ తలసరి ఆదాయం**

"తెలంగాణ తలసరి ఆదాయం గణనీయంగా పెరిగింది. అందుకు కారణం తెదేపా హయాంలో హైదరాబాద్‌లో జరిగిన అభివృద్ధి. ఆ తర్వాత పదేళ్ల చొప్పున పాలించిన కాంగ్రెస్, భారాస ప్రభుత్వాలు కొనసాగించాయి. తెలంగాణ తలసరి ఆదాయం రూ.3,08,732. గుజరాత్, మహారాష్ట్ర కంటే ఎక్కువ. ఏపీ తలసరి ఆదాయం రూ.2,19,518. తెలంగాణకు మంచి బేస్ వచ్చింది. తదుపరి స్థాయికి తీసుకెళ్లేందుకు ఇక్కడి పాలకులకు అవకాశం ఉంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బాగా పనిచేస్తున్నారు.

**తెలుగుజాతి ప్రయోజనాల కోసం పనిచేయాలి**

తెలుగు రాష్ట్రాల ప్రజలం అన్నదమ్ములుగా కొనసాగుతాం. కొందరు గొడవలు పడాలంటున్నారు. కానీ గొడవ పడితే నీళ్లు రావు. పలు విషయాల్లో ఇబ్బందులు ఎదురవుతాయి. కలిసి సామరస్యంగా చర్చించుకుంటే సమస్యలు పరిష్కారం అవుతాయి. తెలంగాణలో కాంగ్రెస్, ఏపీలో ఎన్డీయే ప్రభుత్వాలున్నాయి. తెలుగుజాతి ప్రయోజనాల విషయంలో అందరం కలిసి పనిచేయాలి. శనివారం నాటి సీఎంల సమావేశంలో అధికారులతో కమిటీలు వేసుకున్నాం. రెండు రాష్ట్రాల సమస్యల్ని రానున్న రోజుల్లో ఒక దారికి తెస్తాం. గతంలో నేను చేసిన అభివృద్ధిని కొందరు వక్రీకరించారు. మొత్తం హైదరాబాద్‌ని అభివృద్ధి చేసినందుకే ఉమ్మడి రాష్ట్రం విడిపోయిందంటూ నాకు శాపనార్థాలు పెట్టారు. నేను ఆ రోజు, ఈ రోజు చెబుతున్నా.. ముందు ఒక ప్రాంతంలో అభివృద్ధి జరగాలి. రాజధానితో అభివృద్ధి ప్రారంభమైతే మారుమూల ప్రాంతాలకు విస్తరిస్తుంది.

**విభజన కంటే.. విధ్వంసకర ప్రభుత్వంతో అధిక నష్టం**

2014లో విభజన నాటికి ఏపీ కంటే తెలంగాణ తలసరి ఆదాయం 35 శాతం ఎక్కువుంది. నేను ఏపీ సీఎంగా 2014-19 మధ్య బాగా కష్టపడితే ఆ వ్యత్యాసాన్ని 27.5 శాతానికి తగ్గించా. ఆ తర్వాత ఏపీలో విధ్వంసకర ప్రభుత్వం వచ్చింది. ఏపీ కంటే తెలంగాణ తలసరి ఆదాయం 44 శాతం ఎక్కువ అయింది. విభజన వల్ల జరిగిన నష్టం కంటే ఆ పాలన వల్ల నష్టం ఎక్కువ జరిగింది. ఈసారి ఏపీలో తెదేపా ప్రభుత్వ రాకపోయి ఉంటే.. తెలంగాణకు, ఏపీకి మధ్య తలసరి ఆదాయం 100 శాతం వ్యత్యాసం వచ్చేది.

**తెలుగువారి అదృష్టం ఎన్టీఆర్, పీవీ**

తెలుగుగడ్డపై ఎన్టీఆర్, పీవీ నరసింహారావు పుట్టడం తెలుగువారి అదృష్టం. పటేల్, పట్వారీ, కరణం, మునసబు అనే భయంకరమైన వ్యవస్థను ఎన్టీఆర్ రద్దు చేశారు. అప్పుడు తెలంగాణ ప్రజానీకం తమకు స్వాతంత్ర్యం వచ్చిందని పండగ చేసుకుంది. దేశానికి దశ, దిశ చూపించిన వ్యక్తి పీవీ.

**రాజకీయం అంటే ప్రజల జీవితాల్లో వెలుగు నింపడం**

రాజకీయం అంటే వ్యాపారాలు చేసుకోవడం, భావోద్వేగాలు రెచ్చగొట్టడం కాదు. ప్రజల జీవితాల్లో వెలుగు నింపడం నిజమైన రాజకీయం. నేను సీఎం అయ్యాక.. ఇక్కడ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశా. రెండు రాష్ట్రాల మధ్య సమస్యలను పరిష్కరిద్దామని, వచ్చి కలుస్తానని తెలియజేశా. ఆయన సానుకూలంగా స్పందించారు. రేవంత్‌రెడ్డికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. అన్నదమ్ములు విడిపోయినప్పుడు చిన్నచిన్న సమస్యలు వస్తాయి. భావోద్వేగాలుంటాయి. కానీ ఇబ్బందులు శాశ్వతంగా ఉండొద్దు.

**భూమ్మీద నడవాలని మా మంత్రులకు చెబుతున్నా**

ఏపీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం విజయ దుందుభి మోగించింది. పార్టీ చరిత్రలో ఇంత పెద్ద విజయాన్ని నేను ఎప్పుడూ చూడలేదు. మా మంత్రులకు ఒకటే చెబుతున్నా.. విర్రవీగవద్దని, భూమ్మీద నడవాలని, ప్రజలకు సేవకులమే కానీ పెత్తందార్లం కాదని హితబోధ చేస్తున్నా. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలొద్దని నేను జైల్లో ఉన్నప్పుడు పవన్ కల్యాణ్ బేషరతుగా వచ్చి తెదేపాతో పొత్తు పెట్టుకున్నారు. ఆ తర్వాత భాజపా ముందుకు వచ్చింది. ఏపీని పునర్నిర్మాణం చేయాలనుకున్నాం. ఏపీలో ఉన్నది సైకోనే కాదు.. అదో భూతం కూడా. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు రమ్మని కొందరిని అడిగితే.. 'మీ మీద మాకు నమ్మకం ఉంది. మీకు ట్రాక్ రికార్డుంది. కానీ మీ రాష్ట్రంలో ఒక భూతం ఉంది. మీ ప్రజలు మళ్లీ ఎప్పుడైనా ఆలోచిస్తే- మళ్లీ ఆ భూతం ముందుకు వస్తే మేం ఏం అవుతాం' అని అడుగుతున్నారు. ఆ భూతాన్ని పూర్తిగా భూస్థాపితం చేసే బాధ్యత తీసుకుంటానని నేను వాళ్లకు చెప్పా. రాజకీయాల్లోకి అర్హతలేని వారు వస్తే ఏం జరుగుతుందో ఆ రాష్ట్రంలో గత ఐదేళ్లు నిదర్శనంగా నిలిచింది. రాజకీయాల్లో మంచి వాళ్లు ఉంటే ఏం జరుగుతుందో అది నిరూపించే సమయం ఏపీలో ఇప్పుడు నాకు వచ్చింది. ఏపీలో నాపై అంచనాలు ఎక్కువగా ఉన్నాయి. చాలా మంది ఈరోజే అన్నీ అయిపోవాలని ఆలోచిస్తున్నారు. కానీ ఖజానా చూస్తే ఖాళీ అయిపోయింది. సమస్యల సుడిగుండంలో ఉన్నాం. సంక్షోభంలో అవకాశాలు వెతుక్కోవడం నా నైజం. అక్కడ కోకొల్లలుగా ఉన్న సమస్యలను పరిష్కరించే బాధ్యత నాపై ఉంది. ముందు అక్కడ సెట్ చేసి మీ దగ్గరకు వస్తా" అని చంద్రబాబు తెతెదేపా శ్రేణుల్ని ఉద్దేశించి అన్నారు. జై తెలుగుదేశం.. జైతెలంగాణ అంటూ ప్రసంగాన్ని ముగించారు. ప్రసంగానికి ముందు ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అంతకుముందు తెతెదేపా రాష్ట్ర వ్యవహారాల సమన్వయకర్త కంభంపాటి రామ్మోహన్‌రావుతో ఇక్కడి తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. కార్యక్రమంలో తెతెదేపా నేతలు బక్కని నర్సింలు, అరవింద్‌కుమార్‌గౌడ్, నందమూరి సుహాసిని, జ్యోత్స్న, కాట్రగడ్డ ప్రసూన, నర్సిరెడ్డి, కాశీనాథ్, ప్రేంకుమార్‌జైన్, బంటు వెంకటేశ్వర్లు, సామ భూపాల్‌రెడ్డి, ప్రకాశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తి ప్రాజెక్టులపై సీఎం నజర్

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ అబిడ్స్‌లోని ఇస్కాన్ దేవాలయం ఆధ్వర్యంలో చేపట్టిన జగన్నాథ రథయాత్ర ప్రారంభానికి హాజరైన సందర్భంగా అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిఅసంపూర్తిగా ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడం ద్వారా వేగంగా ఆయకట్టుకు సాగునీరు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పించారు. రూ.241 కోట్లు ఖర్చు చేయడం ద్వారా 48వేల ఎకరాలకు వేగంగా సాగునీరు అందించే ఆరు ప్రాజెక్టులపై ఆయన దృష్టిసారించారు. తక్కువ ఖర్చుతో అసంపూర్తిగా ఉన్నవి పూర్తి చేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలో కృష్ణా, గోదావరి పరీవాహకాల్లో అర్ధాంతరంగా పనులు నిలిచిపోయిన ప్రాజెక్టుల వివరాలను నీటిపారుదల శాఖ ఇంజినీర్ల నుంచి తెప్పించుకుని సీఎం పరిశీలించారు. రైతులకు సాగునీరు అందించాలంటే డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఇటీవల పలు దఫాలుగా ఆరు ప్రాజెక్టులపై చర్చించిన ముఖ్యమంత్రి తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ప్రాజెక్టులు, వీలైనంత తొందరగా సాగునీటిని అందించేందుకు వీలున్న వాటిని చేపడితే రైతులకు మేలు జరుగుతుందని.. అందుకు అవసరమైన అంచనాలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఇందులో భాగంగా గోదావరి పరీవాహకంలోని నీల్వాయి ప్రాజెక్టు, పింప్రి ప్రాజెక్టు, పాలెం వాగు, మత్తడి వాగు, ఎస్సారెస్పీ స్టేజీ 2, సదర్మట్ ప్రాజెక్టులను చేపట్టాలని నిర్ణయించారు. నీల్వాయి ద్వారా మంచిర్యాల జిల్లా, పింప్రి ఎత్తిపోతల పథకం కింద నిర్మల్ జిల్లా, పాలెం వాగుతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మత్తడివాగుతో ఆదిలాబాద్ జిల్లా, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రెండో దశతో వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, జనగామ, సూర్యాపేట జిల్లాలకు, సదర్మట్ ప్రాజెక్టుతో నిర్మల్ జిల్లాలోని రైతులకు సాగునీరు అందుతుంది. వీటికి సంబంధించి పనులు పూర్తి చేసేందుకు దాదాపు రూ.241 కోట్లు ఖర్చవుతుందని ప్రాజెక్టు రెండో దశతో వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, జనగామ, సూర్యాపేట జిల్లాలకు, సదర్మట్ ప్రాజెక్టుతో నిర్మలసాగునీరు అందుతుంది. వీటికి సంబంధించి పనులు పూర్తి చేసేందుకు దాదాపు రూ.241 కోట్లు ఖర్చవుతుందని నీటిపారుదల శాఖ అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి అందజేసింది. వచ్చే ఏడాది 2025 మార్చి నాటికి వందకు వంద శాతం ఈ ప్రాజెక్టుల పనులు పూర్తి చేయాలని, అప్పటికల్లా ఆయకట్టుకు నీరందించే లక్ష్యంతో సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

# వైభవంగా ఆషాఢ బోనాలు ప్రారంభం



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన హైదరాబాద్ గోల్కొండ బోనాలు ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. పోతరాజుల నృత్యాలు, కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనల మధ్య లంగర్‌హౌస్ చౌరస్తాలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, మేయర్ గద్వాల విజయలక్ష్మి అమ్మవారి తొట్టెలు, పలహారం బండికి పూజలు చేశారు. ఇక్కడే గోల్కొండ ఖిల్లా జగదాంబిక మాతకు పట్టువస్త్రాలు సమర్పించారు. కల్లు సాక పెట్టి ఉత్సవాలను ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్పీకర్, మంత్రులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. తెలంగాణ సంస్కృతిని చాటి చెబుతూ సాంస్కృతిక బృందాలు, పోతరాజులు నృత్యాలతో అమ్మవారి తొట్టెల ఊరేగింపు గోల్కొండకు బయలుదేరింది. దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజారామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఉప మేయర్ శ్రీలతారెడ్డి, ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ చిన్నారెడ్డి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కొత్వాల్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. గత ప్రభుత్వం తెలంగాణను ఆర్థిక సంక్షోభంలోకి తీసుకెళ్లిందని, జగదాంబిక మాత ఆశీస్సులతో రాష్ట్రం ఈసంక్షోభం నుంచి బయటపడాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. లంగర్‌హౌస్‌లో గోల్కొండ బోనాల వేడుకలను ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, సీఎం రేవంత్‌రెడ్డికి మాత దీవెనలు అందించాలని వేడుకున్నామని అన్నారు. దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. బోనాలకు గతంతో పోల్చితే 10శాతం నిధులు అధికంగా కేటాయించామన్నారు. ఈ వేడుకలకు ప్రభుత్వం తరఫున అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు.

**కుండల్లో బోనం ఆరోగ్యపరంగా మేలు**

ఈనాడు, హైదరాబాద్: కుమ్మరి కులవృత్తి పరిరక్షణ, ప్రోత్సాహం కోసం తెలంగాణలో బోనాల ఉత్సవాల్లో కుండల్లోనే బోనాలు చేయాలని ప్రభుత్వపరంగా ఉత్తర్వులు ఇస్తామని మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్‌లు తెలిపారు. కుండల్లో బోనం ఆరోగ్యపరంగా మేలైనదన్నారు. ఆదివారం వారు రాష్ట్ర కుమ్మరశాలివాహన సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ లోయర్‌ట్యాంక్‌బండ్ వద్ద కనకాల కట్ట మైసమ్మ దేవాలయం వద్ద జరిగిన తెలంగాణ కుమ్మర్ల తొలి బోనాల జాతరలో మంత్రులతో పాటు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, రాష్ట్ర కుమ్మర శాలివాహన సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జయంతరావు, దయానంద్ పాల్గొన్నారు.

# కన్వీనర్ కోటా బీటెక్ సీట్లు 70,307

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో తొలి విడత ఇంజినీరింగ్ కౌన్సెలింగ్‌లో ఈసారి బీటెక్ సీట్లు తగ్గాయి. వెబ్ ఆప్షన్లు సోమవారం ప్రారంభం కానుండగా కన్వీనర్ కోటా సీట్లు 70,307 మాత్రమే అందుబాటులో ఉండనున్నాయి. ఈసారి ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు 173 ఉండగా... వాటిల్లో మొత్తం సీట్లు 98,296. ప్రైవేట్ కళాశాలల్లోని సీట్లలో 70 శాతాన్ని కన్వీనర్ కోటా కింద కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేస్తారు. ఆ ప్రకారం ఈసారి 70,307 సీట్లకు విద్యార్థులు ఐచ్ఛికాలు ఇచ్చుకోవచ్చు. గత సంవత్సరం(2023-24) తొలి విడత కౌన్సెలింగ్‌లో 173 కళాశాలల్లో 1,07,039 సీట్లు ఉండగా...కన్వీనర్ కోటా కింద 76,359 సీట్లు అందుబాటులో ఉన్నాయి. చివరి విడత పూర్తయిన తర్వాత ప్రత్యేక విడత నాటికి సీట్లు పెరిగాయి. ఆ ప్రకారం మొత్తం సీట్లు 1,16,720 అవగా...అందులో కన్వీనర్ సీట్లు 85,671. అంటే నిరుడు కంటే ఈసారి సీట్లు తగ్గాయని స్పష్టమవుతోంది. కాకపోతే రెండు, మూడు విడతల కౌన్సెలింగ్ నాటికి మళ్లీ సీట్లు చాలా వరకు పెరిగే అవకాశం ఉంది.

**ఎందుకు తగ్గాయంటే?**

ఈసారి డిమాండ్ లేని కోర్సులను మూసివేసుకొని వాటి స్థానంలో సీఎస్ఈ, సంబంధిత బ్రాంచీల్లో సీట్లను పెంచుకునేందుకు ఆయా కళాశాలలు ఏఐసీటీఈ నుంచి అనుమతి పొందాయి. ఆ ప్రకారం దాదాపు 8 వేల వరకు ఉండొచ్చని సమాచారం. పలు కళాశాలలు సీఎస్ఈ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్(ఐవోటీ), సైబర్ సెక్యూరిటీ లాంటి వాటిని కూడా మూసివేసి సీఎస్ఈకి దరఖాస్తు చేసుకొని(కన్వర్షన్) అనుమతి తెచ్చుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇంకా వాటికి అనుమతి ఇవ్వలేదు. విద్యాశాఖ ప్రస్తుతం సీఎం రేవంత్‌రెడ్డి వద్దే ఉన్నందున ఆయన అనుమతి ఇస్తే తప్ప వాటిని కౌన్సెలింగ్‌లో చేర్చరు. రెండో విడత నాటికైనా అనుమతి రావొచ్చని భావిస్తున్నారు. మరో వైపు ఏఐసీటీఈ నిబంధనల మేరకు ఆయా కళాశాలలు పెద్ద రాష్ట్ర ప్రభుత్వం ఇంకా వాటికి అనుమతి ఇవ్వలేదు. విద్యాశాఖ ప్రస్తుతం సీఎం రేవంత్‌రెడ్డి వద్దే ఉన్నందున ఆయన అనుమతి ఇస్తే తప్ప వాటిని కౌన్సెలింగ్‌లో చేర్చరు. రెండో విడత నాటికైనా అనుమతి రావొచ్చని భావిస్తున్నారు. మరో వైపు ఏఐసీటీఈ నిబంధనల మేరకు ఆయా కళాశాలలు పెద్ద సంఖ్యలో అదనపు సీట్లకు అనుమతి పొందాయి. అవి దాదాపు 20,500 వరకు ఉన్నట్లు తెలుస్తోంది. వాటికి సర్కారు అనుమతి ఇస్తుందా? లేదా? అన్నది వేచిచూడాలి.

**కౌన్సెలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కమిషనర్**

రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన సికింద్రాబాద్ పాలిటెక్నిక్ కళాశాలలోని ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఇటీవలే నూతన కమిషనర్‌గా బాధ్యతలు తీసుకున్న ఆమె ఆదివారం సైతం దాదాపు రెండు గంటలపాటు ఉండి కౌన్సెలింగ్ ప్రక్రియను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. ఆమె వెంట క్యాంపు అధికారి బి.శ్రీనివాస్ తదితరులు ఉసైతం దాదాపు రెండు గంటలపాటు ఉండి కౌన్సెలింగ్ ప్రక్రియను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. ఆమె వెంట క్యాంపు అధికారి బి.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు..



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

SUBSCRIBE ENABLE NOTIFICATION

విజేత
సోమవారం జూలై 8,2024

# త్వరలో అమ్మ ఫౌండేషన్ ఏర్పాటు చిక్కిరి శ్రీకాంత్

## ఇప్పటికే పలు స్వచ్ఛంద సంస్థలలో పాల్గొంటున్న శ్రీకాంత్



అక్షర విజేత మహేశ్వరం

రంగారెడ్డిజిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన చిక్కిరి శ్రీకాంత్,అమ్మ ఫౌండేషన్, ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ .నేను సంపాదించే దాంట్లో ప్రజలకు మేలు చేయాలని కష్టాల్లో ఉన్న వాళ్లని ఆదుకోవాలని. ఎల్లప్పుడూ ప్రజల్లో తిరుగుతూ. ఉండే నేను ప్రజలకు నా వంతుగా సహాయం చేయడం కొరకై ఈ నిర్ణయం తీసుకున్నట్టుగా. తెలియజేశారు ఇప్పటికే చిక్కిరి శ్రీకాంత్ తెలంగాణ ఉద్యమంలో, చురుగ్గా పాల్గొనడం జరిగింది అలాగే మాజీ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మహేశ్వరం మండల్ అధ్యక్షులుగాలిమరియు మాజీ మాదిగ జన చైతన్య సమితి,రంగారెడ్డి జిల్లా అధ్యక్ష పదవితో పాటు ప్రస్తుతం తెలంగాణ అసైన్ భూమి సమితి వైస్ ప్రెసిడెంట్ గా,కొనసాగుతున్నారు. ప్రజల సమస్యలు తెలుసుకున్న శ్రీకాంత్ నా వంతు సహాయంగా నా వీలైనంతవరకి ప్రజలలో తిరుగుతూ.. వీలైనంతవరకి ప్రజలలో ఉంటూ. అమ్మ ఫౌండేషన్ ని ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది

# సందడి చేసిన కల్కి చిత్రం లో ప్రభాస్ వాహనం



అక్షర విజేత విశాఖ బ్యూరో:: ఈమధ్య హాలీవుడ్ స్థాయిలో నిర్మితమైన చిత్రం కల్కి, ఈ చిత్రం మొదటి రోజు కోట్ల రూపాయలు వసూలు చేసింది, ఈ చిత్రంలో హీరో ప్రభాస్ నడిపిన వాహనం రానున్న రోజుల్లో వాయు కాలుష్యం, కాలుష్యాన్ని, తట్టుకునే విధంగా రూపొందించిన వాహనంగా చూపరులకు అనిపించింది, ఈ వాహనం శుక్రవారం విశాఖ ర్యాలీ స్కూల్లో సందడి చేసి స్కూలు పిల్లలను ఆకట్టుకుంది, ఈ వాహనాన్ని చూసిన పిల్లలు పెద్దలు దాని వెనుక పరుగులు తీసి కేరింతలు కొట్టారు.

# మాంసాహారాన్ని మానే ధ్యానం మీద దృష్టి పెట్టండి




అక్షర విజేత మందమర్రి

మాంసాహారాన్ని మాని ధ్యానం మీద దృష్టి పెట్టాలని అప్పుడే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని ఆదివారం పిఎస్ ఎస్ఎం మందమరి వారి ఆధ్వర్యంలో శాకాహార ర్యాలీని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కొంపల్లి లత రమేష్ మాట్లాడుతూ మాంసాహారం తీసుకోవడం వల్ల మనిషి అనేక రోగాల బారిన పడుతున్నారని గమనించాలని సూచించారు ముఖ్యంగా మాంసం వల్ల గుండెపోటు లాంటి భయంకరమైన వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని పేర్కొన్నారు ప్రతి ఒక్కరు మాంసాహారాన్ని మా అని శాకాహార ఆహారాలను మాత్రమే స్వీకరించాలని అప్పుడే మానవులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు ప్రతి ఒక్కరూ ధ్యానం యోగ నేర్చుకోవాలని ధ్యానం యోగ చేయడం వల్ల అన్ని రోగాలు సంపూర్ణంగా నయమవుతాయని సూచించారు ఆసనాలు వేయడం వల్ల శరీరంలో రోగాలు పారిపోతాయని సూచించారు ప్రతి ఒక్కరూ ధ్యానం యోగాను అలవాటు చేసుకోవాలని రోజువారి కార్యక్రమాల్లో భాగంగా ఉదయం సాయంత్రం పూట ధ్యానం యోగాసనాలు చేయాలని సూచించారు ఈ ర్యాలీ పాత బస్టాండు రామాను కాలనీ అంగడి బజార్ తదితర ఏరియాలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో పి ఎస్ ఎస్ ఎం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు భాస్కర రాజు నరేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# భారత ఆర్మీ రంగం లో విశిష్ఠ సేవలు అందించిన మాజీ సైనికుడు గుండా మధుసూదన్ చౌదరి కి రెండు డాక్టరేట్లు పురస్కారాలు






అక్షర విజేత నేలకొండపల్లి

కృషి ఉంటే మనుషులు ఋషులు అవుతారు, మహా పురుషులవుతారు, అన్నాడు, ఆనాడు ఓ మహాకవి. ఈ మానవుడే అక్షర సత్యం చేస్తున్నాడు. ఈ రోజులలో.ఖమ్మం జిల్లా నేలకండపల్లి మండలం చెన్నార%శీ% గ్రామానికీ చెందిన ఇండియన్ ఆర్మీ మాజీ సైనికుడు గుండా మదు సూదన్ చౌదరి. బారత ఆర్మీ రంగం లో 20 సంవత్సరాలు అత్యంత క్లిష్ట మైన వాతావరణ పరిస్థితుల్లో దేశ సేవలు అందించి , ఒక పక్క ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తునే ఆర్మీ లో ఉన్నత చదువులు చదివి. ఆఫీసర్ కేడర్ గా ప్రమోషన్ పొంది, కార్గిల్ హీరో గోపయ్య సాబ్ స్టేటుయి కలల సంతోష్ బాబు స్టేట్ యూ,అలాగే 100, అడుగుల ఇండియా ప్లాజా, నిర్మించటంలో, భాగ్యస్వాము అయ్యాడు. అనేక ఆర్మీ ప్రాజెక్ట్, నీ, తన మేధో శక్తి తోటి రూపొందించి. విజయవంతం గా అమలు చేసిన ఘనత గుండా మధు సూదన్ చౌదరి కి దక్కింది. ఉద్యోగ విరమణ పొందిన కూడా, విశ్రాంతి తీసుకోకుండా తన లాంటి మాజి సైనిక కుటుంబాలకు అండగా ఉంటూ వారి కష్టాలనుతీరుస్తూ. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సైనిక కుటుంబాలకు చేస్తున్న సేవలకు గాను ఎన్నో అవార్డులు అందుకోవటం జరిగింది. తాజాగా మరో సారి డాక్టరేట్, పొంది గ్రామ యువకులకు ఆదర్శ వంతగా, నిలిచి తను పుట్టిన ఊరికే గర్వ కారణం అయ్యాడు. సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన గుండా మధు.చిన్న నాటి నుండి కూడా ఒక చక్కటి నడవడిక , తో ఒక మంచి ఉన్నత మైన వ్యక్తిత్వాన్ని కలిగి, ఉండటం , నిత్యం సమాజానికి తన వంతు ఎంతో కొంత చేయాలి అనే తపన ఉండటం. వల్ల ఇధి సాధ్యం ఐనది అని మదు స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఎన్నో కష్టాలు మరెన్నో అవమానాలు ఎదుర్కొన్నాను అని తెలియ జేశారు. తాను పొందిన ఈ గౌరవ డాక్టరేట్ ను తన గ్రామ ప్రజలకు అంకితం చేస్తున్నాను అని వారు అన్నారు. యువకులు సమయాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదివి పుట్టిన గడ్డ ఋణం తీర్చు కొవాలని పిలుపు నిచ్చారు.

# జూలై 7 అనేది మాదిగల జెండా పండుగ

## ఘనంగా ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

## పి ఆనంద్ మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ పార్టీ జిల్లా అధ్యక్షులు







అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

మన నాయకుడు జన నాయకుడు పేదల పెన్నిధి మాదిగల స్వాతంత్ర సారథి అలుపెరుగని పోరాట యోధుడు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ 60వ పుట్టిన రోజును పురస్కరించుకొని అదేవిధంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 30 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా ఆనంద్ సొంత గ్రామమైన కెరెల్లి లో జెండా పండుగ, మందకృష్ణ మాది పుట్టినరోజు ఘనంగా జరుపుకున్నారు .స్థానిక వికారాబాద్ జిల్లా కేంద్రంలో ని బాబు జగ్జీవన్ రామ్ కూడలి వద్ద ఎమ్మార్పీఎస్ జెండా ఎగరవేసి మంద కృష్ణ మాది పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి మాట్లాడుతూ ఎన్నో మలుపులు తిరిగిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఎన్నో సంక్షేమ పథకాలు కులాలకు అతీతంగా పేదలకు అందరికీ కూడా ఆకలి కేకల పోరాటంతో వృద్ధులు, వితంతువుల తో పాటు, వికలాంగులకు సరైన పెన్షన్, ఆరోగ్యశ్రీ కార్డు, ఎస్సీ ఎస్టీ బీసీ మహిళలపై జరుగుతున్న హత్యలు అత్యాచారాల పైన ఫాస్ట్ యాక్ కోర్టులను శాంక్షన్ చేయించుకోవడం ఇలాంటి చెప్పుకుంటూ పోతే ముఖ్యమంత్రులు కూడా చేయని సంక్షేమ పథకాలను పేదలకు అందించి పెట్టిన ఉద్యమమే ఎమ్మార్పీఎస్ ఉద్యమం అనే పేర్కొన్నారు. ఈరోజు యావత్ దేశంలో కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి మాదిగలు ఈ జెండా పండుగను, మందకృష్ణ మాదిగ వారి పుట్టినరోజు ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్న సందర్భంగా ఇది జాతి గర్వించదగ్గ విషయమని జాతికి స్వాతంత్రం గా భావించాల్సిన అవసరం ఉన్నదని తెలియజేశారు. అయితే ఎమ్మార్పీఎస్ ఉద్యమ ఫలితం రానున్న వారం నుంచి 15 రోజులలో ఫలితాలు వెలుపడుతున్న సందర్భం రానే వస్తున్నదని తెలియజేస్తూ మాదిగ జాతి మొత్తం విజయోత్సలకు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తానం నరసింహ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్ మాదిగ, దారూర్ మండల ఇన్చార్జి పి రాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు బి యాదయ్య సీనియర్ ఇన్చార్జి పి రాజు, ఎమ్మార్పీఎస్ బి యాదయ్య సీనియర్ నాయకులు అనంతయ్య నర్సింలు కెరెల్లి గ్రామ పెద్దలు మండల ఇన్చార్జి బట్వారం మండలం ఇన్చార్జి భరత్ మర్పల్లి మండల ఇన్చార్జి జగన్ మహిళలు ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, ఎం ఎస్ ఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేను కరడుగట్టిన వైసీపీ అభిమానిని:: ఆల్ఫా కృష్ణ



అక్షర విజేత విశాఖ బ్యూరో:: నేను కరడుగట్టిన వైసిపి అభిమానిని,మా మాట జగన్,మా బాట జగన్,మా ఆశయం జగన్,అని పశ్చిమ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, మాజీ మార్కెటింగ్ శాఖ చైర్మన్, ఆల్ఫా కృష్ణ అన్నారు, ఈనెల 8వ తేదీన జరిగే వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా పార్టీ నిర్వహించాల్సిన కార్యక్రమం పై గురువారం వైసిపి జిల్లా కార్యాలయంలో అమర్నాథ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పార్టీ కార్యకర్తలు రెండు వర్గాలుగా చీలిపోయి రశాభాషా జరిగిన విషయం విధితమే, దీనిని ఉద్దేశించి అజాతశత్రువుగా పేరుగాంచిన ఆల్ఫా కృష్ణ మాట్లాడుతూ అక్కడ ఎలాంటి గొడవ జరగలేదని, ఎలాంటి గొందరగోళం జరగలేదని, అయితే జిల్లాలో వైఎస్ఆర్సిపి పార్టీ బొలోపేతమై పూర్వ వైభవాన్ని పొందాలి అంటే జిల్లా పగ్గాలను మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ కు అప్పగించాలని ఇది నా వ్యక్తిగత అభిప్రాయం అని అన్నారు, ఏదేమైనా నేను జగన్ వీరాభిమానిని, పార్టీకి వీర విధేయుడిని, గత ఎన్నికలలో పార్టీకి 40 శాతం ఓట్లు పడ్డాయి అంటే మాలాంటి కార్యకర్తల వల్లే అని అన్నారు,ఎవరితో గొడవలు పడే మనస్తత్వం నాది కాదని,అన్ని పార్టీలలో నాకు మిత్రులు, అభిమానులు ఉన్నారని, నేను ఎవరికీ శత్రువుని కానని అన్నారు, నేను గత కొన్ని సంవత్సరాలుగా ఆల్ఫా ఫౌండేషన్ ద్వారా అన్నార్తులకు నాకు చేతనైన సహాయం చేస్తున్నానని, వ్యాపారం అన్నది బతకడం కోసమని, రాజకీయం అన్నది నా కల అని తెలిపారు, ఆల్ఫా కృష్ణ అంటే చేతనమనిసే గాని మాటలు మనిషి కాదని, నేను ఇప్పటికీ,ఎప్పటికీ జగన్ కి వీరాభిమానినని పార్టీకి కరడు కట్టిన కార్యకర్తలని అన్నారు.ఎలాంటి గొందరగోళం జరగలేదని, అయితే జిల్లాలో వైఎస్ఆర్సిపి పార్టీ బొలోపేతమై పూర్వ వైభవాన్ని పొందాలి అంటే జిల్లా పగ్గాలను మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ కు అప్పగించాలని ఇది నా వ్యక్తిగత అభిప్రాయం అని అన్నారు, ఏదేమైనా నేను జగన్ వీరాభిమానిని, పార్టీకి వీర విధేయుడిని, గత ఎన్నికలలో పార్టీకి 40 శాతం ఓట్లు పడ్డాయి అంటే మాలాంటి కార్యకర్తల వల్లే అని అన్నారు,ఎవరితో గొడవలు పడే మనస్తత్వం నాది కాదని,అన్ని పార్టీలలో నాకు మిత్రులు, అభిమానులు ఉన్నారని, నేను ఎవరికీ శత్రువుని కానని అన్నారు, నేను గత కొన్ని సంవత్సరాలుగా ఆల్ఫా ఫౌండేషన్ ద్వారా అన్నార్తులకు నాకు చేతనైన సహాయం చేస్తున్నానని, వ్యాపారం అన్నది బతకడం కోసమని, రాజకీయం అన్నది నా కల అని తెలిపారు, ఆల్ఫా కృష్ణ అంటే చేతనమనిసే గాని మాటలు మనిషి కాదని, నేను ఇప్పటికీ,ఎప్పటికీ జగన్ కి వీరాభిమానినని పార్టీకి కరడు కట్టిన కార్యకర్తలని అన్నారు.

## పగడాల పాపయ్యకు దయాకర్ రెడ్డి పరామర్శ



అక్షర విజేత ఖమ్మం టౌన్ :-
ఖమ్మం :- అనారోగ్యంతో బాధపడుతూ ఖమ్మం లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైరా మండలం రెబ్బవరం గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు పగడాల పాపయ్య ను మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. అనారోగ్యం బారి నుంచి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## ఏజెన్సీలో మారుమూరల ప్రాంతాలకు అందని వైద్యం



అక్షర విజేత జీలుగుమిల్లి
ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం అంకన్న గూడెం పంచాయితీ జగన్నాధపురం సోదం కన్నప్ప రాజు అనే వ్యక్తి మలేరియా టైఫాయిడ్ జ్వరం వల్ల గిరిజనుడు మృతి చెందినట్టు వెలుగులోకి వచ్చింది మారుమూల ప్రాంతాలలో సరైన వైద్యం అందక ఎంతోమంది ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురై ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితి తెచ్చుకుంటున్నారు సరైన వైద్యం అందించమని ప్రజలు అధికారులను కోరుకుంటున్నారు

## సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యేలు, మంత్రి



అక్షర విజేత మహబూబ్నగర్ బ్యూరో
మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి లో జరుగుతున్న నిర్మాణపు పనులను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పనుల గురించి అధికారులను మరియు ఆసుపత్రి ఇఇ లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జ.మధుసూధన్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ మతి విజయేందిర బోయి, జిల్లా ఎస్పీ మతి డి జానకి, జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ కృష్ణ, పిడి డిఆర్డిఎ నర్సింహులు, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జీవన్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్, వైద్యశాల ఇఇ జైపాల్ రెడ్డి, మహబూబ్ నగర్ జిల్లా ఆసుపత్రి బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి లో జరుగుతున్న నిర్మాణపు పనులను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పనుల గురించి అధికారులను మరియు ఆసుపత్రి ఇఇ లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జ.మధుసూధన్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ మతి విజయేందిర బోయి, జిల్లా ఎస్పీ మతి డి జానకి, జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ కృష్ణ, పిడి డిఆర్డిఎ నర్సింహులు, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జీవన్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ కృష్ణ, పిడి డిఆర్డిఎ నర్సింహులు, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జీవన్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్, వైద్యశాల ఇఇ జైపాల్ రెడ్డి, మహబూబ్ నగర్ జిల్లా ఆసుపత్రి బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కలకోడిమ పంచాయతీలో పడకేసిన పారిశుద్ధ్యం. వ్యాధులకు నిలయంగా డ్రైనేజీ వ్యవస్థ.



అక్షర విజేత తల్లాడ:
తల్లాడ మండల పరిధిలోని కలకోడిమ గ్రామంలో పారిశుద్ధ్యం పడకేసింది. అసలే వర్షాకాలం సీజనల్ వ్యాధులు వ్యాపించే సమయంలో వ్యాధులకు నిలయమైన అపరిశుభ్రమైన వాతావరణం గ్రామంలో తాండవిస్తుంది. కొన్ని పరిసరాలలో డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షపు నీరు రోడ్లు పక్కన నిలువ ఉండి వాహనదారులకు ఇబ్బందిగా మారుతున్నాయి. కొన్ని పరిసరాలలో డ్రైనేజీ వ్యవస్థ ఉన్న వాటిని శుభ్రం చేసే నాధుడే కరువయ్యారు. రోడ్ల వెంబడి అనేక చెత్తాచెదారంతో నిండి రానున్న సీజనల్ వ్యాధులకు సాంకేతాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. సుమారు గ్రామం మొత్తంలో ఇలాంటి పరిస్థితులే నెలకొని ఉన్న పంచాయతీ సిబ్బంది వాటిని పట్టించుకోకపోవడం గమనార్హం. గత కొంతకాలం క్రితం సర్పంచుల యొక్క పదవి కాలం ముగియటంతో ప్రత్యేక అధికారుల పాలనలోకి పంచాయతీలు వెళ్ళగా ప్రత్యేక అధికారుల పాలనలో అయిన తమ పంచాయతీలు బాగుపడతాయని ఆశించారు. కానీ వాటికి విరుద్ధంగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే సామెతగా మారింది.కనీసం పారిశుద్ధ్యం కూడా పడకేసే పరిస్థితి నెలకొంది. రానున్న సీజన్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల అధికారులు జిల్లా అధికారులు పలు సమావేశాలలో తెలియజేస్తున్న పంచాయతీ అధికారులు మాత్రం ఇవేవీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. గ్రామ ప్రారంభం నుంచి గ్రామ చివరి వరకు ఇదే పరిస్థితులు నెలకొని ఉన్నాయి. వర్షాకాల పాములు ఎక్కువగా సంచరించే సమయంలో కనీసం రోడ్ సైడ్ విద్యుత్ వ్యవస్థ లేక అనేక ప్రమాదాలకు గురవుతున్నారు.డ్రైనేజ్ వ్యవస్థ మురికినీటితో నిండి దుర్వాసన వెదజల్లుతున్న అనేక వ్యాధులకు కారణం అవుతున్న వాటి గురించి తక్షణ పరిష్కారం తీసుకొని పారిశుద్ధ్యం పై తగు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ సమస్యపై అధికారులు ఎంతవరకు స్పందిస్తారో వేచి చూడాలి

## మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాలగొని రేఖ గౌడ్ నియామకం

### రేఖా గౌడ్ కు ఘన సన్మానం చేసిన గౌడ సంఘం నాయకులు



అక్షర విజేత గజ్వేల్
:హైదరాబాద్ నాగోల్ లోనిగౌడజన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం ప్రజ్ఞాపూర్ కు చెందిన శ్రీమతి బాలగొని రేఖ గౌడ్ గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ గౌడ మహిళ సంఘం రాష్ట్ర నాయకురాలు గా గౌడ మహిళ కోసం కల్లు గీత వృత్తి రక్షణ కోసం, గౌడ కులస్తుల సమస్యలపై పోరాడుతున్నందున వారి సేవలను గౌడ సామజిక వర్గం కోసం మరింత ఉపయోగపడాలనే దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహిళగా నూతనంగా జాతీయ అధ్యక్షులు, తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్, జాతీయ సెక్రెటరీ జనరల్ రాగుల సిద్ది రాములు గౌడ్, జాతీయ కోశాధికారి ఏ వి బాలేషం గౌడ్, జాతీయ ఉపాధ్యక్షులు ముత్యం నర్సింలు గౌడ్, రాష్ట్ర సీనియర్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేసరి ఆంజనేయులు గౌడ్, జాతీయ అధికార ప్రతినిధి హైకోర్టు న్యాయవాది బాలసాని సురేష్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగుల కిరణ్ కుమార్ గౌడ్ లు కలిసి నియమించడం జరిగింది.నూతనంగా నియామకం ఐన బాలాగోని రేఖ గౌడ్ కు పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాలతో జాతీయ, రాష్ట్ర నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలొ సిద్దిపేట, మహబూబాబాద్, కొమురం బీమ్ ఆసిఫాబాద్, మెదక్ జిల్లాల అధ్యక్షులు పచ్చిమడ్ల స్వామి గౌడ్, ముంజాల రాజేందర్ గౌడ్, కొంద్ర మనోహర్ గౌడ్, గొల్లపల్లి సాయగౌడ్,రాష్ట్ర నాయకురాలు మక్తాల శైలజ గౌడ్, రాష్ట్ర నాయకులు కదిరే ఆంజనేయులు గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, మెరుగు క్రిష్ణ గౌడ్, కుంచ సాయి కిరణ్ గౌడ్, ఊరు గొండ శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## నామకరణం వేడుకలలో పాల్గొన్న మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సంకాపురం రాముడు.



అక్షర విజేత అయిజ మండలం
అయిజ పట్టణంలో వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నందు చిన్న తాండ్రపాడు గ్రామానికి చెంద్దిన మాజీ సింగిల్ విండో డైరెక్టర్ లక్ష్మరెడ్డి మనవరాలు నామకరణం వేడుకలు లో లిమాజీ సింగిల్ విండో అధ్యక్షులు సంకాపురం రాముడుపాల్గొన్నారు...ఈ కార్యక్రమంలో టి.టి.దొడ్డి ఉమేష్ గౌడ,శివకుమార్, అయిజ వెంకట్రాములు జోల్లబ్బాయి మెడికొండ వెంకటేష్,నౌరోజి క్యాంప్ బద్రయ్య,డీలర్ నాగన్న తదితరులు హాజరయ్యారు

## రాష్ట్రస్థాయి టైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైన అక్షయ స్కూల్ విద్యార్థులు



అక్షర విజేత,చొప్పదండి:
చొప్పదండి మండల కేంద్రం లోని ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో జిల్లాస్థాయి టైక్వాండో, ఛాంపియన్ షిప్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి,రాష్ట్రస్థాయి టైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపిక అయినట్లుగా,మండలంలోని ఆర్నకొండ అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ తమ్మడి కనుక రాజు తెలిపారు.జిల్లా స్థాయి టైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలలో, గోల్డ్ మెడల్స్ సాధించిన ఆర్న కొండ అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు జి. వర్షిని,జి. సిరి చందన,ఏ. మనస్విని,డి. సాయి హర్ష, బి. కుమారస్వామి,సిల్వర్ మెడల్స్ సాధించిన విద్యార్థులు పి. సాత్విక్, సిహెచ్. యశ్వంత్, కుమార్, బ్రాన్జ్ మెడల్స్ సాధించిన విద్యార్థులు జి. రిషి రామ్, టి. మనోక్షిత్ ఈ సందర్భంగా జిల్లాస్థాయిలో మెడల్స్ సాధించి, రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులను అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ తమ్మడి కనుక రాజు, ప్రిన్సిపాల్ తమ్మడి శ్రీమతి లు ప్రత్యేకంగా అభినందించారు.

## మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ కె కె సి ధరూర్ మండల అధ్యక్షుడు సి.రాముడు



అక్షర విజేత గద్వాల్ బ్యూరో
జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గ మల్లకల్ మండలం పెద్దొడ్డి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘుపతి తల్లి గోవిందమ్మ అనారోగ్యంతో మృతి చెందింది.. వెంటనే విషయం తెలుసుకోని కాంగ్రెస్ కే కే సి ధరూర్ మండలం అధ్యక్షుడు సి.రాముడు వారి స్వగృహానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి,నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు..ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు...

## ఆర్న కొండ గొర్రె కాపరుల సంగం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా గంగయ్య, అంజయ్య



అక్షర విజేత,చొప్పదండి:
చొప్పదండి మండలంలోని ఆర్న కొండ ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల, సహకార సంఘం ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొంది అధ్యక్షులు గా అమర గొండ గంగయ్య, ప్రధాన కార్యదర్శిగా కడారి అంజయ్య లు ఎన్నికయ్యారు. డైరెక్టర్లు గా ఏముండ్ల గంగయ్య, ఏ ముండ్ల తిరుపతి, జక్కుల స్వామి, ఆవుల హరిత, మొట్టే మల్లవ్వ లు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందిన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగయ్య, అంజయ్య లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి హైమద్ అలీ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గంగయ్య, అంజయ్య డైరెక్టర్లను ఆర్న కొండ ప్రాథమిక గొర్రె పెంపకం దారులు, సంగం సభ్యులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో సంగం సభ్యులు పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

విజేత
సోమవారం జూలై 8,2024
హైదరాబాద్

SUBSCRIBE ENABLE NOTIFICATION

## పరవళ్లు తొక్కుతున్న తెలంగాణ నయాగర బొగత.



అక్షర విజేత వాజేడు

ములుగు జిల్లా వాజేడు మండలం చీకుపల్లి అడవి ప్రాంతంలో ఉన్న బొగత జలపాతానికి భారీగా తరలివస్తున్న పర్యాటకులు రెండు రోజులుగా ఎగువ ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతంలో కురిసిన వర్షానికి జలకళ సంతరించుకున్న బొగత.50 అడుగుల ఎత్తు నుంచి పాలనురగలా దిగువకు ప్రవహిస్తు పర్యాటకులను కనువిందు చేస్తున్నా నీటిధార.దట్టమైన అడవి మార్గం గుండా ప్రవహిస్తూ వస్తున్న జల సవ్వడి తో జలపాతం అందాలను చూసి మురిసిపోతున్నా పర్యటకులు.

## మహబూబ్‌నగర్ సీసీఎల్‌ఏ తప్పిదం చనిపోయిన వ్యక్తికి పోస్టింగ్ కేటాయిస్తూ ఉత్తర్వులు.



అక్షర విజేత మహబూబ్నగర్ బ్యూరో

జిల్లాలో 35 మంది వీఆర్ఏలకు పోస్టింగులు జాబితాలో కోయిల్?గూడ మండలం ఖాజీపూర్ వీఆర్ఏ ఆంజనేయులు పేరు 6 నెలల క్రితం మృతి చెందిన వీఆర్ఏ ఆంజనేయులు.. ఆంజనేయులుకు వనపర్తిలో పోస్టింగ్ కేటాయించిన సీసీఎల్ఏ

## మహిళలు స్వయం ఉపాధి తో రాణించాలి అల్ ఖైర్ సొసైటీ అధ్యక్షుడు అబ్దుల్ రావూఫ్




అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధి

అల్ ఖైర్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళల కోసం ఉచితంగా టైలరింగ్ లెర్నింగ్ సెంటర్ ను ఇస్లామిక్ సెంటర్ లో ప్రారంభించారు. ఆదివారం జనతా జ్వాలరి చైర్మన్ తసవ్వార్ అలీ మాట్లాడుతూ సమాజంలో మహిళలకు ఉపాధి అవకాశాలను సృష్టించడం లక్ష్యంగా అత్యాధునిక కుట్టు మిషన్లు, శిక్షణా సౌకర్యాలతో నూతనంగా ఏర్పాటు చేసిన ఈ కేంద్రం కటింగ్, టైలరింగ్ లో మహిళలకు ప్రాక్టికల్ నైపుణ్యాలను అందించడం ద్వారా వారికి సాధికారత కల్పించేందుకు స్వయం సమృద్ధి, స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడంలో అల్ ఖైర్ సొసైటీ సహకరిస్తుందని అన్నారు. టైలరింగ్ లో శిక్షణ, మహిళలకు ఆర్థికంగా స్వతంత్రులుగా మార్చడానికి వారి అభివృద్ధికి దోహదపడేలా తమ వంతుగా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం నైపుణ్యాభివృద్ధి అవసరాన్ని మాత్రమే కాకుండా సమాజంలో ఉపాధి అవకాశాలను సృష్టించడం ద్వారా స్వయం ఉపాధిని పెంపొందించవచ్చు అని ప్రముఖులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో జమతే ఇస్లామీ హింద్ వికారాబాద్ అధ్యక్షుడు మొహమ్మద్ ఫాయాజ్, టైలారింగ్ సెంటర్ నిర్వాహకురాలు షమీమ్ బేగం,జాకీ, జిల్లా అధ్యక్షుడు జనాభా అంజద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## హిందువుల మనోభావాలు దెబ్బతీస్తే ఖాబర్దార్ ఎంపీ డీకే అరుణ



అక్షర విజేత మహబూబ్నగర్ బ్యూరో

జడ్చర్లలోని పెద్దగుట్టపై పురాతన రంగనాయక స్వామి వారి కోనేరు పూడ్చివేత ఘటనపై ఎం పి అరుణమ్మ సీరియస్ అనుమతులు లేకుండా ఎలా కూల్చేస్తారని ప్రశ్నించిన అరుణమ్మ ఈ ఘటన జడ్చర్ల సి ఐ ఆది రెడ్డి, ఇతర ఉన్నతాధికారులకు ఫోన్ చేసి ఆరా తీసిన ఎం పి అరుణమ్మ పెద్దగుట్టపై నిబంధనలకు విరుద్ధనంగా కూల్చేసిన ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలి ఎం పి అరుణమ్మ ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వారు ఎంతటి వారైనా వదలొద్దు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి హిందువుల మనోభావాలు దెబ్బతీయాలనీ చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదు డీకే అరుణ

# ఘనంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి- 30 వ ఆవిర్భావ దినోత్సవం





అక్షర విజేత ఖమ్మం :-

ఖమ్మం : ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవాన్ని రఘునాదపాలెం మండలం మంచుకొండ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ రఘునాదపాలెం మండల అధ్యక్షులు మంద గోపాల్ రావు మాదిగ జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 1994 జులై 7న ఎమ్మార్పీ ఎస్ ఆవిర్భావం జరిగిందన్నారు. 30సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఎస్సీ వర్గీకరణతో పాటు,భారతదేశంలోని ప్రజా సమస్యలపై, దళితులపై జరుగుతున్న దాడులు, హింసలు, అంటరాని తనం - అసమానతలు రూపుమాపడానికి ఎస్సీ వర్గీకరణ కోసం దళితులకు ప్రభుత్వం ఇచ్చిన హామిల అమలు కోసం నిరంతరం ఎమ్మార్పీఎస్ పోరాటం చేస్తుందన్నారు. షెడ్యూల్ కులాల వర్గీకరణ కోసం ఏర్పడిన ఎమ్మార్పీఎస్ ప్రతి మాదిగ పల్లెల్లో 30 సంవత్సరాల ఆవిర్భావా దినోత్సవ కార్యక్రమాన్ని అన్ని గ్రామంలో ఘనంగా నిర్వహించు కుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ నాయకులు గౌరవ సలహాదారులు సినీయర్ నాయకులు మంద విజయ్ మాదిగ, మంద వెంకన్న మాదిగ, మంచుకొండ గ్రామ అద్యక్షులు మంద ప్రభాకర్ మాదిగ, ఉపాధ్యక్షులు అన్నెపోగు నరేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శి మాగంటి రాము మాదిగ, కార్యదర్శి అరెంపుల మహేష్ మాదిగ, సహాయ కార్యదర్శి పెనుగూరి ప్రకాష్ రావు మాదిగ, సహాయ కార్యదర్శి మాగంటి సురేష్ మాదిగ, ప్రచార కార్యదర్శి నారపాటి రామారావు మాదిగ, కోశాధికారి కోటా నాగేశ్వరరావు మాదిగ, ఎంఎస్పీ గ్రామ కమిటీ అధ్యక్షులు మాచర్ల రామకృష్ణ మాదిగ, ఉపాధ్యక్షులు పెనుగూరి నాగేశ్వరరావు మాదిగ, కార్యదర్శి పెనుగూరి ఏసోబు (సురేష్) మాదిగ, ప్రధాన కార్యదర్శి మిట్టగణపల సుధాకర్ మాదిగ, కార్యదర్శి కారుమంచి రాజేష్ మాదిగ, సహాయ కార్యదర్శి పెనుగూరి నాగరాజు మాదిగ, కోశాధికారి నల్లగట్ల రమేష్ మాదిగ మరియు కమిటీ సభ్యులు మంద రాకేష్ మాదిగ, మంద శేషయ్య మాదిగ, మాగంటి వెంకన్న మాదిగ, కారుమంచి జయరాజు మాదిగ, పెనుగూరి నవీన్ మాదిగ, గుండెటి సురేష్ మాదిగ, కారుమంచి సురేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# నేను కాంగ్రస్ పార్టీ కాదు ప్రజలందరి మనిషిని, ఖమ్మం ఎం పి గా జిల్లా ప్రజలకు రుణపడివుంటాను ఆర్ ఆర్ ఆర్

## ఖమ్మం లో సి పి ఐ ఎం ఎల్ మాస్ లైన్ కార్యాలయ సందర్శన-శుభాకాంక్షలు





అక్షర విజేత ఖమ్మం టౌన్ :-

ఖమ్మం జిల్లా ప్రజలు నన్ను అత్యధికంగా మెజారిటీతో,,,, గెలిపించారని వారికి ఎల్లవేళలా రుణపడి ఉంటాను అని, నేను ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ కాదని ప్రజలందరి మనిషినని, ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని ఉమ్మి చేయకుండా వారి సమస్యల పరిష్కారం కోసం పార్లమెంట్లో కొట్లాడుతానని ఖమ్మం పార్లమెంటు అభ్యర్థిగా గెలిచిన రామ సహాయం రఘురామిరెడ్డి అన్నారు. ఆదివారం ఖమ్మంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యాలయానికి గెలిచిన తర్వాత శుభాకాంక్షలు తెలియజేయటానికి మొదటిసారిగా ఆఫీసుకు వచ్చారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాజకీయాల గురించి మాట్లాడదలచుకోలేదని ప్రజల సమస్యలు పరిష్కారం గురించి జిల్లా ప్రజలందరూ రాజకీయ పార్టీలు అందరూ ఐక్యంగా కలిసి పనిచేసే పరిష్కరించుకుందామని ఆయన అన్నారు. పార్లమెంట్లో రాహుల్ గాంధీ కూడా ప్రజా సమస్యలను ఈ జెండా మీదకు వచ్చే విధంగా మాట్లాడుతున్నాడని, బలమైన ప్రతిపక్షం పార్లమెంట్లో ఉన్నదని, అధికారపక్షం కూడా ఏకపక్షంగా నిర్ణయాలు చేసుకుంటూ పోవటానికి అవకాశాలు లేవని ఆయన అన్నారు. ఇండియా కూటమి అధికారంలో రావడానికి కేవలం 20 సీట్లు మాత్రమే తక్కువ వచ్చాయనిఆయన అన్నారు. ఖమ్మంపార్లమెంటు సభ్యుడిగా ఖమ్మం జిల్లా ప్రజలకు రుణపడి ఉంటానని వారి సమస్యల పరిష్కారంలో ముందు ఉంటానని తనకు సహకరించాలని ప్రజలను ఆయన కోరారు.సిపిఐ ఎంఎల్ మాస్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ, పార్లమెంటుసభ్యుడుగా గెలిచిన అభ్యర్థి ప్రజలతో నిత్యం సంబంధాలను కొనసాగిస్తూ సమస్యలను తెలుసుకొని ప్రత్యక్షంగా సమస్యల పరిష్కారానికి ప్రజలకు దగ్గరగా ఉండాలని ప్రజల కూడా తనకు సహకారం ఎల్లప్పుడూ ఇస్తారని కోరారు. కేంద్రంలో నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చారని,చంద్రబాబు నితీష్ కుమార్ భుజాలపైన మోడీ నిలబడి ఉన్నాడని, ప్రతిపక్షం కూడా బలంగా ఉన్నదని, ఇప్పటికైనా నరేంద్ర మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్ గుర్రం అచ్చయ్య,సర్పంచ్ ల సంఘం రాష్ట్ర కార్యదర్శి పుసులూరి నరేందర్,ఆవుల వెంకటేశ్వర్లు, సివై పుల్లయ్య,ఆవుల అశోక్, బందెల వెంకయ్య,ఆర్ శివలింగం,కమ్మ కోమటి నాగేశ్వరరావు, టి ఝాన్సీ, తిమ్మిడి హనుమంతరావు, రాయల రవికుమార్, రామారావు,కేలోత్ లక్ష్మణ్, ఎన్ అజాద్, పి రామదాసు,సోమనపల్లి వెంకటేశ్వర్లు, ఎన్ వీ రాకేష్, వి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# 27వ డివిజన్ ప్రకాష్ నగర్ నందు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జయంతి వేడుకలు

**-ఎమ్మార్పీఎస్ 30 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విజయోత్సవాలు.**

**- సంఘం గౌరవ అధ్యక్షులు కొల్లివిద్యాసాగర్.**



అక్షర విజేత ఖమ్మం టౌన్ :-నగరంలో 27వ డివిజన్ ప్రకాష్ నగర్ నందు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జయంతి పురస్కరించుకుని అలాగే ఎమ్మార్పీఎస్ 30 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సీనియర్ పెద్ద మాదిగైన వడ్లమూడి కోటయ్య పాల్గొని ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేయడం జరిగింది . ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు స్థానిక డివిజన్ ఇన్చార్జి కనకం జనార్ధన్ మాదిగ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో 21 మంది యువకులతో ప్రారంభమైన ఎమ్మార్పీఎస్ ఉద్యమం మంద కృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో అంచలంచలుగా ఎదిగి ఉద్యమం ద్వారా సమాజంలో పేద ప్రజలందరికీ "ఆరోగ్య శ్రీ" కార్డులు అలాగే వికలాంగులకు , వృద్ధులకు , వితంతువులకు , ఒంటరి మహిళలకు పెన్షన్లు అందేలా చేయడం . మహిళల పై జరుగుతున్న హత్యాచారాలను ఖండించడం , ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయడంలో కీలకపాత్ర పోషించడం . ఎస్సీ ఎస్టీలకు రక్షణ కవచంగా ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ను పునరుద్ధరణ చేయడం లాంటి ఎన్నో ఉద్యమాలు చేసి విజయాలను సాధించి ఎస్సీ వర్గీకరణ ను భారతదేశ స్థాయిలో అనేక రాష్ట్రాలతో పాటు భారత ప్రధాని నరేంద్ర మోదీని మెప్పించే స్థాయి కి చేరుకోవటం శుభసూచికమన్నారు .ఎస్సీ వర్గీకరణ విజయం మరెంతో దూరంలో లేదంటూ భారత దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టులో కూడా తీర్పు రిసర్వుడు ఐన సంగతిని గుర్తు చేశారు . అనంతరం ప్రకాష్ నగర్ నూతన మాదిగ సంఘం కమిటీ అధ్యక్షులు మానుకొండ ఉపేందర్ , సంఘం గౌరవాధ్యక్షులు కొల్లి విద్యాసాగర్ రావు , ఉపాధ్యక్షులు బొడ్డు శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి పల్లాల శ్రీనివాస్ రావు , సహాయ కార్యదర్శి మాతంగి అనిల్ కుమార్ , కమిటీ ట్రెజరర్ వడ్లమూడి వెంకటరమణ , గౌరవ సలహాదారుడు కొల్లి ఏసు , సీనియర్ నాయకులు గుడిపాటి రాములు , మానుకొండ సుందరయ్య , చిర్రా వెంకన్న , బొడ్డు వెంకన్న లు పెద్ద మాదిగైన వడ్లమూడి కోటయ్య ను శాలవలతో ఘనంగా సత్కరించారు . ఈకార్యక్ర ˇమంలో కమిటీసభ్యులు ఏపూరికృష్ణ, కొల్లి ఉమామహేశ్వరరావు , గుద్దేటి మధు , మానుకొండ విజయ్ , నారపొంగు అశోక్ , కోడూరు చైతన్య , మానుకొండ గణేష్ , ధర్మారపు వెంకన్న , కంచపోగ అశోక్ , నారాయణ , తోల శ్రీను , వెంకన్న , రవి కిషోర్ , తదితరులు పాల్గొన్నారు .






## కాట్రియాల గ్రామంలో ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఆషాడ మాసం ప్రత్యేక పూజలు.



అక్షర విజేత. రామయంపేట
మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఆషాడ మాసం సందర్భంగా రాజరాజేశ్వరి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన ఆర్యవైశ్య మహాసభ సభ్యులు వనభోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. వాసవి మాత కన్యకా పరమేశ్వరికి ప్రత్యేక పూజలు నిర్వహించినానంతరం వనభోజన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.లోక కళ్యాణార్థం రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలు బాగా పండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు.

## మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించిన ధరూర్ జెడ్పిటిసి పద్మ వెంకటేశ్వర రెడ్డి.




అక్షర విజేత మల్దకల్ మండల
మల్లకల్ మండలం పరిధిలోని పెద్దొడ్డిగ్రామానికి చెందిన సర్పంచ్ రఘుపతి వాళ్ళ తల్లి గోవిందమ్మమృతి చెందిన విషయం తెలుసుకున్న ధరూర్ మండల జెడ్పిటిసి పద్మ వెంకటేశ్వర రెడ్డిఆయన పార్థివ దేహాన్నికి పూలమాలలు వేసి శ్రద్ధంజలి ఘటించారు వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం పి టి సి రాజు. సుధాకర్ రెడ్డి.కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు

## మరిపెడలో ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




అక్షర విజేత మరిపెడ:-
మరిపెడ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎదురుగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు జనక స్వామి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవీందర్, జిల్లా కమిటీ మెంబర్ వంగూరు వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ నాయకులు హనుమకొండ రంగన్న, జనక రమేష్, అశోక్, భుజంగం జనక చంద్రయ్య భాష్పాంగ్ రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఏబిసిడి వర్గీకరణ జరిగితేనే 59 కులాలకు మేలు

### మహాదేవపూర్ ఎంఎస్పి మండల ఇంచార్జ్ తుడిచర్ల దుర్గయ్య మాదిగ




అక్షర విజేత,మహాదేవపూర్ :
ఏ బి సి డి వర్గీకరణ జరుగుతేనే 59 కులాలకు మేలు అని మహాదేవపూర్ ఎం ఎస్ పి మండల ఇంచార్జి తూడిచెర్ల దుర్గయ్య మాదిగ అన్నారు మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలోని ఆదివారం ప్రధాన కూడలిలో జెండా ఎగరవేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ మాదిగ దండోరా ఏర్పడి 30 సంవత్సరాలు గడుస్తున్న నందున అణగారిన వర్గాల ఆశా జ్యోతి మాదిగ ల ముద్దు బిడ్డ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేసారు ఎన్ని అడ్డంకులు ఎదురైన వర్గీకరణ సాధించి తీరుతామని తెలిపారు వర్గీకరణ అమలు అయితే ఈ తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో ఉండబడే మాదిగలకు మాదిగ ఉపకులాలకు ఉద్యోగాల్లో విద్యలో రాజకీయాల్లో మరియు ఆర్థికపరంగా అనేక రంగాల్లో మేలు జరుగుతుందని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మడక ప్రతాప్ రెడ్డి సూరారం గ్రామ శాఖ అధ్యక్షులు కోయ్యల మల్లయ్య పూల్యలా దుర్గయ్య జిల్లేల సమ్మయ్య కోయ్యల శ్రీనివాస్ తూడిచెర్ల సుమన్ కే మహేష్ చేన్నూరి సారయ్య మరియు తదితరులు ఉన్నారు.

## మాదిగల ఆరాధ్య దైవం మంద కృష్ణ మాదిగ 59వ జన్మదిన వేడుకలు



అక్షర విజేత చిన్నంబావి
చిన్నంభావి మండల కేంద్రంలో 30 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు దేశ చరిత్రలో క్రమశిక్షణ తో 30 సంవత్సరాల ఉద్యమ ప్రయాణం ఒక ఎమ్మార్పీఎస్ కే సాధ్యం ఎమ్మార్పీఎస్ చిన్నంబావి మండల అధ్యక్షులు దేవని రమేష్ మాదిగ కొల్లాపూర్ నియోజకవర్గం చిన్నంబావి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ కార్యవర్గం తో కలిసి కేక్ కట్ చేసి ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించడం జరిగింది.తదనంతరం దేవని రమేష్ మాదిగ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ అద్భుతమైన నాయకత్వానికి నిలువెత్తు నిదర్శనం ముప్పై ఏళ్ల ఎమ్మార్పీఎస్ ఉద్యమం.నాయకుడి లేని ఉద్యమాలు కాలగర్భంలో కలిసిపోతాయి,నాయకుడు లేని జనసమూహాలు చెదిరిపోతాయి.ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి,మాదిగ జాతికి మంద కృష్ణ మాదిగ రూపంలో సమర్థవంతమైన నాయకత్వం లభించింది.అందువల్లే కాలం పెట్టే ఎన్నో విషమ పరీక్షలకు ఎదురొడ్డి దృఢంగా స్థిరంగా ఎమ్మార్పీఎస్ నిలబడింది.మాదిగ జాతిని మూడు దశాబ్దాలుగా సంఘటితంగా నిలబెట్టింది.ముప్పై ఏళ్ళుగా తెలుగు నేలను సామాజిక,మనవీయ ఉద్యమాలతో అలికి ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలనే పంటలను అందించిన ఉద్యమం ఎమ్మార్పీఎస్ కులాలతో,మతాలతో సంబంధం లేకుండా 90% తెలుగు కుటుంబాలలో ఎమ్మార్పీఎస్ సాధించిన ఫలాలు ఉన్నాయి.ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని మంద కృష్ణ మాదిగ మాదిగల కోసం ప్రారంభించారు.సమాజ ప్రయోజనాల కోసం ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని గొప్ప సామాజిక ఉద్యమంగా మంద కృష్ణ మాదిగ తీర్చిదిద్దారు.ఈ దేశంలో మా కులం బాగుండాలి,మాతోపాటు అన్ని కులాలు బాగుండాలని కోరుకునే ఏకైక సామజిక ఉద్యమ సంఘం ఎమ్మార్పీఎస్ మాత్రమే ఎమ్మార్పీఎస్ ఉద్యమం సమాజాన్ని,అన్ని వర్గాల ప్రజలను అమితంగా ప్రేమిస్తుంది,ప్రజల సంక్షేమం పట్ల నిబద్ధతతో,అంకితభావంతో పని చేస్తుంది.తరతరాలుగా కులం పేరును దాచుకొని తలవంచుకొని బతికిన మాదిగలు,తమ పేరు ప్రక్కన కులం పేరును పెట్టుకొని,తల ఎత్తుకొని మాదిగలమని ప్రకటించుకుంటున్న ఆత్మగౌరవ విప్లవం ఈ శతాబ్దంలో వచ్చిన గొప్ప సామజిక సంస్కరణను నిలువెత్తు నిదర్శనం.దానికి ఆద్యులు మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ,పీడిత జాతుల స్వీయ అస్థిత్వం,ఆత్మగౌరవ పోరాట స్ఫూర్తికి ఎమ్మార్పీఎస్ వెలుగై నిలిచింది.తాడిత పీడిత ప్రజలకు గొంతుకై,సామజిక న్యాయం,ఆర్థిక న్యాయం,రాజకీయ న్యాయం అదించే చోదక శక్తై ప్రయాణాన్ని సాగిస్తుంది.వివక్షత,అణచివేత,ఆధిపత్యం,లేని సమాజ నిర్మాణం కోసం,అణగారిన ప్రజల విముక్తి కోసం మాదిగ డప్పు దండోరై మోగుతూనే ఉంటుంది,చీకట్లను చీల్చడానికి నిప్పై ప్రకాశిస్తూనే ఉంటుంది.ఎమ్మార్పీఎస్ ముప్పై ఏళ్ల ప్రస్థానం చరిత్ర నుదిటి మీద సామాజిక న్యాయ సంతకం ఆధునిక భారతంలో అద్వితమైన ఘట్టం ఈ కార్యక్రమంలో మంద నరసింహ మాదిగ వనపర్తి జిల్లా నాయకులు మీసాల నాగరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి మొలకలపల్లి పరశురాం మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సంపంగి మద్దిలేటి మాదిగ ఎం.ఎస్.పి తాలూకా నాయకులు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తగరం కాన్సిరాం మాదిగ,తగరం హిట్లర్ నరసింహ మాదిగ,తగరం ఆటో కురుమయ్య మాదిగ,తగరం నాగరాజు మాదిగ,వద్దేమాన్ నిరంజన్ మాదిగ,బోరెల్లి జయరాం మాదిగ,బోరెల్లి విజయ్ మాదిగ,తగరం బాలకిష్టి మాదిగ,తగరం చిన్న కురుమయ్య మాదిగ,నీరడి శ్యామ్ మాదిగ,బండారి వెంకటేష్ మాదిగ,జిక్కి రణధీర్ కుమార్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల కోసం శ్రీరామునికి శ్రీరామ లిఖిత నామాలతో అభిషేకం

### సీతారాములను అభిషేకించిన రామకోటి రామరాజు



అక్షర విజేత గజ్వేల్ :
వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని కోరుతూ శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో అద్దాల మందిరం వద్ద ఆదివారం నాడు శ్రీరామునికి శ్రీరామ లిఖిత అమృత నామాలతో సీతారాములకు ప్రత్యేకంగా అభిషేకించి పూజించారు. సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజుఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాలు కురిస్తేనే రైతు ఆనందంగా ఉంటాడని రైతు ఆనందంగా ఉంటేనే ప్రతి ఒక్కరు ఆనందంగా ఉంటారన్నారు. దీని ఆధారంగా వ్యవసాయం ముందుకు సాగుతుందన్నారు. దేశానికి రైతే వెన్నుముఖ అలాంటి రైతు సుఖంగా జీవించకుంటే పరిపాలన కూడా అస్థవ్యస్థంగా మారుతుందన్నారు. అనంతరం భజన కార్యక్రమాలు నిర్వహించారు.

## బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు.



అక్షర విజేత గద్వాల్ బ్యూరో
గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలశారు రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు మరియు మధు హరి లు. శనివారం రోజు కాంగ్రెస్ పార్టీలో చేరిన బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ని కలసిన రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షుడితో పాటు మిగతావారు మాట్లాడుతూ.. గద్వాల అభివృద్ధి కై పాటుపడాలని, గద్వాల నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడిపేందుకు ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యే ని కలిసి శు భాకాంక్షలు తెలిపారు గద్వాల పట్టణ రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు.

## సిద్దిపేట డిపో బస్సును పునరుద్ధరించాలని పొన్నం ప్రభాకర్ కు వినతి



అక్షర విజేత, కొమురవెల్లి: సిద్దిపేట నుండి గురవన్నపేట బస్సును పునరుద్ధరించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన కొమురవెల్లి మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం రోజున సిద్దిపేట నుండి కొమరవెల్లి మీదుగా అయినాపూర్ గురవన్నపేట వరకు వచ్చే సిద్దిపేట బస్సును యధావిధిగా కొనసాగించాలని హైదారబాద్ లో బంజారా హిల్స్ లోని మంత్రి క్వార్టర్స్ లో కలిసి వినతి పత్రం అందించడం జరిగింది మంత్రి వెంటనే స్పందించి బస్సును పునరుద్ధరించాలని ఆదేశించడం జరిగింది. మంత్రిని కలిసిన వారిలో కొమురవెల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ అయినాపూర్ మాజి సర్పంచ్ చెరుకు రమణారెడ్డి కాంగ్రెస్ నాయకులు గ్రామ అధ్యక్షుడు మల్లం బాలయ్య, కాయిత శ్రీనాథ్ రెడ్డి, కాయిత మెహన్ రెడ్డి, కర్రొల్ల రాజు, ఆక్కెం మల్లయ్య, ఈగ కనకరాజు పాల్గొన్నారు.

## ఉగ్ర నరసింహా ను పరామర్శించిన చిన్నంబావి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు



అక్షర విజేత చిన్నంబావి
చిన్నంబావి మండల పరిధిలోని కొక్కునూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉగ్ర నరసింహ గత నాలుగు రోజుల క్రితం ప్రమాదవశాత్తు కాళ్లు ప్యాక్చర్ కావడం జరిగింది.హైదరాబాదులోని అపోలో హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్నారు.అపోలో హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్న ఉగ్ర నరసింహను మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ,మాజీ జడ్పిటిసి కేసిరెడ్డి వెంకట్రావమ్మ,మరియు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కేసిరెడ్డి చిన్నారెడ్డి,చిన్నంబావి మండల సర్పంచ్ ల అధ్యక్షుడు పల్లె మధు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు,బీఆర్ఎస్ పార్టీ డైరెక్టర్లు,గ్రామ పార్టీ అధ్యక్షులు,నాయకులు కార్యకర్తలు హైదరాబాద్ అపోలో హాస్పిటల్ కి వెళ్లి నరసింహ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఉగ్ర నరసింహ కు మనోధైర్యం కల్పిస్తూ నీకు మేమున్నామంటూ భరోసా కల్పించారు.పరామర్శించిన వారిలో చిన్నంబావి మండల సర్పంచ్ ల అధ్యక్షుడు వెల్టూరు గ్రామ మాజీ సర్పంచ్ పల్లె మధు,టిఆర్ఎస్ పార్టీ నాయకులు కేసిరెడ్డి చిన్నారెడ్డి,కొప్పునూరు గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డేగ శేఖర్ యాదవ్,మియాపూర్ శివ,చెల్లెపాడు జే వి కె నాయుడు,అయ్యవారిపల్లి మాజీ సర్పంచ్ రామస్వామి,వద్దేమను శాలయ్య,వద్దేమాన్ మోహన్ కుమార్,తదితరులు పరామర్శించినారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
STAY CONNECTED
విజేత
సోమవారం జూలై 8,2024
హైదరాబాద్

# ఎస్సై శ్రీనివాస్ ఆత్మహత్యకు కారకులైన వారిని వెంటనే అరెస్టు చేయాలి...!
## కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య డిమాండ్

అక్షర విజేత మరిపెడ:
అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యకు కారకులైన వారిని వెంటనే అరెస్టు చేయాలని కులవక్షత వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ మహబూబాద్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్న లచ్చయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మరిపెడ కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నారక పేట గ్రామానికి చెందిన దళిత యువ ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ పోలీస్ అధికారులు, తోటి సిబ్బంది వేధింపులు అవమానాలకు తట్టుకోలేక ఎస్సై శ్రీనివాస్ గత నెల 30న మహబూబాబాద్ లో పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకోగ, హైదరాబాదు యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందడందురదృష్టకరమన్నారు. చివరి సమయంలో పోలీస్ శాఖలో జరుగుతున్న వివక్షతను తానుబడ్డ బాధలను వీడియో వైరల్ కావడం చర్చ జరిగిందన్నారు.  స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న నేటికి కులవివక్షత విశ్వరూపం దాల్చుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాదులో పీహెచ్డీ విద్యార్థి వేముల రోహిత్ కు కుల వివక్షతకు అవమానానికి గురై ఆత్మహత్య చేసుకోగా, నేడు అశ్వరావుపేట ఎస్సై శ్రీనివాస్ తాను విధులు నిర్వహిస్తున్న పోలీస్ శాఖలో జరిగిన అన్యాయాన్ని అవమానాన్ని భరించలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడని, దళితులు గిరిజనులు ఉన్నతమైన విద్యని చదువుకొని ఉద్యోగాలలో రాణిస్తుండగా నేటికి సమాజంలో కులవివక్షతతో అవమానాలు ఆవేదనలు జరగడం సిగ్గుచేటు అన్నారు. ఇంత జరుగుతున్న పై స్థాయి అధికారులకు తెలిపిన దళితుడని భావంతో ఎవరు కూడా పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం వివక్షత రూపాన్ని చూసి ఎస్సై భరించలేకపోయారని పేర్కొన్నారు. పేద కుటుంబంలో పుట్టి పోలీస్ శాఖలో



ఎస్ఐగా పనిచేస్తూన్నా శ్రీరాముల శ్రీనివాసును అనేక అవమానాలకు గురి చేసిన వైనం తాను వెల్లడించిన వీడియోలో వైరల్ కావడం అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయని తెలిపారు. ఎస్ఐ శ్రీనివాసు ఆత్మహత్య గల కారణాలను వాస్తవాలను వెలుగులోకి రానీయకుండా అధికారులుతొక్కిపడుతున్నట్లు వార్తలు వస్తున్నాయని. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి శ్రీనివాస ఆత్మహత్యకి కారుకులవైన వారిపై చట్టపరమైనచర్యలు తీసుకొని కిందిస్థాయి ఉద్యోగులకు భరోసా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ పట్టణ నాయకులు పత్తిపాటి వినయ్, జే పరశురాములు, డి ప్రవీణ్, తదితరులు ఉన్నారు.

# ఆర్టిఐ మాజీ కమిషనర్ శంకర్ నాయక్ పై దుష్ప్రచారం తగదు

**- తెలంగాణ ఉద్యమకారుడు శంకర్ నాయక్ ఎదుగుదలను ఓర్వలేక సంబంధంలేని రైతుల ముసుగులో అసత్య ఆరోపణలు**

**- ఖమ్మం విలేకరుల సమావేశంలో దళిత, గిరిజన జేఏసీ నేతలు గుగులోత్ సురేష్ నాయక్, మట్టి ప్రసాద్, మట్టె గురుమూర్తి**

అక్షర విజేత ఖమ్మం టౌన్ :-
తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ రాష్ట్రం మొదటి గిరిజన ఆర్టిఐ కమిషనర్ డాక్టర్ గూగులోత్ శంకర్ నాయక్ పై కొందరు అనుచిత వాక్యాలతో ఆసత్య ప్రచారాలు చేస్తున్నారని దళిత, గిరిజన సంఘాల జేఏసీ నాయకులు గుగులోత్ సురేష్ నాయక్, మట్టి ప్రసాద్, మట్టె గురుమూర్తి ఆరోపించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో  దళిత, గిరిజన సంఘాల ఆధ్వర్యంలో  ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... నిరుపేద గిరిజన కుటుంబంలో జన్మించిన గూగులోత్ శంకర్ నాయక్ ఉస్మానియా యూనివర్సిటీలో అభ్యాసం చేసి ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్రంలోని అత్యున్నత పదవి అయిన ఆర్టిఐ కమిషనర్ గా ఎదిగారని అన్నారు. అలాంటి శంకర్ నాయక్ అనుచిత వాక్యాలు చేస్తూ తన వ్యక్తిత్వాన్ని దిగజారే విధంగా కొంతమంది దుండగులు ఆరోపణలు చేస్తున్నారని, అందులో వాస్తవం లేదని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కారేపల్లి సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామంలో కొంతమంది రాజకీయ నాయకులు మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకన్న, బోడ రవి, మెకానిక్ పచ్చిపాల వెంకట్ వారి స్వలాభం కోసం రైతులను ఉసిగలిపి శంకర్ నాయక్ పై అనుచిత వాక్యాలు చేయిస్తున్నారని ఆరోపించారు. గతంలో కూడా శంకర్ నాయక్ ని బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు డిమాండ్ చేశారని విమర్శించారు. భవిష్యత్తులో శంకర్ నాయక్ వారి కుటుంబ సభ్యులకు ఏమి జరిగినా ఈ ముఠా సభ్యులే బాధ్యత వహించాలన్నారు. ఈ సందర్భంగా సంఘటన జరిగిన ప్రదేశంలో ఉన్న ప్రత్యక్ష సాక్షి వెంకన్న మాట్లాడుతూ... శంకర్ నాయక్ పేరు మీద ఎటువంటి భూ పత్రాలు లేవని అన్నారు. వారి కుటుంబ సభ్యులు భూములను కొనుగోలు చేసి నిబంధనల ప్రకారం బ్యాంకు ద్వారా డీడీ కట్టి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని అన్నారు. న్యాయపరంగా



రిజిస్ట్రేషన్ తర్వాత ఆ భూమిలో పామాయిల్ మొక్కలు నాటారు. గిరి వికాస్ పథకం కింద బోర్లు కూడా వేయించుకున్నారన్నారు. అమ్మిన రైతులే పొలం చుట్టూ హద్దులు కూడా పెట్టారన్నారు. హద్దులు పెట్టిన సంవత్సరం తర్వాత పచ్చిపాల భద్రయ్య అనే వ్యక్తి దౌర్జన్యంగా భూమి మీదకు వచ్చి పామాయిల్ చెట్లను పీకడం, రోడ్డు తవ్వి పొలానికి బాట లేకుండా చేయడం, అడ్డు పడడం ఇలా ఎన్నో సంఘటనలు చేశారని ఆరోపించారు. ప్రస్తుతం ఇదే తరహాలో కావాలనే హైడ్రామాకు తెరతీసి పురుగుమందు తాగినట్టు నటించి శంకర్ నాయక్ ని పనిగట్టుకొని కించపరుస్తున్నారని విమర్శించారు. శంకర్ నాయక్ నుండి ఆర్థికంగా స్వలాభం పొందాలనీ పచ్చిపాల భద్రయ్య ఆశిస్తున్నారన్నారు. పచ్చిపాల భద్రయ్య అనే వ్యక్తి పచ్చిపాల రాములుగా మరొక ఆధార్ కార్డు సృష్టించుకొని సింగరేణిలో ఉద్యోగం చేస్తూ, భద్రయ్యగా ప్రభుత్వ ఫలాలను పొందుతున్నాడని ఆరోపించారు. శంకర్ నాయక్ కు ఏ సంబంధం లేకుండానే భూ తగాదాల్లోకి లాగి అసత్య ప్రచారం చేస్తున్న వారిపై పరువునష్టం దావా వేసి న్యాయపరంగా పోరాడతామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మహబూబాబాద్ జిల్లా గిరిజన నాయకులు వెంకన్న, త్రిపాఠి, కృష్ణ, సురేష్, నరేష్, లక్ష్మణ్, బద్రు, చరణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధితోనే ముస్లింకు సామాజిక సాధికారిత, గుర్తింపు: మాజీమంత్రి ప్రత్తిపాటి
## మదర్సా పాఠశాలను ప్రారంభించిన ప్రత్తిపాటి పుల్లారావు

అక్షర విజేత చిలకలూరిపేట
విద్యారంగంలో రాణించడం ద్వారానే ముస్లింల సామాజిక సాధికారిత, గుర్తింపు స్వప్నాలను సాధ్యమైనంత వేగంగా సాకారం చేసుకోవచ్చన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు. ముస్లిం సమాజంలో ఉన్న పేదరికం, వెనకబాటు సహా అనేక సమస్యలకు విద్యతో సరైన పరిష్కారం అన్నారు. ఆ దిశగా అవసరమైన పూర్తి సహాయ సహ కారాలు ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రజాప్రభుత్వం నుంచి వారికి అందుతాయని తెలిపారాయన . ఆదివారం చిలకలూరిపేట జీనత్ ఏ మదర్సా ఇంగ్లీష్ మీడియం పాఠశాలను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరూ తీసుకోలేని, ఎవరూ నష్టం చేయలేని శాశ్వత అవకాశాలను అందిం చేది చదువు ఒక్కటే అన్నారు. అక్షరానికి విలువనిచ్చే ఏ సమాజంలో అయినా సామాజిక సమస్య లు వాటంతటవే అంతర్ధానం కావాల్సిందే అన్నారు. అది గమనించే మొదట్నుంచీ కూడా రాష్ట్రం లో ముస్లింలకు, వారి విద్య, ఉపాధి అవకాశాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్న ఏకైక పార్టీ తెలుగు దేశం మాత్రమేనని పేర్కొన్నారు ప్రత్తిపాటి. వారు కూడా తెలుగుదేశంతో ఆ ఆత్మీయ అనుబంధం పెంచుకున్నారన్నారు. ఇటీవలి ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కూడా ముస్లిం ప్రాబల్యం నియోజక వర్గాల్లో దాదాపుగా తెలుగుదేశం పార్టీ ఘన విజయం అందుకోవడమే అందుకు నిదర్శనమన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు, వైకాపా లాంటి అరాచకశక్తిని తరిమికొట్టాల్సిన చారిత్రక అవసరంతో ఎన్డీయే లో తెలుగుదేశం చేరడాన్ని ప్రత్యర్థులు ఎంతగా దుష్ప్రచారం చేయాలని చూసినా ముస్లిం, మైనా ర్టీలంతా చంద్రబాబు నాయకత్వాన్ని నమ్మి చారిత్ర విజయం అందించారన్నారు. రాష్ట్రంలో ముస్లింలు నిర్ణాయకశక్తులుగా ఉన్న 40 స్థానాల్లో ఏకంగా 38 తెలుగుదేశమే గెలుచుకుని, వైకాపా తప్పుడు ప్రచారాలకు ముఖంపై కొట్టినట్లు సమాధానం చెప్పామన్నారు ప్రత్తిపాటి. గడిచిన అయిదే ళ్లుగా జగన్ ముస్లింలకు రద్దు చేసిన సంక్షేమపథకాల పునరుద్ధరణ దిశగా ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.



# ప్రభుత్వ కస్తూర్బా గురుకుల పాఠశాలలో నాణ్యమైన భోజనాన్ని అందించాలి... సిపిఐ డిమాండ్......



అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:
ధన్వాడ:నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలోని ప్రభుత్వ కస్తూర్బా గురుకులను పాఠశాలను సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సందర్శించారు. పాఠశాలలో విద్యార్థుల తో పాటు నాయకులు భోజనం చేశారు. పలు వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా సిపిఐ నాయకులు పి. వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాన్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. పలు వసతులతో పాటు జిల్లా స్థాయి అధికారులు నెలకొకసారి తనిఖీలతోపాటు బస కార్యక్రమాన్ని కూడా  నిర్వహించలని ఆయన కోరారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు దోమకాటు నివారణకు పలు చర్యలు తీసుకోవాలన్నారు. కస్తూర్బా పాఠశాలలో ఉపాధ్యాయులతో పాటు ప్రిన్సిపాల్ కూడా  రోజుకొకరు బస చేసే కార్యక్రమాన్ని కూడా నిర్వహించాలన్నారు.

# పేద విద్యార్థి సంక్షేమ సంఘం గుంటూరు వారి ఆధ్వర్యంలో జయ జయ సాయి ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజీకి ఘన సత్కారం



అక్షర విజేత చిలకలూరిపేట
గుంటూరు ఆంధ్ర రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సమాజము భవనంలో ఈరోజు శ్రీ విశ్వకర్మ పేద విద్యార్థి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జయ జయ సాయి ట్రస్ట్ చైర్మన్ బాలాజీ చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఘన సత్కారం చేశారు అనంతరం, పేద విద్యార్థులకు స్కాలర్షిప్ల నోట్స్ బుక్కులు పంపిణీ చేశారు అనంతరం అనేకమంది పుర ప్రముఖులను సత్కారం చేసినారు ఈ కార్యక్రమాలన్నీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల శేషగిరిరావు  చేతుల మీదుగా కార్యక్రమాలు జరిగాయి, అనంతరం బాలాజీని పలువురు అభినందించారు

# ఆపదలో ఆదుకున్న స్నేహితులు 1994-1995 బ్యాచ్ మిత్రులు



అక్షర విజేత,చారకొండ:
చారకొండ మండలానికి చెందిన రాగిపాని శ్రీనివాసచారి కి పక్షపాతం వచ్చినిస్సహాయ స్థితిలో ఉన్నందువలన ఆదివారం తోటి స్నేహితులు 1994-1995 బ్యాచ్ స్నేహితులు,స్నేహితురాలు అందరూ కలిసి స్నేహితులుగా మేము వున్నామని తోటి మిత్రుడు ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవాలని దృక్పథంతో స్నేహితులు ముందుకు వచ్చి 47,200 రూపాయలు తోటి స్నేహితునికి అందించడం జరిగింది.స్నేహితులు మాట్లాడుతూ జీవితాలు ధ్వంసమైతే మళ్ళీ వికసించవు కానీ దానికి స్నేహం తోడై,నీడై నిలిస్తే జీవితం కొత్తగా పుట్టుకొస్తూ,నూతనంగా పురోగమిస్తోంది.ఆ పురోగతి మన మిత్రుడు శ్రీనివాసాచారి జీవితంలో జరగాలని  స్నేహితులందరూ మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో స్నేహితులు నారోజు రవి,కాంగ్రెస్ పార్టీ నాయకులు జమ్మి కింది బలరాం గౌడ్,శ్రీను, శేఖర్ గౌడ్,ఆనంద్ స్కైలాబ్ గౌడ్,జెల్ల శ్రీనివాస్ గౌడ్ స్నేహితులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా కలెక్టర్ గా పి అరుణ్ కుమార్



అక్షర విజేత నర్సరావుపేట
పల్నాడు జిల్లా నరసరావుపేట కలెక్టర్ కార్యాలయం లో పల్నాడు జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన పి. అరుణ్ కుమార్.

## పేద కుటుంబానికి మల్లవరం పోలీసులు ఆర్థిక సహాయం.



అక్షర విజేత తల్లాడ:
తల్లాడ మండల పరిధిలోని మల్లారం గ్రామానికి చెందిన పోలీసులు తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి 35వేలు ఆర్థిక సహాయం చేసి అండగానిలిచారు. అదే గ్రామానికి చెందిన శెట్టిపల్లి కృష్ణయ్య ఇటీవల అనారోగ్యం మృతి చెందగా ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోంది ఉండటానికి సరిగా ఇల్లు కూడా లేదు పూరి గుడిసె కావడంతో వర్షం వస్తే ఇబ్బందులు పడాల్సి వస్తుంది. విషయం తెలుసుకున్న మల్లారం పోలీసులు తమ వంతు సహాయంగా 35వేలను ఆదివారం ఆ కుటుంబానికి అందజేసి అండగా నిలిచారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసి అండగా నిలుస్తున్న పోలీసులను మల్లారం గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మల్లారం పోలీసులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ ప్రదాత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు




అక్షర విజేత ఎర్రుపాలెం:
గత 30 సంవత్సరాల నుంచి అణగారిన వర్గాల పక్షాన పోరాటం చేస్తున్న యోధుడు వర్గీకరణ సాధనలో నిరంతరం అలుపెరగని పోరాట పటిమ అన్న పరిచిన కృషివలుడు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను అదేవిధంగా ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల ఆవిర్భావ వేడుకలను ఎర్రుపాలెం మండలంలో అత్యంత వైభవోపేతంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ఆదివారం ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు కూరపాటి ప్రభాకర్ మాదిగ, సునీల్ మాదిగ ఆధ్వర్యంలో వాడవాడల స్వీట్లు పంచి ఘనంగా నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ దేశ చరిత్రలోనే పట్టు విడవకుండా అణగారిన వర్గాల పక్షాన ప్రశ్నించే గొంతుకగా తన గళంతో మాటల తుటాలను ఎదుటి వాడి గుండెల్లో హిరంగులై,దూసుకుపోయే వాక్చాతుర్యం కలిగిన మహా ఘనుడని ఆయన కొనియాడారు. వర్గీకరణ తుది అంకానికి చేరుకుందని దూసుకుపోయే వాక్చాతుర్యం కలిగిన మహా ఘనుడని ఆయన కొనియాడారు. వర్గీకరణ తుది అంకానికి చేరుకుందనివర్గీకరణ సాధించేవరకు విశ్రమించబోమని ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని చోప్పగట్లపాలెం,భీమవరం, తక్కిళ్ళ పాడు, సకున వీడు, గ్రామాలలో కృష్ణ మాదిగ జన్మదినోత్సవ తో పాటు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా జరిపారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఊటుకూరి రత్నాకర్ మాదిగ, ఎంఎస్పి మండల నాయకులు గట్టి గుండె కిషోర్ మాదిగ,కోటా లోకేష్ మాదిగ, మేకల రమేష్ మాదిగ,గద్దల శ్రీనివాసరావు మాదిగ ,పల్లె కంటి సుధీర్ మాదిగ, కుప్పెల్లి జాను, నంద్రు దావీదు, నతానీలు ,నానయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రామస్తులు, విద్యార్థులు, మందకృష్ణ మాదిగ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో ఉన్నది రైతు సంక్షేమ ప్రభుత్వం మాజీమంత్రి ప్రత్తిపాటి

### పొగాకు బోర్డు సభ్యుల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు



అక్షర విజేత చిలకలూరిపేట
రాష్ట్రంలో నడుస్తున్నది రైతు సంక్షేమ ప్రభుత్వం అని, జూన్-4 తర్వాతి నుంచి అన్నదాతలు ఆ మార్పును కళ్లారా చూస్తున్నారని అన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు. వైకాపా అయిదేళ్ల పాలనలో సాగుభారమై, అప్పుల ఊబిలో చిక్కు కు పోయిన వారందర్నీ గట్టెక్కించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. రైతులపై రుణభారం తప్పించి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడానికి కావాల్సిన అన్ని చర్యలను ఈ అయిదేళ్లలో ప్రజాప్రభుత్వం తీసుకోనుందన్నారాయన. ఆదివారం చిలకలూరి పేట రోటరీ క్లబ్ లో పొగాకు బోర్డు సభ్యుల సమావేశం జరిగింది. స్థానిక శాసనసభ్యులుగా ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగానే.. ఇటీవల మరణించిన చిలకలూరిపేట 16వ వార్డు పార్టీ అధ్యక్షుడు, బోర్డు సభ్యుడు అంబటి ప్రభుదాసు కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థికసాయం అందజేశారు. అనంతరం మాట్లాడిన ప్రత్తిపాటి పొగాకు రైతులకు సంబంధించి ఉన్న అన్ని సమస్యలపై పొగాకు బోర్డు, కేంద్రప్రభుత్వం సహకారంతో పరిష్కరించే ప్రయత్నం చేస్తామ ని హామీ ఇచ్చారు. పొగాకు పంటకు కొంతకాలంగా మంచిరేటు లభిస్తున్నా అమ్మకాల్లో ఇబ్బందు లు ఎదురవుతున్నాయని వాటికి సంబంధించి కూడా ప్రభుత్వం దృష్టి పెడుతుందన్నారు. కూటమి ప్రభుత్వానికి రైతుల సమస్యల పరిష్కారం పట్ల ఉన్న శ్రద్ధ ఏమిటో ఇటీవల ఐఏఎస్‌లతో సీఎం చంద్రబాబు వ్యాఖ్యల బట్టే అర్థం చేసుకోవచ్చన్నారు ప్రత్తిపాటి. ఉన్నతాధికారులంతా ఆఫీసులు వదిలి పొలాలకు వెళ్లి అన్నదాతల ఇబ్బందులు తెలుసుకోవాలని చంద్రబాబు సూచించారన్నారు. రానున్న రోజుల్లో సాగునీరు, విత్తనాలు, ఎరువులు, పరపతి సాయం మొదలు ప్రతి దశలో రైతుల కి నిజమైన చేయూతనందించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలు చేస్తున్నారని తెలిపారు. అన్నింటికంటే కీలకమైన పంటల బీమా విషయంలో కూడా స్వల్ప వ్యవధిలోనే ఆయన నిర్ణయం తీసుకున్నారన్నారు. ఉచిత పంటల బీమాతో అయిదేళ్లుగా వైకాపా రైతులను నిండా ముంచిందని, వందల కోట్లు బీమా చెల్లింపులు కూడా బకాయిలు పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగానే పంటనష్టపోయిన రైతులకు పరిహారం అగమ్యగోచరంగా మారిందని, ఆ పరిస్థితి సమూలంగా మార్చబోతున్నామన్నారు. 2019 నాటికి ముందు విధానంలోనే, రైతుల భాగస్వామ్యంతో పంటల బీమా అమలు చేయనున్నామని ముఖ్యమంత్రి ఇప్పటికే ప్రకటించారని తెలిపారు ప్రత్తిపాటి పుల్లా రావు.

# ధర్మో రక్షిత రక్షితః .. ధర్మాన్ని కాపాడాలి...

### 32 డెంటల్ కేర్ వారి ధర్మ వికాసంను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు




అక్షరవిజేత,భీమవరం : ధర్మో రక్షిత రక్షితః .. ధర్మాన్ని మనం కాపాడితే అదే ధర్మం వ ం న లి ్ల కా పా డు తుం ద ని, బాల్యం నుంచే చిన్నారులకు మంచి సంస్కృతి సంప్రదాయాలు తెలియజేయాలని ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు( అంజిబాబు )అన్నారు. భీమవరం రెండో పట్టణం లోని 32 డెంటల్ కేర్ డాక్టర్ గౌతమ్ ఆధ్వర్యంలో ధర్మ వికాసం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించి మాట్లాడారు. నేటి తరంలో సమాజం నా కుటుంబం అనే భవన అందరిలో ఉండాలని, భావితరాలకు మన సంస్కృతి సాంప్రదాయాలు, నీతి నిజాయితి, భారతీయ ఔన్నత్యం తెలిసే విధంగా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం మంచి శుభ పరిణామమని అన్నారు. అర్జునాలంటి స్వభావం ప్రతి విద్యార్థిలో ఉండాలని, సంస్కృతి సంప్రదాయాలు తెలియజేసే విధంగా ధర్మ వికాసం ఏర్పాటు చేయడం అభినందనీయమని, అదే విధంగా ఏడాదికి 8 వేల మందికి అన్న దానం చేయడం గొప్ప విశేషమని అన్నారు. డాక్టర్ గౌతమ్ మాట్లాడుతూ పద్మభూషణ్ వరప్రసాద్ రెడ్డి సహకారంతో ధర్మ వికాసం ఏర్పాటు చేశామని, ప్రతి ఆదివారం ఉదయం 6 నుంచి 7.30, 8 నుంచి 9.30 గంటల వరకు వేద పండితులచే చిన్నారులకు సనాతన ధర్మాన్నిమనిషి మనిషిగా ఎలా బతకాలి, తత్వబోధన తదితర వాటిపై శిక్షణ అందిస్తామని, ప్రతి మూడు నెలలకు ఒకసారి సరస్వతి పూజ, గో పూజ, హెూమా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. డొక్కా సీతమ్మ పేరిట ఏడాదికి8 వేల మంది అన్నదానం చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు చెన్నమల చంద్రశేఖర్, వబిలిశెట్టి రామకృష్ణ, ఎఎంసి మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వర్రావు, గాదిరాజు తాతారాజు, వబిలిశెట్టి పట్టాభిరామయ్య, విజ్జురోతి రాఘవులు, చల్లా రాము, డాక్టర్లు పాల్గొన్నారు.



# వసతి గృహాల్లో విద్యార్థుల ఇబ్బందులను తొలగించండి






అక్కడ విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని షెడ్యూల్ కులాల, బిసి వసతి గృహంలో, బాలికల వసతి గృహంలో విద్యార్థులు నానా ఇబ్బందులకు గురవుతున్నారని సర్వత్ర ఆరోపణలు గుప్పిస్తున్నారు. గత పాలకులు పలుమార్లు షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహం, బాలికల వసతి గృహంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మూడు, నాలుగు సార్లు మూత్రశాలల గదులు, మరుగుదొడ్ల గదులు, వసతి గృహాల గదుల మరమ్మత్తులు చేపట్టారు. గత ప్రభుత్వంలో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, వార్డెన్ల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్లు, వార్డెన్లు, సంబంధిత అధికారులు కుమ్మక్కు కావడం, ముడుపుల పేరాశాలో మునిగి కాంట్రాక్టర్లు తూతూ మంత్రంగా, నామ మాత్రంగా నాసిరకం పనులు చేసి చేతులు దులుపుకోవడం వల్ల నేడు మళ్లీ వసతి గృహాలలో నివాసముంటున్న విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం కావడంతో వర్షాలు కురియడంతో వసతి గృహాల్లోకి నీరు వచ్చి చేరుతుంది. అంతేకాకుండా కిటికీల నుండి, స్లాబ్ పై నుండి వర్షపు నీరు లీకేజీ ద్వారా గదులలోకి రావడంతో విద్యార్థులు పడుకోలేని పరిస్థితి నెలకొంది. వసతి గృహాల కిటికీలు సైతంఊడిపోయాయి. మూత్రశాలల, మడుగుదొడ్ల, తలుపులు సైతం ఊడిపోతున్నాయి. బీసీ వసతి బాలికల గృహంలో విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఫిల్టర్ వాటర్ మిషన్లు ప్రభుత్వం మంజూరు చేసింది. వాటిని చెడిపోవడం వల్ల, బాగుచేయించకపోవడం వల్ల మరుగునపడి పనికిరాకుండా పోతుందని, వార్డెన్ లానిర్లక్ష్యం కారణంగా, అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల లక్షల నిధులు వృధా అవుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. పాలకులు మారిన, ప్రభుత్వాలు మారిన అధికారుల తీరు మారలేదనడానికి నిదర్శనం వసతి గృహాల లో నెలకొన్న సమస్యలను పరిశీలిస్తే ఇట్టే అర్థమవుతుంది. రాజకీయాల్లోకి రాకముందే ఆపదలో ఉన్న ప్రతి నిరుపేదకు ఆర్థికంగా తోచిన కాడికి సేవ చేస్తూ ప్రజల అభిమానం పొందిన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి, రాజకీయాల్లో ఎమ్మెల్యేగా గెలిచి తన ఆర్థిక సాయం తో పాటు, ప్రభుత్వం అందించే పలు ఆర్థిక సహాయ పథకాలను కలిపి మరింత అధికంగా ఆర్థిక సాయం అందించవచ్చని సేవా దృక్పథంతో రాజకీయాల్లోకి వచ్చారు. దురదృష్టం ఆయన కొద్దీ మెజార్టీతో ఓడిపోవడం వల్ల మొదటికే వచ్చింది. అయినప్పటికీ ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో సీ.ఎం .రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారంలోకి రావడం, ఓడిపోయిన అభ్యర్థులకే నియోజకవర్గ ఇన్చార్జి అభివృద్ధి పనులు, ఆర్థిక సాయం నిధులు ప్రతి ఒక్క సంక్షేమ అభివృద్ధి పథకాలు అందిస్తామని చెప్పడంతో, బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ కాంగ్రెస్ నాయకులు, ప్రజా సేవకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి కొంత మేరకుఉత్సాహాన్ని ఇచ్చింది. ఒకవేళ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే అయితే ప్రధానంగా అయినాప్రతి ఇంటి ముందు సీ.సీ. డ్రైనేజీలు, ప్రతి కాలనీలలో సి.సి డ్రైనేజీలతోపాటు, సందు సందులో సిసి రోడ్లు, ప్రధాన రోడ్లలో బీటి రోడ్లు, నిర్మించి ప్రజల అభిమానం మరింత పొందవచ్చని ఆశించారు. ఓటమి పాలైనప్పటికీ ఇన్చార్జ్ నాయకులకే బాధ్యతలు అప్పజెప్పడం వల్ల, బాల్కొండ నియోజకవర్గం లోని అన్ని వర్గాల ప్రజల్లో బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ నాయకులు, ప్రజా సేవకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి రాజకీయాలకతీతంగా,పార్టీల కతీతంగా, నాయకుల సమాచారం మేరకు కాకుండా, స్వయంగా పరిశీలించి, అన్ని గ్రామాలు, అన్ని కాలనీలు అభివృద్ధి చేస్తారని ప్రజలు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పై ఆశపెట్టుకున్నారు. అంతేకాకుండా పైరవీలకు తావు లేకుండా, నాయకులు సైతం పెత్తనాలు చలాయించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రతి సంక్షేమ అభివృద్ధి పథకాలను నిజమైన అర్హులకు అందిస్తారని ఎంతో ఆశ పెట్టుకున్నారు. వసతి గృహాల దుస్థితిపై అధికారులు నిర్లక్ష్యం వహించడం వల్ల వసతి గృహాలలో విద్యార్థులు ఎండకు ఎండుతూ, వర్షానికితడుస్తూ, దోమల బారిన విద్యార్థులు గురవుతున్నారని ఆయా వసతి గృహాల్లోని విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు, మండల వాసులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వ వసతి గృహాలపై దృష్టి సారించి, పరిశీలించి, కిటికీలు తలుపులు బిగింపజేసి, విద్యార్థులు దోమల బారిన గురికాకుండా, వర్షాకాలంలో వర్షం నీరు లీకేజీ కాకుండా నాణ్యతతో కూడిన మర మత్తు పనులు చేపట్టాలని సర్వత్ర కోరుతున్నారు. ఒకవేళ ఈ విషయమై విద్యార్థులు పత్రిక జర్నలిస్టులకు తెలిపితే తమను ఎక్కడ వార్డెన్లు వేధిస్తారు అని నోరు మెదపడం లేదని, ఇది అధికారులకు తెలిసిన విషయమేనని సర్వత్ర విమర్శలు పేర్కొంటున్నారు. వెంటనే సంబంధిత అధికారులు వసతి గృహాలలో విద్యార్థుల సౌకర్యార్థం మరమత్తు పనులను వెంటనే చేపట్టాలని కోరుతున్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
సోమవారం జూలై 8,2024

## పోలీసు శాఖలో కుల వివక్షత సిగ్గుచేటు

### డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



అక్షర విజేత గజ్వేల్
అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యకు కారకుడైన సీఐ జితేందర్ రెడ్డి మరియు కానిస్టేబుల్ల పై హత్యా నేరం నేరంతో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని దళిత బహుజన ఫ్రంట్ డిబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏగొండ స్వామి మాట్లడుతూ ప్రజలందరికి అండగా, ధైర్యం గా ఉండవల్సిన పొలిస్ వ్యవస్థ లో కుడా కూల పిశాచి వివిధ రూపాలలో పంజా విసరడం దారణమన్నాడు. ప్రజా పాలనా, ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో కుడా పోలీసు శాఖలో కుల వివక్షత కనిపించటం సిగ్గుచేటని విమర్శించారు. ఈ కేసును పారదర్శకంగా విచారణ జరిపి బాధ్యులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో దళిత, సామాజిక, కుల, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించాడు.

## ఘనంగా ఆవిర్భావదినోత్సవం

### ఎర్ర నవీన్ మాదిగ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



అక్షర విజేత మహేశ్వరం
మహేశ్వరం మండలంలో వివిధ గ్రామాలలో ఎమ్మార్పీఎస్ 30 ఆవిర్భవదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది కల్వకోల్. దుబ్బచర్ల. సుభాన్ పూర్. మన్నాన్పల్లి. నాగిరెడ్డిపల్లి. తదితర గ్రామాలలో జండా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది అలాగే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ,మాదిగ 60వ పుట్టినరోజు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధికార ప్రతినిధి బక్కని రవి మాదిగ మాట్లాడుతూ ఈరోజు ఎమ్మార్పీఎస్ ఉద్యమం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో గాని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గాని వికలాంగులకు వృద్ధులు వితంతువులకు పెన్షన్లు వస్తున్నాయంటే అది ఎమ్మార్పీఎస్ పుణ్యమే 2000 సంవత్సరంలో ఏ బి సి డి వర్గీకరణ సాధించడం జరిగింది అప్పుడు మాదిగ మాదిగ ఉపకులాలకు 23 వేల ఉద్యోగాలు రావడం జరిగింది మళ్లీ 2004లో రద్దు చేయడం జరిగింది ఇంజన్ల కృష్ణ మాదిగ ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఏబిసిడి వరికరణ చేసి మాదిగల రుణం తీర్చుకోవాలనికోరుచున్నాను ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఎర్ర కృష్ణ మాదిగ. నడు కూడా అర్జున్ మాదిగ. ఎర్ర నవీన్ మాదిగ. ఏర్పుల శంకరయ్య మాది. గూడెం రాములు, తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే అంజిబాబును సత్కరించిన రూపాంతర దేవాలయం....



లిఅక్షరవిజేత,భీమవరం :
భీమవరం రూపాంతర దేవాలయంలో ఎమ్మెల్యేగా గెలుపొందిన పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ను పాస్టర్లు, ప్రోగ్రాం కమిటీ చైర్మన్ రెమల్లి కమల్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ మీ ఆదరణ ఆప్యాయత ఎప్పటికీ మరవలేనని, ఈ గెలుపు మీదేనని అన్నారు. భీమవరం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, అందరికీ ఎల్లపుడూ అందుబాటులోనే ఉంటానని అన్నారు. కార్యక్రమంలో పీసీసీ చైర్మన్ ఉన్నమట్ల కరుణాకర్, పాస్టర్ నక్కా అశోక్ కుమార్, వి ఉదయ్ కుమార్, చిన్నం కమల్ హాసన్, వెంకటరత్నం, పీ వాల్టర్, పి విజయ కుమార్, ఆర్ ప్రవీణ్, సోడదాసీ రూబీన్, ఎద్దు ఏసుపాదం, సోడదాసి మోహన్, దొడ్డిగర్ల తులసి వెంకట కృష్ణారావు, జనసేన పట్టణ అధ్యక్షుడు చెన్నమల చంద్రశేఖర్, ఎఎంసి మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, చల్లా రాము తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**అ "పూర్వ" విద్యార్థుల సిల్వర్ జూబ్లీ సమ్మేళనం**
**గడచినా రోజులు చాలా అద్భుతం**
**తీపి జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఆనందంతో పలకరింపు**
**చిన్ననాటి ఉపాధ్యాయులను సన్మానించి శుభాకాంక్షలు**




అక్షర విజేత మహేశ్వరం
పోచంపల్లి మున్సిపాలిటీ ముక్తపూర్ గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని 1994-99 బ్యాచ్ చెందిన 5వ తరగతి విద్యార్థుల సిల్వర్ జూబ్లీ అపూర్వ ఆత్మీయ సమ్మేళనం వేడుకలు పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా పూర్వ ఉపాధ్యాయులు ప్రభావతి శ్రీనివాస్ రెడ్డి గోలనుకొండ మల్లేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి మెమొంటో అందజేశారు. విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలోని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందం వ్యక్తం చేశారు. అలాగే ప్రతి ఒక్కరిని సన్మానించి మెమొంటో అందజేసి సన్మానించుకున్నారు. అనంతరం ఆటపాటలతో నృత్యాలు చేసి సరదాగా ఉత్సహాంగా గడిపారు.తీపి జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఆనందంగా పలకరింపు తో పరిచయాలు చేసుకుంటూ సంతోషాన్ని ఆనందాన్ని వ్యక్తం చేశారు. కథ జ్ఞాపకాలు ఆనందం ఆశ్చర్యాన్ని కలిగిస్తూ ఉపాధ్యాయులతో చేసిన అల్లరి గుర్తు చేసుకుంటూ బాల్యంలో చదువుకుంటూ ఎంతో ఆనందంగా సంతోషంగా గడపము ఆ విషయాలను చేసుకుంటూ పులకించిపోతూ సంతోషాన్ని మాటల్లో వ్యక్తం చేయలేని విధంగా గతం ఆలోచనలను నెమరు వేసుకుంటూ ఎలా గడిపాము ఏం చేశామనుకుంటూ నిజంగా కడచిన రోజులు ఎంత అద్భుతంగా ఉన్నాయి అని అనుకున్నారు.అందరూఒకరినొకరు పరిచయం చేసుకుంటూ ఏం చేస్తున్నారు ఎలా ఉన్నారు కుశల ప్రశ్నలు వేసుకుంటూ అందరు సంతోషంగా గడిపారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు రుద్ర ఉమమహేశ్వరి, పుటపాక నర్సింహ,ఉడుగు శ్రీకాంత్, కొండమడుగు శ్రీనివాస్, బండారు నరేందర్ రెడ్డి, గోలనుకొండ వెంకటేష్, కొండమడుగు కృష్ణస్వామి, సన్న శ్రీశైలం,ఒంటెద్దు




సుదర్శన్,బండారు బల్ రెడ్డి, ధన శేఖర్ రెడ్డి,కొండల్ రెడ్డి, కృష్ణ జి లింగస్వామి, కె.శ్రీకాంత్,జి.రజిత, కె.అనురాధ,రజినీ, కె.బాలమని, కవిత, వాణి, శారదా, పద్మ, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ దండోరా 30వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

### ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

అక్షర విజేత గజ్వేల్ (మర్కుక్ )
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తిలో ఎమ్మార్పీఎస్ నాయకుల ఆద్వర్యంలో మాదిగ దండోరా ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి నేటికీ 30 సంవత్సరాలు పూర్తయినందున ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ 60 సంవత్సరాల జన్మదిన వేడుకలను చేబర్తి లో ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెస్ ఎఫ్ మాజీ అధ్యక్షులు జాలని బలరాం హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ 30 సంవత్సరాల క్రితం 18 మంది యువకులతో ప్రకాశం జిల్లా ఈదుమూడి లో ఏర్పడిన ఎమ్మార్పీఎస్ దండోరా అంచలంచలుగా ఎదిగి దేశములో లక్షలాది మంది నాయకులతో ఎదిగి సుదీర్ఘ సామాజిక ఉద్యమంగా కొనసాగుతున్నదని,ఒకవైపు ఎస్సీ రిజర్వేషన్లను సమానంగా పంపిణీ జరగాలని బలంగా పోరాటం చేస్తూనే మరోవైపు బాధ్యతగల సామాజిక సంఘముగా సమాజంలో నిరాదరణకు గురవుతున్న వర్గాల పట్ల ఆరోగ్యశ్రీ పథకంతో పాటు,వృద్ధులు వికలాంగులు,



వితంతువులు,ఒంటరి మహిళలు సమాజంలో పీడించబడుతున్నటువంటి వర్గాల కోసం అలుపెరుగని పోరాటం కొనసాగిస్తున్నదని,ఏ కులం పేరు చెప్పుకుంటే సిగ్గుపడి,బాధపడి,భయపడి,అవమానానికి లోనైనవారో అదే కులం పేరు చెప్పుకొని ఈరోజు సగర్వంగా నేను మాదిగ అని చెప్పుకోవడానికి మాదిగ దండోరా యావత్తు మాదిగ సమాజానికి కాకుండా అన్ని వర్గాలకు చైతన్యం చేసి ఈరోజు అన్ని కులాలు ఉద్భవించిన అంటే అది దండోరా వచ్చిన తర్వాతనే అనే విషయాన్ని ప్రతి ఒక్కరికి గుర్తు చేస్తా ఉన్నామని అన్నారు.ఇలాంటి పరిస్థితుల్లో జాతిని చైతన్యం చేస్తూ హక్కుల సాధనకైనా,అభివృద్ధికైనా ప్రగతి పథంలో నడిపేందుకు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ముందుకు పోతామని ఈ సందర్భంగా తెలియజేస్తూ,ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవాలతో పాటు,మంద కృష్ణ మాదిగ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ కేక్ కట్ చేస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు జాలని బలరాంమాదిగ ,ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ బొమ్మని మహేష్ మాదిగ,నాయకులు ఎల్కంటి కుమార్,చాట్లపల్లి శ్రీరామ్,చాట్లపల్లి యాదగిరి,బొమ్మని బాలకృష్ణ,ప్రభాకర్ ,రాజశేఖర్,అనిల్,ప్రదీప్ ,ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల ప్రలోభాలకు యువత గురికావద్దు




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతనిధి : ప్రగతిశీల యువజన సంఘం(పీవైఎల్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని ఎన్ఆర్ భవన్, కోటగల్లిలో జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. పౌర హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆల్గోట్ రవీందర్ ప్రారంభ ఉపన్యాసకులుగా మాట్లాడినారు. శిక్షణా తరగతుల్లో యువజనుల కర్తవ్యాల గురించి పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు కెవెస్ ప్రదీప్ మాట్లాడుతూ, మన చుట్టు సమాజంలో యువత కులం, మతం మత్తులో పడి ఒకరికొకరు బాధ్యత లేకుండా ఉన్నారన్నారు. మద్యం మాదకద్రవ్యాల అలవాట్లతో యువత, ప్రజలు బానిసలుగా మునిగి తేలుతున్నారన్నారు. ఒక వ్యక్తి గురించే ఆలోచన చేయలేని మానసిక ఒత్తిడికి లోనవుతూ, ఒకరికొకరు చంపుకుననే పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. ఆ విధంగా ఎటువంటి కులము, మతము,మాదక ద్రవ్యాల మత్తులో ముఖ్యంగా యువత పెడదారిన పడకుండా ప్రగతిశీల ఆలోచనల వైపు రావాల్సిందిగా కోరారు. కొంతమంది స్వార్థ పూరిత ఆలోచనల వలన మత్తు పానీయాలు నీళ్ల కంటే ఎక్కువ దొరుకుతున్నాయని తెలిపారు. కట్టడి చేయాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కట్టడి చేయలేక బానిసలుగా లోనైన వారిని ఇబ్బంది పాలు చేస్తున్నారన్నారు. అటు మద్యం మత్తు పానీయాలు అమ్మద్దు నేరం అని చెబుతూనే, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమ్మకాలను రెట్టింపులు చేస్తున్నారని తెలిపారు. ఈ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు యువత ప్రగతిశీల ఆలోచన వైపు నడుస్తూ సమాజంలో ప్రజలు యువత ఎదుర్కొంటున్న సమస్యల పోరాటానికి ముందు ఉండాల్సిందిగా పిలుపునిచ్చారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కన్వీనర్ చెలిమెల రాజేశ్వర్ మాట్లాడుతూ, మనిషిని శాస్త్రీయంగా ఆలోచింపజేయనీయకుండా కుల, మత చాంద సవాదాలను యువతలో విద్యార్థుల్లో పెంపొందించేవి మూఢనమ్మకాలన్నారు. సైన్స్ ద్వారానే ఈ సృష్టి వచ్చిందని సైన్స్ వలన నడుస్తుందని తెలిపారు. బాబాలు మూఢనమ్మకాలతో లింగాల విభూదులతో ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. వివిధ రకాల ఎక్స్పరిమెంట్లతో విద్యార్థులకు యువతను చైతన్యవంతం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ నిజామాబాద్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అనిశ్, నవీన్ కుమార్, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నిజామబాద్ డివిజన్ సహాయ కార్యదర్శి సాయ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు సాయిబాబా, జిల్లా కోశాధికారి డి.గంగాధర్, జిల్లా నాయకులు కిరణ్, సాయి చందు, ప్రసాద్, డప్పు గంగన్న, మహిపాల్, నసీర్, గంగన్న తదితరులు పాల్గొన్నారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

SUBSCRIBE
ENABLE
NOTIFICATION

విజేత
సోమవారం జూలై 8,2024

# ప్రమాదకరంగా మురుగు కాల్వ బ్రిడ్జి పట్టించుకోని అధికారులు...



అక్షర విజేత/ మరికల్/ ధన్వాడ:
మరికల్: నారాయణ పేట జిల్లా మరికల్ మండలం జిన్నారం గ్రామంలో 8వ వార్డులో మురుగు కాల్వ బ్రిడ్జి ప్రమాదకరంగ ఉన్నదని కాలనీ వాసులు తెల్పినారు. గ్రామ ప్రజా ప్రతినిధులు, అధికారులు, పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి సమయంలో కొందరు ద్విచక్ర వాహనదారులు కింద పడిన సంఘటనలు ఉన్నాయని తెలియజేశారు. వెంటనే బ్రిడ్జి మరమ్మత్తులు చేపట్టాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు.

# భగత్ సింగ్ నగర్ లో డ్రైనేజీ సమస్య తీర్చిన రాష్ట్ర యువజన నాయకులు నల్లంకి ధనరాజ్ గౌడ్



అక్షర విజేత మహేశ్వరం
మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్ గణేష్ మెడికల్ హాల్ దగ్గర ప్రజలు డ్రైనేజీ సమస్య తో ఇబ్బంది పడుతున్నా విషయం తెల్సుకుని వాటర్ వర్క్స్ అధికారులని పిలిపించి మ్యాన్ హౌల్ రిపేర్ చేయించిన రాష్ట్ర యువజన నాయకులు నల్లెంకీ ధన్ రాజ్ గౌడ్, ఈ కార్యక్రమంలో సరూర్ నగర్ డివిజన్ జనరల్ సెక్రెటరీ ఇమ్రాన్ అలి ,సరూర్ నగర్ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కలుముల సంతోష్ కుమార్ సీనియర్ నాయకులు నర్సింగ్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# వల్లాపురం గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణం పనులకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క శంకుస్థాపన

## నిర్మాణ వ్యయం 440 లక్షలు





అక్షర విజేత ముదిగొండ:-
ముదిగొండ:- ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గ పరిధిలోని ముదిగొండ మండలం. వల్లాపురం గ్రామంలో ఈరోజు బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన జరిగినది. ఈ నిర్మాణాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం చేపడుతుంది. ఈ నిర్మాణం అంచనా వ్యయం 440 లక్షల రూపాయలు. ఈరోజు మధిర శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారిచే వల్లాపురం గ్రామంలో శంకుస్థాపన జరిగినది ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమాన్ని వల్లపురం గ్రామ పెద్దలు మరియు కాంగ్రెస్ నాయకులు విజయవంతంగా నడిపించారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు తాటికొండ రమేష్, అయినా నరసింహారావు, దేశ గాని సురేష్ గాలి చిన్న నరసింహారావు గాలి గోపి గువ్వల గుంటి సత్యం నల్లమోతు రమణ మరియు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ముస్లింల సమస్యల కోసం ముస్లిం ఐక్య ఫ్రంట్ వేదిక ఏర్పాటు అవసరం



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ముస్లింలు భిన్నమైన మతాలు, సంక్షేమం కలిగి ఉన్నారని, దేశ, రాష్ట్ర ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ముస్లింలు సంఘటితమై ఐక్యంగా ఉండాల్సిన ఆవశ్యకతను తెహ్రీక్ ముస్లిం షాబాన్ హైదరాబాద్ అధ్యక్షుడు ముస్తాక్ మాలిక్ ఉద్ఘాటించారు. తెలంగాణ రాష్ట్ర స్థాయిలో కాకుండా అన్ని జిల్లాల స్థాయిలో సామాజిక, స్వచ్ఛంద సంస్థలు, మేధావులతో కూడిన ముస్లిం ముత్తాహిదా మహాజ్ సంస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాష్ట్ర, జిల్లా స్థాయిలో ముస్లిం ముత్తాహిదా మహాజ్ కమిటీని ఏర్పాటు చేయనున్న సందర్భంగా ఆదివారం నగరంలోని క్లాసిక్ ఫంక్షన్ హాల్ ఖిల్లా రోడ్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెహ్రీక్ ముస్లిం షాబాన్ అధ్యక్షుడు ముస్తాక్ మాలిక్ మాట్లాడారు ఆరోగ్యం, సామాజిక సంస్కరణకు సంబంధించిన ప్రతినిధులను కలిగి ఉంటుంది. దేశంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా ముస్లింలకు జరుగుతున్న అన్యాయం, వివక్షే కాకుండా మతస్వేచ్ఛపై కూడా రోజురోజుకు దాడి జరుగుతోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మారుతున్నా పరిస్థితి మారడం లేదన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ముస్లింలు ప్రతి యుగంలో పోరాటానికి సిద్ధంగా ఉండాలి. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లింలదే కీలకపాత్ర అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారి దాదాపు 8 నెలలు గడుస్తున్నా ముస్లింల సంక్షేమం, అభివృద్ధికి ఆచరణాత్మక చర్యలు తప్పాయి. తెహ్రీక్ ముస్లిం అధ్యక్షుడు షాబాన్ ముస్తాక్ మాలిక్ మాట్లాడుతూ ముస్లింల సమస్యల కోసం ముస్లిం ఐక్యవేదికతో కూడిన వేదిక ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకుని నిజామాబాద్ నుంచి జిల్లా స్థాయిలో త్వరలో ఈ ఉద్యమాన్ని ప్రారంభించామన్నారు. నిజామాబాద్‌లో ఎగ్జిక్యూటివ్ కమిటీని ప్రకటిస్తారు. ముస్లిం ముత్తాహిదా మహాజ్ రాజకీయేతర సంస్థ అని, ఇది ఏ రాజకీయ పార్టీకి మద్దతు ఇవ్వదని, వ్యతిరేకించదని, ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం, న్యాయ పోరాటం చేయడమే దీని ప్రధాన లక్ష్యమన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో ఉర్దూ అకాడమీ మాజీ చైర్మన్ మహ్మద్ రహీముల్లాఖాన్ నియాజీ, టీఎన్‌జీవోస్ ఇండియా హైదరాబాద్ జాతీయ కన్వీనర్ ఇలియాస్ షమ్సీ, హైదరాబాద్ ఎకనామిక్ ఫ్రీడమ్ మూవ్‌మెంట్ జాతీయ కన్వీనర్ అహ్మద్ అర్షద్ హుస్సేన్, జిల్లా జమియత్ ఉలేమా అధ్యక్షుడు హాఫీజ్ లయీఖ్ ఖాన్, సదయ ఉర్దూ సొసైటీ అధ్యక్షుడు మీర్జా పాల్గొన్నారు. తేజన్, మహ్మద్ జునైద్ అహ్మద్, మహ్మద్ జకీ షతారి, మహ్మద్ పర్వేజ్ అహ్మద్ ఎన్నారై, మహ్మద్ నజీరుద్దీన్ కౌన్సిలర్ బుధాన్, సజ్జాదా నాషిన్ కుంతేశ్వర్ దర్గా యూనిస్ మీర్జా, ఎంఏ దావూద్ ఖాద్రీ, ఎంఏ వాహబ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మొయిన్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు నిజామాబాద్‌లోని అహ్మద్‌పుర కాలనీలోని మెమన్ ఫంక్షన్ హాల్‌లో రోటీ, కాప్రా, ఇన్సానియత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెహ్రీక్ ముస్లిం షాబాన్ ముస్తాక్ మాలిక్ ఆధ్వర్యంలో ఎన్‌జీవోలు, జిహాదీల ఆధ్వర్యంలో "విద్యా, ఆర్థిక, ఆరోగ్య, సామాజిక సమస్యలు" అనే పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు.

# టెక్ మహీంద్రా మాస్టర్ ట్రైనర్ గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ అందుకున్న ఉపాధ్యాయులు



అక్షర విజేత, మోర్తాడ్ : టెక్ మహీంద్రా, సైన్స్ అకాడెమీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మాస్టర్ ట్రైనర్, ఇన్ సైన్స్ ఎడ్యుకేషన్, గ్రాడ్యుయేషన్ సెరిమొనీ, హైదరాబాద్ లోని సాలార్ జంగ్ మ్యూజియంలో నిర్వహించారు. టేక్ మహీంద్రా, సైన్స్ అకాడమీ లో మాస్టర్ ట్రైనర్ ఇన్ సైన్స్ ఎడ్యుకేషన్ గ్రాడ్యుయేషన్ లో 20 22-24 మధ్య రెండు సంవత్సరాల పాటు డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్, స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ లో రీసెర్చ్ ట్రైనింగ్ పొందారు. రెండు సంవత్సరాల పాటు ట్రైనింగ్ పొందిన నిజాంబాద్ పట్టణ పట్టణానికి చెందిన దుబ్బా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు చల్ల ముద్దుకృష్ణ, ఏరుగట్ల మండల జెడ్ పి హెచ్ ఎస్ ఉపాధ్యాయులు గాండ్ల రాజశేఖర్ తో పాటు తెలంగాణ రాష్ట్ర స్థాయిలో పదిమంది ఫిజికల్ సైన్స్ లో, మరో 18 మంది జీవశాస్త్రంలో ఉపాధ్యాయులు టేక్ మహేంద్ర మాస్టర్ ట్రైనర్, గ్రాడ్యుకేషన్ సర్టిఫికెట్లను శిక్షణ ఇచ్చిన గ్రాడ్యుయేషన్ సేరిఫికెట్, సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ అహ్మద్ ఖలీల్ చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. సర్టిఫికెట్లను పొందిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ లో ట్రైనింగ్ అందించడం వల్ల సర్టిఫికెట్లను పొందడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టు హెడ్ స్రవంతి సైన్స్ ఎడ్యుకేషన్ బోధనలో కొత్త పద్ధతులు, కమ్యూనికేషన్ స్కిల్స్, విద్యార్థి సమగ్ర మూల్యాంకనంపై నూతన విధానం, విద్యార్థి కేంద్రీకృత విద్యలో నూతన మేలకు మెలకువలను తమ అభ్యర్థులకు, తమ ఉపాధ్యాయులకు ప్రాజెక్టు హెడ్ స్రవంతి వివరించడం పట్ల సర్టిఫికెట్లు పొందిన ఉపాధ్యాయ అభ్యర్థుల బృందం ప్రత్యేక కృతజ్ఞతలు, అభినందనలు,తెలియజేశారు. ట్రైనింగ్ పొంది సర్టిఫికెట్లు అందుకున్న ఉపాధ్యాయ బృందం సభ్యులు సైతం జిల్లా స్థాయిలో శిక్షణ మెలకువలను నిర్వహించుకోవచ్చని ప్రాజెక్ట్ హెడ్ స్రవంతి తెలిపినట్లు సర్టిఫికెట్లు పొందిన ఉపాధ్యాయ బృందం సభ్యులు తెలిపారు. మెలకువలనుకౌన్సిలర్ ఎడ్యుకేషన్జామాబాద్ పట్టణం లోని దుబ్బ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు చల్లా ముద్దుకృష్ణ మరియు జెడ్ పి హెచ్ ఎస్ ఏర్గట్ల ఉపాధ్యాయుడు గాండ్ల రాజశేఖర్ గ్రాడ్యుయేషన్ సెరిఫికేట్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ అహ్మద్ ఖలీల్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ మాస్టర్ ట్రైనర్ ఇన్ సైన్స్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం 2022-24 మధ్య రెండు సంవత్సరాల కాలం డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ట్రైనింగ్ వారి అనుమతితో నిర్వహించారు. ఈ కోర్సు లో సైన్స్ ఎడ్యుకేషన్ బోధనలో కొత్త పద్ధతులు, కమ్యూనికేషన్ స్కిల్స్, ఎక్సపెరిమెంటల్ లేర్నింగ్, విద్యార్థి సమగ్ర మూల్యాంకనం చేసే విధానం , విద్యార్థి కేంద్రీకృత విద్యలో మెలుకువలు అభ్యర్థులకు వివరించామని ప్రాజెక్ట్ హెడ్ స్రవంతి తెలిపారు. ఈ కోర్సు లో సర్టిఫికెట్ అందుకున్న టీచర్ రాష్ట్ర, జిల్లా స్థాయిలో టీచర్స్ కి ఉత్తమ శిక్షణ అందించే నైపుణ్యాలు కలిగి ఉంటారని కూడా స్రవంతి తెలిపారు.

# శాకాంబరీదేవి అలంకారంలో ఏడుపాయల వనదుర్గాదేవి

**కోరిన కోర్కెలు తీర్చే వనదుర్గకు జనహారతి**

**ఆషాఢమాసం సందర్భంగా పోటెత్తిన భక్తజనం**

**వనదుర్గాదేవి కి ఘనంగా ఆషాడ బోనాలు**

**అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్న భక్తులు**





అక్షరవిజేత,పాపన్నపేట
తెలుగు రాష్ట్రాలలో అత్యంత ప్రసిద్ధిచెంది దేదీప్యమానంగా వెలుగొందుతున్న శ్రీ ఏడుపాయల వనదుర్గాభవానీ మాత అమ్మవారి క్షేత్రంలో ఆషాఢమాసం మొదటి ప్రారంభ ఆదివారం భక్తులు వేలాదిగా తరలి రావడంతో ఏడుపాయల భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం విశేషముగా తరలివచ్చిన భక్తులు అమ్మవారికి ప్రత్యేకంగా బోనాలు, కుంకుమార్చన, విశేశాలంకరణ పూజలు నిర్వహించారు. భక్తులు దుర్గాదేవి అమ్మవారిని భక్తి శ్రద్ధలతో దర్శించుకోని మొక్కులు తీర్చుకున్నారు. దుర్గాదేవి అమ్మవారిని ఆలయ అర్చకులు ప్రత్యేకంగా వివిధ రకాల పూలతో అత్యంత సుందరంగా అలంకరించారు. ఆలయ గర్భాలయంలో ఉదయం అమ్మవారికి ఆలయ అర్చకులు శంకర్ శర్మ, పార్థీవశర్మ, మురళీధర్,రాముశర్మ,పవన్ శర్మ తదితర అర్చకులు పంచామృతంతో నిజ అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారు కోటి సూర్యప్రభ కాంతులతో దీపాల మధ్య బంగారు వర్ణంలో దుర్గాదేవి అమ్మవారు దగదగలాడుతూ భక్త జనావళి కి దర్శనమిచ్చారు. అమ్మవారిని ఆలయ చైర్మన్ సాతెల్లి బాలాగౌడ్, ఆలయ ధర్మకర్తలు దర్శించుకొని పూజలు నిర్వహించారు. డప్పుచప్పులు...బోనాల ఊరేగింపులు...శివసత్తుల శిగాలు, పోతారాజుల నృత్యాలు తో ఏడుపాయల ప్రాంతమంతా హోరెత్తింది. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి ని దర్శించుకొని బోనాలు, ఒడిబియ్యం, కొబ్బరికాయలు, గాజులు, రవికలు, చీరలు, నిమ్మకాయలు,స్వీట్లు, పండ్లు సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. కొందరు భక్తులు కోళ్లు, మేకలు బలిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. హైదరాబాద్, మహారాష్ట్ర, కర్ణాటక, తదితర ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. కొంతమంది భక్తులు సంతాన ప్రాప్తి కలగాలని మహిళలు అమ్మవారి సన్నిదిలోని సంతాన గుండంలో భక్తిప్రవత్తులతో పుణ్యస్నానాలు ను ఆచరించి , అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ చైర్మన్ బాలాగౌడ్,ఆలయ సిబ్బంది చర్యలు తీసుకున్నారు. ఆషాడ మాసం పురస్కరించుకొని మొదటి ప్రారంభ ఆదివారం వనదుర్గ భవాని అమ్మవారిని శాకంబరి దేవి రూపంలో అన్ని రకాల కూరగాయలతో ప్రత్యేకంగా శోభాయ మానంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆలయ అర్చకులు పార్థివశర్మ మాట్లాడుతూ ఏడుపాయల వన దుర్గాదేవి అమ్మవారు కోరిన కోర్కెలు తీర్చే భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతూ, దినదినాభివృద్ధి చెందుతూ, ఎల్లలు దాటుతు మహిమాన్వితమైన ఆలయంగా వెలుగొందు తుందన్నారు. వనదుర్గాదేవి అమ్మవారిని ఆషాడ మాసంలో అలంకరించడం వల్ల లోకమంతా, ప్రజలంతా, సస్యశ్యామలంగా, అందరూ క్షేమంగా, పాడి పంటలతో వ్యవసాయం అధికంగా వర్ధిల్లుతాయన్నారు. శాకంబరీ దేవిగా అమ్మవారిని అలంకరించితే వచ్చే వ్యాధులు పూర్తిగా తొలగిపోతాయని, వర్షాలు అధికంగా కురుస్తాయని, శాస్త్ర వదనం పేర్కొంటుందని అర్చకులు పార్థీవశర్మ వివరించారు. ఆదివారం వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారని తెలిపారు.



విజేత
సోమవారం జూలై 8,2024
అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION


## మరికల్ పట్టణంలో 9న బోనాల ఉత్సవాలు... మల్లికార్జున యువజన సంఘం....



అక్షర విజేత /మరికల్/ ధన్వాడ : మరికల్ : పేట జిల్లా మరికల్ పట్టణంలో శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ (బోనాల) పండుగ మంగళవారము అనగా తేదీ 09-07-2024 రోజు నిర్వహించుటకు మరికల్ శ్రీ మల్లికార్జున యువజన కుర్వ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, అఖిలపక్షం నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించబడునని గ్రామ పెద్దలు సమక్షంలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మరికల్ మండల అన్ని కుల సంఘాలు నాయకులు చర్చించడం జరిగిందని అన్నారు. పట్టణంలోని వివిధ కుల సంఘం పెద్దలు, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని కోరారు.

## నేడు ఏడుపాయలకు రానున్న ఎంపీ రఘునందన్ రావు



అక్షరవిజేత, పాపన్నపేట
మెదక్ పార్లమెంట్ సభ్యులు ఎం రఘునందన్ రావు సోమవారం మధ్యాహ్నం ఏడుపాయలకు వస్తున్నట్లు పాపన్నపేట మండల బిజెపి పార్టీ అధ్యక్షులు బీకొండ రాములు తెలిపారు. మెదక్ పార్లమెంట్ సభ్యులుగా గెలిచిన తర్వాత మొట్టమొదటిసారిగా ఏడుపాయలకు వస్తున్నారన్నారు. సోమవారం మధ్యాహ్నం ఎంపీ రఘునందన్ రావు ఏడుపాయల కు చేరుకొని వనదుర్గాభవాని మాత అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## చిన్నకోడూర్ మండలంలో ఏం ఆర్ పి ఎస్ జెండా ఆవిష్కరణ



అక్షర విజేత సిద్దిపేట
ఆదివారం రోజు చిన్న కోడూర్ మండల హెడ్ క్వార్టర్ లో జేరిపోతుల లక్ష్మణ్ మాదిగ ఏం ఎస్ పి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 30 సంవత్సరాలు గడుస్తున్న కార్యక్రమంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగినది మంద కృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంబరాలు చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో కర్రే మాణిక్యం ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు బబ్బులు కనకయ్య మండల్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జంగాపల్లి రాజు మండల్ కన్వీనర్ పోతరాజు రమేష్ మండల్ మాజీ అధ్యక్షులుజే రాజు.జే కళ్యాణ్ కుమార్.కె మహేష్. వి మహేష్. యాదగిరి పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా వేడుకలు



అక్షర విజేత వీపనగండ్ల: వీపనగండ్ల మండల కేంద్రంలో ఆదివారం నాడు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వీపనగండ్ల గ్రామ అధ్యక్షుడు మొలకలపల్లి నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు మాదిగ పాల్గొని ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూమందకృష్ణ మాదిగ నేతృత్వంలో రెండు తెలుగు రాష్ట్రాలలో అంటరానితనం,ఆత్మగౌరవం,హక్కులపై పోరాడుతూ 59 ఉపకులాల ప్రజలకై ఏబిసిడి వర్గీకరణ ఉద్యమం చేపట్టి నేటికీ 30 సం"పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించడం జరిగిందని వారు అన్నారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, మందకృష్ణ మాదిగ జన్మదినోత్సవం ఒకేరోజు రావడం చాలా ఆనందకరమని వారు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మొలకలపల్లి పరుషరాముడు మాదిగ, ఎంఎస్ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు,మీసాల శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దయ్యాపు,రవివర్మ మాదిగ,ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియాదేవని మహేష్,మాదిగ ఎంఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాపు కృష్ణ,మాదిగ,తోలు రాముడు మాదిగ,గడ్డమిది అభిషేక్ మాదిగ,గడ్డమిది ఎల్లయ్య,దేవని గణేష్ మాదిగ,తప్పేట నందిశ్వర్ మాదిగ,గడ్డమిది సింహాద్రి మాదిగ,కృపాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మొహరం పండుగ సందర్భంగా శాంతి సమావేశం... మరికల్ ఎస్ఐ కృష్ణయ్య.



అక్షర విజేత/మరికల్/ ధన్వాడ: మరికల్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ కృష్ణయ్య ఆధ్వర్యంలోహిందూ, ముస్లిం మత పెద్దలతో శాంతి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ గారు మాట్లాడుతూ... మొహరం పండుగ సందర్భంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రజలంతా కుల మతాల కతీతంగా ప్రశాంత వాతావరణంలో పండగలను జరుపుకోవాలని ప్రతి ఒక్కరూ పరమత సహనం పాటిస్తూ పోలీసులకు సహకరించాలని సూచించారు. పీర్ల దగ్గరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఉత్సవ కమిటీ వాళ్లకు సూచించారు. పీర్ల చావడీల వద్ద నిర్వాహకులతో పాటు వాలంటీర్లను నియమించాలని సూచించారు. ఎవరైనా అవాంఛనీయ సంఘటనలు పాల్పడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, ట్రాఫిక్ డైవర్షన్ తో పాటు, పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్ఐ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా జగ్గారెడ్డి జన్మదిన వేడుకలు



అక్షర విజేత సిద్దిపేట
ఎవరికి ఏ సమస్య వచ్చినా అన్న అంటే నేనున్నానంటూ భుజం తట్టి జననాయకుడు జగ్గారెడ్డి అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ కాంగ్రెస్ పార్టీ సిద్ధిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో ఆదివారం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి జన్మదిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిద్ధిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేసి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ కాంగ్రెస్ పార్టీ సిద్ధిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అతిపెద్ద పార్టీగా తెలంగాణలో అవతరించిందని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలు ఆలోచించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేది ప్రజా ప్రభుత్వమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మరో 10 సంవత్సరాలు అధికారంలో ఉండటం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందేలా ప్రతి నాయకుడు కార్యకర్తలు చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. 10 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ కుటుంబం ఇష్టం వచ్చినట్లుగా దోచుకతిందని అన్నారు. మనసున్న నాయకుడు జగ్గారెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముద్దం లక్ష్మి కౌన్సిలర్లు సాక్షి ఆనంద్ రియాజుద్దీన్. తప్పేట శంకర్ గ్యదరి మధు. గయాజుద్దీన్ రాశాద్. వనజ. రాజేష్ అజారుద్దీన్ అజయ్ జనార్ధన్. పుల్లూరు కనకయ్య. సాంబమూర్తి. తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రమాదకరంగా నెలకొరిగిన విద్యుత్ స్తంభాలు

కంచలేని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు



అక్షర విజేత పరిగి,జూలై 7 వికారాబాద్ జిల్లా,దోమ నుండి పరిగి వెళ్లే ప్రధాన రహదారి అయినా తిమ్మాయ పల్లి ఫారెస్ట్ లో 11 కేవి విద్యుత్ స్తంభాలు నెలకొరిగాయి. అలాగే పక్కన ఉన్న ట్రాన్స్ఫార్మర్ నేలపైన ఏలాంటి కంచలేకుండా దర్శనమిస్తున్నాయి. దీనితో మూగజీవులు విద్యుత్ షాక్ కు గురవుతున్నాయని రైతులు గ్రామస్తులు, వాహనదారులు వాపోతున్నారు. గత సంవత్సరం కిందట మేత మేయడానికి వెళ్లిన గేదేలు విద్యుత్ షాకుకు గురై చనిపోయాయి.అయినా అధికారుల లోపల చలనం లేకుండా పోయిందని పశువుల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ఇలాంటి సమస్యలు మళ్ళీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పశువుల యజమానులు, రైతులు కోరుతున్నారు.

## ట్రాక్టర్ కేజ్ వీల్స్ తో రోడ్లపైకి వస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవు



అక్షర విజేత సిద్దిపేట
ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ ట్రాక్టర్లను కేజ్ వీల్స్ తో బీటీ రోడ్లు, సి సి రోడ్లపై నడిపడం వల్ల రోడ్లు డ్యామేజి అవుతాయాని అలా ట్రాక్టర్లను కేజ్ వీల్స్ తో బీటీ రోడ్లు, సి సి రోడ్లపై నడిపే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం ఎంతో వ్యయంతో ప్రజలకు మెరిగైన సుఖవంతమైన ప్రయాణం కోసం రోడ్లను ఏర్పాటు చేసిందని కొందరు ట్రాక్టర్ యజమానులు పొలాల్లో పని చేయడానికి కేజ్ వీల్స్ను రోడ్లపై ఉపయోగించడం వల్ల రోడ్లు ధ్వంసం అవుతున్నాయని కాబట్టి ట్రాక్టర్ యజమానులు పొలాల్లో పనుల నిమిత్తం వెళ్ళేటప్పుడు తమ ట్రాక్టర్లను కేజ్ వీల్స్ తో రోడ్డుపై నడపవద్దని అలా నడపడం వల్ల రోడ్డు డ్యామేజై రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది, ట్రాక్టర్ కేజ్ వీల్స్ తో రోడ్లపైకి వచ్చే ట్రాక్టర్ యజమానులపై మోటారు వాహన చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, కాబట్టి ఇట్టి విషయాన్ని ట్రాక్టర్ యజమానులు గమనించాలని అన్నారు. ట్రాక్టర్ యజమానులు బాధ్యతాయుతంగా నడుచుకొని ట్రాక్టర్ ట్రాలీలలో క్రేజ్ వీల్స్ తీసుకొని వెళ్లి వ్యవసాయ పనులు చేసుకోవాలని సూచించారు.

## రైతును రాజు చేయడమే కాంగ్రెస్ లక్ష్యం పూజల హరికృష్ణ



అక్షర విజేత సిద్దిపేట
రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ అన్నారు. ఆదివారం చిన్న గుండవెల్లి గ్రామ శివారులోని శనీశ్వర ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా పడాలని దేవుని కోరుకున్నానని ఆయన పేర్కొన్నారు. రైతు శ్రేయస్సే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. త్వరలోనే రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు.

## పరమేశ్వర యోగా ఫౌండేషన్ లో 'మట్టి స్నానం.. మహా ఆరోగ్యం'



అక్షర విజేత సిద్దిపేట

మట్టి స్నానంలో మహా ఆరోగ్యమని యోగా గురు వంశీకృష్ణ అన్నారు. అది యోగా పరమేశ్వర యోగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అదివారం సిద్దిపేటలోని వయోల గార్డెన్లో యోగా గురువులు బొజ్జ ఆశోక్, ఎలిగేటి కృష్ణమూర్తి, పెద్ది మనోహార్ ఆధ్వర్యంలో మట్టి స్నానం కార్యక్రమం నిర్వహించారు. మొదట కార్యక్రమానికి హాజరైన వారితో సూక్ష్మ యోగా ఆసనాల సాధన చేయించారు.

## మంగాపూర్ గ్రామం లో ఎమ్మార్పీఎస్ ఆత్మగౌరవ జెండా ఆవిష్కరణ

**గ్రామ, మండల నియోజకవర్గ కమిటీలు వెయ్యాలని కార్యకర్తలకు పిలుపు**
**ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దేవులపల్లి నవీన్ కుమార్ మాదిగ**



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:

ఆదివారం నాడు మంగాపూర్ గ్రామం లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆత్మగౌరవ జెండా ఆవిష్కరణ జరిగింది. గ్రామ అధ్యక్షులు కొండని వెంకటేష్ మాదిగ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దేవులపల్లి నవీన్ కుమార్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ జులై 7 న ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా లో ప్రతి గ్రామం లో ఎమ్మార్పీఎస్ ఆత్మగౌరవ జెండా ఎగురవేయడం జరిగిందని అన్నారు. దాంతో పాటు గ్రామ మండల కమిటీలు పూర్తి స్థాయిలో వెయ్యాలని కార్యకర్తలకు సూచించారు. అలాగే ఎస్సీ వర్గీకరణ కోసం 30 సంవత్సరాల అలుపెరుగని పోరాటం కోనసాగిస్తు చివరి దశకు చేరుకుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులుడప్పు సత్యం మాదిగ, కొండని శ్రీకాంత్ మాదిగ, ప్రధాన కార్యదర్శి మల్కాపూర్ రమేష్ మాదిగ, సలహాదారుడు మాదారం యాదగిరి, గ్రామం ఉపాధ్యక్షులు దేవులపల్లి శంకర్ మాదిగ, ఎర్రోళ్ల శ్రీనివాస్ మాదిగ, దేవులపల్లి వినయ్ మాదిగ, మల్కాపురం రవి మాదిగ, సిహెచ్.సాయిలు మాదిగ, స్వామి, సందీప్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఫోర్స్ కళాశాలలో అలరించిన కల్చరల్ ఫీస్ట్







అక్షర విజేత, నిజామాబాద్

ప్రతినిధి : నిజామాబాద్ ఆల్ ఫోర్స్ కళాశాల ఆధ్వర్యంలో స్థానిక శ్రావ్య గార్డెన్ లో కల్చరల్ ఫీస్ట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్ఫోర్స్ కళాశాల విద్య సంస్థల అధినేత నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాలు మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తాయని అందుకే తమ కాళాశాలలో సాంస్కృతిక ఫీస్ట్ నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. నేటి సమాజంలో యువకులు మానసిక ఒత్తిడికి లోనై అనుకున్న లక్ష్యాలకు చేరుకోలేక పోతున్నారని ఆయన వాపోయారు. నైతిక విద్యతో పాటు నైతిక విలువలు కలిగి ఉండాలని కోరారు. యువకులకు ఇంటర్మీడియట్ విద్య మొదటి మెట్టు, ఆచితూచి అడుగు వేస్తే బంగారు భవిష్యత్తుకు బాట వేసిన వారు అవుతారని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం ఆల్ ఫోన్స్ కళాశాల విద్యార్థులు సంచలన విజయాలు సాధిస్తున్నారని ఆయన కొనియాడారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. విద్యార్థులు తమ ఆటపాటలతో, గువ్వ గోరింకతో, చెలియా చెలియా పాటల మీద విద్యార్థులు చేసిన నృత్యాలు చూపరులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లు అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# "కాషాయ ధ్వజమే" రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ గురువు

## భారతీయ సంస్కృతి లో గురువుకు విశిష్ట స్థానం
## ఆర్.ఎస్.ఎస్ వక్తల ఉద్ఘాటన



అక్షర విజేత, రాయికల్:

భారతీయ సంస్కృతి లో గురువుకు విశిష్ట స్థానం ఉన్నదని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ జగిత్యాల జిల్లా సహకార్యవాహ్ సాయిమధుకర్ రాయికల్ పట్టణంలోనూ, రామాజీపేట గ్రామంలో నూతికట్ల సత్యం , మేడిపల్లి గ్రామంలో దొంగ జితెందర్ రెడ్డి లు ఉద్ఘాటించారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ రాయికల్ ఖండ ఆధ్వర్యంలో రాయికల్ పట్టణంలోని పి.వి.ఎస్ ఫంక్షన్ హాల్ లో, రామాజీపేట్, మేడిపల్లి లలో జరిగిన శ్రీ 'గురుపూజోత్సవ' కార్యక్రమాలలో ప్రధాన వక్తలు గా పాల్గొని మార్గదర్శనం చేసారు. ఈ కార్యక్రమాలలో వక్తలు ప్రసంగిస్తూ సనాతనధర్మానికి, త్యాగానికి, సమర్పణ భావానికి ప్రతీక అయిన భగవాధ్వజాన్ని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ( ఆర్.ఎస్.ఎస్) గురువుగా స్వీకరించి ఆరాధిస్తుందని, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నిర్మాణ యుగదృష్ట పరమపూజనీయ డాక్టర్ కేశవరాం బలిరాంహేడ్గేవర్ పంత్ (డాక్టర్ జీ ) ప్రతినిత్యం ఉదయిస్తున్న సూర్య భగవానుని యొక్క అరుణ కిరణాలు (కాషాయ కిరణాలు) ఈ జగత్తుకు మూలాధారమైన సూర్య భగవానుడే శాశ్వతం వ్యక్తి శాశ్వతం కాదు అని కాషాయ ధ్వజాన్ని ఆర్.ఎస్.ఎస్ శాఖలో గురువుగా డాక్టర్జీ చూపారన్నారు. ప్రపంచంలో ఏ సంస్థ కూడా 100 సంవత్సరాలు నిలబడలేదని, సంఘం 2025 వ సం: దసరా పండగ నాటికి శత సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నదని, సంఘం వ్యక్తి ఆధారితంగా కాకుండా సనాతన ధర్మ సిద్ధాంతం ఆధారంగా నిత్య శాఖల ద్వారా జాతీయ భావాలు కలిగిన వ్యక్తి నిర్మాణమే ధ్యేయంగా పని చేస్తుందని అన్నారు. సనాతన ధర్మవిశిష్టత ను, గురుపంరను, గురువు శక్తి ఔన్నత్యాన్ని తెలుపుతూ , శ్రీరామచంద్రుడు, శ్రీకృష్ణ భగవానులు మానవ అవతారంలో జన్మించి గురువుల యొక్క శిక్షణ, సాంగత్యం, తీసుకున్నవారేనన్నారు. స్వయంగా, సత్ ప్రేరణతో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శాఖకు వచ్చిన వ్యక్తి స్వయంసేవకుడవుతున్నాడని, ప్రతీ స్వయం సేవక్ రోజుకు ఒక గంట సేపు నిత్యం శాఖలో పాల్గొని జాతీయ భావాలు కలిగిన వ్యక్తిగా నిర్మితమవుతూ, సామాజిక సమరసత, స్వదేశివస్తులు వాడటం, సమాజంలో కుటుంబ విలువలను ప్రోత్సహించాలన్నారు, సనాతన హిందూధర్మ పరిరక్షణకు పాటుపడాలన్నారు. ప్రపంచానికి విశ్వ గురువుగా భారత్ ఎదుగుతున్న కార్యంలో ప్రతి స్వయంసేవక్ ఒకరై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖండ కార్యవాహ్ వేల్పుల స్వామి యాదవ్, క్రిష్ణవేని టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ జూపల్లి తిరుపతి రావు, డాక్టర్ తురగ రాజరెడ్డి, కుర్మ మల్లారెడ్డి, తోపారపు రవీందర్, విజ్ డమ్ స్కూల్ కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపురాజు, గన్నవరంగంగాధర్, బొమ్మకంటి రాంగోపాల్, గాజెంగి అశోక్, కుర్ర శ్రీనివాస్, సామల్ల సతీష్, పందిరి లక్ష్మీ నర్సయ్య, వట్టిమల్ల శ్రీనివాస్, దాసరి మాణిక్యం, శంకరాచారీ, గణేష్, సురేష్, గోవర్ధన్, కట్టరాము, బోయిని నరేందర్, నేతుల తిరుపతి,రవిందర్ రెడ్డి, శివ, రాజేందర్ రెడ్డి, స్వయం సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# కొల్లాపూర్ లో ఘనంగా ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవ

## 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అండగా నిలిచిన అన్ని వర్గాల ప్రజలకు కృతజ్ఞతలు
## ఎస్సీ వర్గీకరణ సాధన కోసం దృఢ సంకల్పంతో పోరాడుదాం



అక్షర విజేత / కొల్లాపూర్

గత 30ఏళ్లుగా అనేక సామాజిక మానవతా ఉద్యమాలతో తెలుగు నేలను పునీతం చేసిన చరిత్ర ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ఉందని యాదగిరి మాదిగ అన్నారు

ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జరిగిన ఆవిర్భావం మరియు మంద కృష్ణ మాదిగ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు ,అనంతరం జరిగిన సమావేశంలో యాదగిరి మాదిగ మాట్లాడుతూ పాలకుల కుట్రలను చేదిస్తు, ఉద్యమ ద్రోహుల వెన్నుపోట్లను భరిస్తూ, స్వార్థపరుల కల్పించే అడ్డంకులను ఎదుర్కొంటూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం 30 ఏండ్లుగా సజీవంగా నిలబడిందంటే మంద కృష్ణ మాదిగ సమర్థవంతమైన నాయకత్వమే కారణమని అన్నారు. 76యేండ్ల స్వతంత్ర్య భారతదేశంలో సుదీర్ఘంగా నడుస్తున్న అతి పెద్ద ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ మాత్రమే అని అన్నారు. ఇన్ని ఏండ్ల పోరాటంలో మాదిగ జాతికి ఆత్మగౌరవం,అస్థిత్వం, గుర్తింపుతో పాటు మొదటి దశలో ఎస్సీ వర్గీకరణ సాధించడం ద్వారా 25 వేల ఉద్యోగాలను ఎమ్మార్పీఎస్ అందించిందని అన్నారు. అలాగే మానవతా దృక్పథంతో గుండె జబ్బుల చిన్నారుల కోసం, వికలాంగులు వృద్ధులు వితంతువుల కోసం, తెలంగాణ అమరవీరుల కోసం, హత్యలకు అత్యాచారాలకు గురైన మహిళల కోసం ఇలా ఎన్నో పోరాటాలు చేసి వారి సమస్యలు పరిష్కరించడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం అనాథ పిల్లల సంక్షేమం కోసం ఎమ్మార్పీఎస్ పోరాటం చేస్తుందని అన్నారు. మాదిగల కోసమే పోరాటం ప్రారంభించినా అన్ని వర్గాల సంక్షేమం కోసం పోరాటం చేస్తుందని అన్నారు. సమాజంలో నెలకొని ఉన్న సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతలను రూపుమాపి సాంఘిక సమానత్వం సాధించడమే ఎమ్మార్పీఎస్ ఉద్యమ గమ్యమని, సమాజహితం కోసం పునరంకితం అవుతామని అన్నారు, 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటున్న మాదిగ ప్రజలకు , ఉద్యమానికి అండదండలు అందించిన అన్ని వర్గాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ నాయకులు మంద నరసింహ,శీలం అగ్ర స్వామి ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ బచ్చాల కూర లక్ష్మణ,మీసాల నాగరాజు,సులిగిరి శ్రీను పరుశురాముడు ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు టౌన్ అధ్యక్షులు బుషపూల కురుమయ్య, మధు , చినంబవి మండల అధ్యక్షులు రమేష్, బుషపగుల శ్రీను,వెంకటస్వామి, రవి వర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తికోసం ఆశపడితే...అస్తిత్వమే కోల్పోయే స్థితి!

## -ఒక మహిళ మాజీ సర్పంచ్ ఆవేదన
## -గుండాలతో గృహనిర్బంధం



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధీ

ఆమె ఒక మహిళా మాజీ సర్పంచ్..సంగెం మండలంలోని కాపుల కనపర్తికి చెందిన ఆమె 2014 నుంచి 2019 వరకు అక్కడ సర్పంచ్ గా పదవి నిర్వహించారు. ఆ గ్రామానికి చెందిన తోటకూరి చక్రపాని మొదటి భార్య మృతి చెందగా..రెండవ భార్యగా తనను పెళ్లి చేసుకున్నాడని, మొదటి భార్యకు ఇద్దరు కుమారులు ఉండగా వారిని స్వంత కుమారులుగా పెంచి పోషించానని, వారిలో ఒకరు మృతిచెందగా..ఉన్న కుమారుడు ఆస్తిలో వాటా ఇవ్వకుండా ఇంటి నుంచి తరిమి వేశాడని, 25 సంవత్సరంల దాంపత్య జీవితంలో తనకు ఒక కూతురు జన్మించిందని, 2018లో తన భర్త మృతిచెందగా..ఆస్తిలో వాటా అడుగగా ఇవ్వకుండా ఇంటి నుంచి తరిమివేశాడని లక్ష్మి ఆరోపించింది. ఈ క్రమంలో ఆస్తిని పొందాలని ఆశపడి బండి సుభాష్ అనే దళారిని సంప్రదించగా..ఆస్తి ఇప్పిస్తానని నమ్మబలికి..అతనికి సుఫారి కింద రూ.6.50 లక్షలు, 6 తులాల బంగారం, 10 తులాల వెండి తీసుకున్నాడని తెలిపింది. అయితే ప్రస్తుతం బండి సుభాష్ అనే వ్యక్తి తనను గుండాలతో గృహ నిర్బంధానికి గురిచేసి, తనను పెళ్లి చేసుకోవాలని, రెండవ భార్యగా ఉండాలని బెదిరిస్తున్నాడని తెలిపింది. ఈ క్రమంలో తన అస్తిత్వమే కోల్పోయే ప్రమాదం నెలకొందని లక్ష్మీ ఆవేదన వ్యక్తం చేసింది. ప్రస్తుతం కూలి పని చేస్తేనే కుటుంబం గడిపే పరిస్థితి ఉందని, అలాంటిది తనను, తన కూతురిని గృహనిర్బంధానికి గురిచేసి ఉర్సు కరీమాబాద్ కు చెందిన బండి సుభాష్ దౌర్జన్యానికి పాల్పడుతున్నాడని, ఒంటరి మహిళనైన ఒక మాజీ మహిళా సర్పంచ్ గా తనకు, తన కూతురికి రక్షణ కల్పించాలని..అలాగే తన వద్ద తీసుకున్న డబ్బులు, సొమ్మును తిరిగి ఇప్పించాలని లక్ష్మి ఇటీవల పోలీస్ ఉన్నతాధికారులను, జిల్లా మంత్రులను కలిసి తన గోడును విన్నవించింది. తనకు తగిన న్యాయం చేసి రక్షణ కల్పించాలని వేడుకుంది.

## ఇటీవల మరణించిన జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి




అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలోరామానందా చటర్జీ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బర్ల రాజు, డాకూర్ గ్రామానికి చెందిన భాగ్య రావు మరణం తీరని లోటని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగరాజు తెలిపారు.టీ వై జె ఎఫ్ యూనియన్ తరఫున ఉన్న అన్ని జిల్లాల జర్నలిస్టులు ఇటీవల మరణించిన భాగ్య రావు, బర్ల రాజు, కుటుంబానికి మీకు తోచినంత ఆర్థిక సాయం చేయాలని కోరుతూజర్నలిస్టు బర్ల రాజు నాలుగవతేదీన ఏడుపాయల అమ్మవారి దర్శనానికి వెళ్లి డ్యామ్ లో స్నానం చేస్తూ ఊపిరాడక మృతి చెందాడు అలాగే భాగ్య రావు, కూడా అతి చిన్న వయసులో హార్ట్ ఎటాక్ వచ్చి చనిపోవడం జరిగింది ఈ రెండు కుటుంబాలకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని యూనియన్లు ఏకమై ఎవరికి తోచినంత వారు సహాయం చేసి ఈ బాధిత కుటుంబాలను ఆదుకోవాల్సిందిగా కౌడిపల్లి ప్రెస్ క్లబ్ తరఫున తెలియజేయడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామానంద చటర్జీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నాగరాజు, మధు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## బదిలీలు సర్వసాధారణం

### బదిలీపై వెళ్లిన ఏఎస్ఐ అంబదాస్ కు సన్మానం




అక్షరవిజేత, కొట్ పల్లి
ప్రతి ఉద్యోగికి బదిలీలు సర్వసాధనమని కోటిపల్లి ఎస్సై స్రవంతి పేర్కొన్నారు ఆదివారం కోటిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బదిలీపై వెళ్లిన ఏఎస్ఐ అంబదాస్ కు ఎస్సై తో పాటు వారి సిబ్బంది శాలువతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తమతో పాటు విధులు నిర్వహించి మాకు సహకరించిన ఏఎస్ఐ అంబదాస్ తాండూరుకు బదిలీపై వెళ్లడం బాధాకరమని ప్రతి ఉద్యోగి బదిలీలు కావడం సర్వసాధనమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ నర్సింలు, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కాగజ్నగర్ మండలంలో పెద్దపులి సంచారం



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ మండలంలోని అటవీ రెంజెలో పెద్దపులి సంచరిస్తున్నట్లు ఎఫ్ఆర్ఓ రమాదేవి ఆదివారం తెలిపారు. పట్టణ సమీప గ్రామాలైన అంకుసాపూర్, నందిగూడ, నార్లపూర్, గొంది, చారిగాం, కోసిని, రేగులగూడ,ఊట్పల్లి, వేంపల్లి గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఒంటరిగా అటవీ ప్రాంతంలోకి వెళ్లకూడదని సూచించారు. పులి కదలికలు,పాదముద్రలు వంటివి కనిపిస్తే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు.

## లయన్స్ క్లబ్ అంటే సమాజ సేవకు ప్రజా సేవకు ప్రతి రూపం

### తాండూరు లైన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం

### పాల్గొన్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి




అక్షర విజేత ,తాండూరు:
లయన్స్ క్లబ్ 50వ వార్షికోత్సవం , నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ అమెరికాలోని చికాగోలో ఓ చిన్న వ్యాపారవేత్తకు వచ్చిన ఆలోచన వల్ల ఏర్పడిన లయన్స్ క్లబ్ ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా 200 పైగ దేశాల్లో సుమారు 13 లక్షల మంది సభ్యులుతో విజయవంతం గా సేవలు అందించడం హర్షించదగ్గ విషయం అన్నారు.- లయన్స్ క్లబ్ ఆఫ్ తాండూర్ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.- డబ్బు సంపాదించడం అందరికీ వస్తుంది, కాని సంపాందించిన దానిలో ప్రజా సేవకు ఖర్చు చేయడం కొందరికి మాత్రమే వస్తుందన్నారు.- నూతన కార్యవర్గ సభ్యులు అందరూ తాండూర్ లో ఉన్న అన్ని గ్రామాలకు మీ సేవలు విస్తరించాలని కోరుకుంటున్నాను అని ఎమ్మెల్యే కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలో ఇప్పటికే ఉచిత నోట్ బుక్స్, పాఠ్యపుస్తకాలు ప్రభుత్వపరంగా అందించడం జరిగింది, మీ క్లబ్ ద్వారా విద్య పరంగా కాకుండా వైద్య సేవలు ఇతర సేవలు అందించాలని సూచించారు. ఎమ్మెల్యేగా గెల్చిన తర్వాత ఎన్నికల కోడ్ వల్ల అభివృద్ధి పనులు జరగలేదు, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నేరవేర్చడానికీ సిద్దంగా ఉన్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కొడంగల్ - తాండూర్ జంట నగరాలుగా అభివృద్ధి చెందబోతున్నట్లు పేర్కొన్నారు. చిన్నపాటి వర్షానికి తాండూర్ అస్తవ్యస్తంగా తయారువుతుంది. చిలుక వాగు ప్రక్షాళన ప్రారంభం అయింది, రూ. 16 కోట్ల నిధులతో త్వరలో పూర్తి స్థాయిలో పనులు ప్రారంభిస్తాం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న పరిమళ్ , డాక్టర్ సంపత్ కుమార్ ,లయన్స్ క్లబ్ ఎన్నికల ఇంచార్జీ ఎన్ .ఎన్ మూర్తి గారి తో పాటు లయన్స్ క్లబ్ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

## సదాశివపేట లో ఘనంగా టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి జన్మదిన వేడుకలు



అక్షరవిజేత,సంగారెడ్డి :
సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజి ఎమ్మెల్యే జగ్గారెడ్డి,కూతురు జయ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముద్దుగా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ప్రియతమ నాయకుడు, సంగారెడ్డి ప్రజల ఆశాజ్యోతి మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి,కూతురు జయ రెడ్డి లు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత పదవులను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడీల రామ్ రెడ్డి, మండల అధ్యక్షుడు సిద్ధన్న, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్ లు గుండు రవి, పిల్లోడి విశ్వనాథం, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, హాజీ,అరుణ్, రావుఫ్, లాల్బాన్ సత్యనారాయణ,శేజ్జి భాయ్, శరత్, తుకారం, పృథ్వీరాజ్,రఘు ,నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నేడు మీర్పేట్ లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

### టీపీసీసీ ప్రచార కమిటీ కార్యవర్గ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి



అక్షర విజేత మహేశ్వరం
మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివ స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా రేపు 08-07-2024 సోమవారం రోజున ఉదయం:- 08:30 నిమిషాలకు మీర్పేట్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ రోడ్ చౌరస్తా లోని వైస్సార్ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నాము. ఈ కార్యక్రమానికి మాజీ శాసన సభ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చేన్న గారి లక్ష్మా రెడ్డి,మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణ రెడ్డి,టీపిసిసి సభ్యులు దీప భాస్కర్ రెడ్డి, విచ్చేయుచున్నారు. కావున, నాయకులు ,కార్పొరేటర్లు, కాంటెస్టెడ్ కార్పొరేటర్లు,యూత్ నాయకులు, ఎన్ఎస్ యు ఐ నాయకులు,ఐ ఎన్ టియుసి నాయకులు, మహిళా నాయకులు , కార్యకర్తలు అందరూ సకాలంలో విచ్చేసి కార్యక్రమన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాము.సామిడి గోపాల్ రెడ్డి టీపిసిసి ప్రచారకమిటీ కార్యవర్గ సభ్యులు.

## ట్రిబుల్ ఐటీ కి ఎంపికైన విద్యార్థినికి ఆదర్శ ఫ్రెండ్స్ ఆర్థిక చేయూత



అక్షర విజేత కొండపాక
పేదరికం విద్యకు అడ్డు రాకూడదని పేదరికంలో ఉన్న విద్యార్థిని ఆదుకోనీ, విద్యార్థులను చదువులో ప్రోత్సహించాలని ఆదర్శ ఫ్రెండ్స్ అధ్యక్షుడు మిద్దె రమేష్ అన్నారు. ఆదివారం దుద్దెడ ప్రభుత్వ పాఠశాలలో చదివి ట్రిబుల్ ఐటీ బాసరకు ఎంపికైన దుద్దెడ గ్రామానికి చెందిన పబ్బోజు విజయలక్ష్మి-ఆచారీ ల కూతురు పబ్బోజు రక్షితకు ఆదర్శ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మిద్దె రమేష్ మాట్లాడుతూ పేదరికాన్ని జయించి ఉన్నతంగా చదివి బాసర ట్రిపుల్ ఐటీ కి ఎంపిక కావడం హర్షించదగిన విషయమని తెలిపారు. అలాగే ఈ విద్యార్థినిని ఆదర్శంగా తీసుకొని మిగతా విద్యార్థులు చదువులో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ ఫ్రెండ్స్ ప్రధాన కార్యదర్శి బాకి ప్రభాకర్, ఉపాధ్యక్షులు పంజాల శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి మిద్దె శివకుమార్, సభ్యులు మహమ్మద్ మొహినొద్దీన్, నూనె కుమార్ యాదవ్, పెద్దంకుల నరేందర్, గున్నాల శ్రీనివాస్ గౌడ్, పంజాల శ్రీనివాస్ గౌడ్, కాటపాక లింగం, మహమ్మద్ జబ్బర్, మంతూరి నర్సింలు, కొన్నె యాదగిరి, చిలుముల శ్రీరాములు, ఆరేళ్ల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## తిబుల్ ఐటీ లో సీటు సాధించిన విద్యార్థినికి సన్మానం

### బీసీ జిల్లా అధ్యక్షులు కందూరి అయిలయ్య



అక్షర విజేత కొండపాక
కుకునూరుపల్లి మండల పరిధిలోని లకుడారం గ్రామనికి చెందిన నాగపురి అనూష ఇటీవలే బాసర త్రిబుల్ ఐటీ లో సీటు కాగా ఆదివారం బీసీ జిల్లా అధ్యక్షులు కందూరి అయిలయ్య విద్యార్థిని నాగపురి అనూష ని సన్మానం చేసి రూ.1000 అందజేశారు.అయిలయ్య ఈ సంధర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత చదువుల్లో రాణించి మంచి ఉద్యోగం సంపాదించి లకుడారం గ్రామానికి వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కంకణాల మల్లేశం, పత్తిరి రాము,స్వామి,కంకణాల బిక్షపతి,వంకని బాలయ్య, భూపాల్ సంపత్ ,టీచర్ శివకుమార్, ముస్తఫా,పునేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం....

### మరికల్ మండల తహసిల్దార్ సునీత....



అక్షర విజేత/ మరికల్/ ధన్వాడ:
పేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో సోమవారం రోజు కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం పేట ఎమ్మెల్యే చిట్యం పర్ణిక రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని మరికల్ మండల తహసిల్దార్ సునీత ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.మరికల్ మండల తహసిల్దార్ సునీత ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ విషయం లబ్ధిదారులందరూ గమనించి మరికల్ రైతు వేదికలో అందరూ హాజరు కావాలని వారు తెలియపరిచారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

SUBSCRIBE ENABLE NOTIFICATION

విజేత
సోమవారం జూలై 8,2024
హైదరాబాద్

## బిజెపిలోనే యువతకు ప్రాధాన్యత

## బిజెపి జిల్లా నాయకులు రాణా ప్రతాప్ రెడ్డి



అక్షరవిజేత,నల్లబెల్లి :నల్లబెల్లి మండలంలోని నందిగామ గ్రామం నుండి నల్లబెల్లి మండల అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రతాపరెడ్డి రెడ్డి అధ్యక్షతన చేరికల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా నాయకులు డా,,గోగుల రాణా ప్రతాప్ రెడ్డి , ముఖ్య అతిథిలుగా విచ్చేసి నందిగామ గ్రామం నుండి బోగుల రవీందర్, ప్రవీణ్, విష్ణు, రామనాథన్, రమేష్, రాజేందర్, లింగమూర్తి, ప్రదీప్, బి భాస్కర్, సునీల్, తరుణ్ గార్లను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు డా,,గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన యువతకీ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చ నియోజకవర్గ ఇన్చార్జ్ కొంకిస విగ్నేష్ గౌడ్ , ఐటీ%ఁ% సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ కోమండ్ల సప్తగిరి రెడ్డి , నియోజకవర్గ కో కన్వీనర్ గుడేపు రంజిత్ , యువ మోర్చా నర్సంపేట పట్టణ అధ్యక్షులు అచ్చ దయాకర్ , యువమోర్చా నల్లబెల్లి మండల అధ్యక్షులు ప్రమోద్ , రాజు పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు,

## నేటి నుంచి పలు రైళ్ళు పునః ప్రారంభం




అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి కాగజ్ నగర్ నుంచి హైదరాబాద్ మధ్య గత నెలరోజులుగా నిలిపివేసిన రైటళ్ళను ఆదివారం నుంచి పునరుద్దరిస్తున్నట్లు రైల్వే అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. భాగ్యనగర్, ఇంటర్ సిటీ, కాగజ్నగర్ఎక్స్ప్రెస్ తో పాటు పలు ప్యాసింజర్ రైళ్లు ఆదివారం నుంచి యథావిధిగా కొనసాగుతాయని పేర్కొన్నారు. గత నెల రోజుల నుంచి రైళ్లు నడవకపోవడంతో ఇబ్బంది పడిన ప్రజలకు ప్రయాణ కష్టాలు
తీరనున్నాయి.

## డీ శ్రీనివాస్ చిత్రపటానికి సిర్పూర్ ఎమ్మెల్యే శద్ధాంజలి



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
హైదరాబాద్ లోని గచ్చిబౌలి సంధ్య కన్వెన్షన్ లో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, తండ్రి మాజీ మంత్రివర్యులు ధర్మపురి శ్రీనివాస్ శద్ధాంజలి సభకు సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరేష్
బాబు, మంచిర్యాల భాజపా జిల్లా అధ్యక్షులువెరబెల్లి రఘునాథ్ండ్రి మాజీ మంత్రివర్యులు ధర్మపురి శ్రీనివాస్ శద్ధాంజలి సభకు సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరేష్‌బాబు, మంచిర్యాల భాజపా జిల్లా అధ్యక్షులువెరబెల్లి రఘునాథ్ఆదివారం హాజరయ్యారు.ఈ సందర్భంగా వారి చిత్ర పటానికి నివాళులు అర్పించారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. తక్షణమే విద్యాశాఖ మంత్రినీ నియమించాలి

## తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దళితరత్న బుర్రి వెంకన్న

అక్షరవిజేత, దేవరకొండ
సంక్షేమ హాస్టల్లో ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న అవాంఛనీయ సంఘటనలపై ప్రభుత్వం విచారణ జరిపించి బాదులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరినఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దళిత రత్న బుర్రి వెంకన్న మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలోని ఇటీవలే సూర్యంపేట, బలేంల సాంఘిక సంక్షేమ మహిళ డిగ్రీ హాస్టల్లో ప్రిన్సిపాల్ బీర్లు తాగుతుందని డిగ్రీ విద్యార్థులు మమ్ములను ప్రిన్సిపాల్ వేధిస్తుందని ప్రిన్సిపాల్ను సస్పెండ్ చేయాలని వారు కోరుతున్న నేపథ్యంలో అలాగే నల్గొండ జిల్లాలోని “డిండి” మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల గురుకులాల పాఠశాలలో విద్యార్థులకు ఎలుకలు కరవడం కలకలం రేపు తుంది పాఠశాల గదులు శుభ్రంగా లేకపోవడం పురుగుల అన్నం పెట్టడం. వండిన కూరలు సరిగా లేకపోవడం కొన్ని విద్యార్థి సంఘాలు అడగగా లోపలికి అనుమతుల్లేవని ప్రిన్సిపల్. పొంతన లేని సమాధానం చెపుతూ. వారి అవుకతౌకలు వారి తప్పిదాలు బయటపడతాయని ప్రజాసంఘాలను లోపలికి అనుమతించకపోవడం చాలా బాధాకరంఅని ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి. బుర్రి వెంకన్న. పత్రిక ముఖంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఆవేదన వ్యక్తం చేశారు. డిండి.ఎస్సీ బాలికల



హాస్టల్స్ ను తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలని వారికి నాణ్యమైన భోజనం అందించాలని అలాగే బాలికల హాస్టల్ పట్టింపు లేనట్టుగా వ్యవహరిస్తున్న ప్రిన్సిపాల్ తక్షణమే విచారణ చేసి సస్పెండ్ చేయాలని ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్. రాష్ట్ర కమిటీ పక్షాన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు గవర్నమెంట్ గురుకుల హాస్టల్స్ లో బాలికలను చేర్పించాలంటే పేరెంట్స్ అసలు హాస్టల్లో ఉంచాల ఇంటికి తీసుకెళ్లాల. వారి భవిష్యత్తు ఏమవుతుందో నని అయోమయంలో తల్లిదండ్రులు ఉన్నారని ఇప్పటికైనా ప్రభుత్వం తప్పులకు పాల్పడుతున్న ఇలాంటి హాస్టల్.ప్రిన్సిపాల్ ల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా రాష్ట్ర కమిటీ పక్షాన.డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని ప్రముఖ సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ ని గురుకులాల కార్యదర్శిగా నియమించి సంక్షేమ హాస్టల్స్ ను తీర్చిదిద్దాలన్నారు తెలంగాణ గురుకుల హాస్టల్ మొత్తం నాణ్యమైన భోజనం నాణ్యమైన విద్య, విద్యార్థుల పట్ల శ్రద్ధతో పాటు బాధ్యతాయుతంగా సంక్షేమ హాస్టల్లో అధికారులు, ప్రభుత్వ పాఠశాల కళాశాల అధికారులు సక్రమమైన విధి నిర్వహణను నిర్వర్తించాలని, రాష్ట్రంలో ఇలాంటి ఉదాంతాలు తలెత్తితే ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర పక్షాన మరో న్యాయబద్ధమైన ఉద్యమానికి దళిత బహుజన సంఘాలను ఐక్యం చేసి శ్రీకారం చుడతామని పూర్తి బాధ్యత ప్రభుత్వమే బాధిత వాయించాలని ప్రభుత్వానికి పత్రిక ద్వారా ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర పక్షాన విజ్ఞప్తి చేశారు

# రాష్ట్రంలో ప్రజలు కోరుకున్న మార్పు మొదలైంది: లావు, ప్రత్తిపాటి

## ప్రత్తిపాటి పుల్లారావును మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు

అక్షర విజేత చిలకలూరిపేట
ఎన్నికలకు ముందు ప్రజలు ఏ మార్పు కోసమైతే ఓటుతో ప్రభంజనంలాంటి విజయం అందించారో రాష్ట్రంలో ఆ మార్పు మొదలైందన్నారు తెలుగుదేశం పార్టీ నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. అన్నమాట ప్రకారం పింఛన్లు రూ.4 వేలు చేయడం నుంచి తిరిగి ఉచిత ఇసుక విధానం అమలు వరకు ప్రజలు ఏం కోరుకున్నారో అవ న్నీ ప్రభుత్వం కొలువుదీరిన స్వల్ప వ్యవధిలోనే అమల్లోకి తీసుకుని రావడం ముఖ్యమంత్రి చంద్ర బాబుకు మాత్రమే సాధ్యమైందన్నారు. ఇదే స్ఫూర్తితో కేంద్రం సహకారంతో అమరావతి, పోలవరం త్వరితగతిన పూర్తి చేయడం, కొత్త మౌలిక వసతుల ప్రాజెక్టులు, రహదార్లు, పోర్టులతో రాష్ట్రాన్ని తిరిగి అన్ని రంగాల్లో నంబర్-1 స్థానంలో నిలపడమే ప్రజాప్రభుత్వం



లక్ష్యంగా చెప్పారు వారిద్దరు. ఆదివారం చిలకలూరిపేటలోని నివాసంలో ప్రత్తిపాటి పుల్లారావును ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లావును శాలువాతో సత్కరించారు ప్రత్తిపాటి. పల్నాడు జిల్లాతో పాటు చిలకలూరిపేట నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలపై ఇరువురు చర్చించారు. అనంతరం మాట్లాడిన పల్నాడు జిల్లాతో పాటు చిలకలూరిపేట నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలపై ఇరువురు చర్చించారు. అనంతరం మాట్లాడిన ప్రత్తిపాటి రాష్ట్రం పైశాచికశక్తుల చెరవీడి తిరిగి అభి వృద్ధి పథంలో నడుస్తుండడం సంతోషాన్ని ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపము ఖ్యమంత్రి పవన్ వేగం, కేంద్రం నుంచి సానుకూల స్పందనతో సాధ్యమైనంత త్వరలోనే ప్రగతి పట్టాలెక్కడం ఖాయంగా కనిపిస్తోందన్నారు.

# సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ లో భారీ చేరికలు

## యాదగిరి సత్తయ్య అధ్యక్షులు




అక్షర విజేత మందమర్రి
ఈరోజు ఉదయం 11 గంటలకు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ మందమర్రి ఏరియా సర్వసభ్య (జనరల్ బాడీ) సమావేశం సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ మందమర్రి యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా యాదగిరి సత్తయ్య అధ్యక్షులు, నూతన కమిటీని ప్రకటించిన అనంతరం మాట్లాడుతు సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కరించడంలో ముందంజలో ఉండాలని, నూతన బొగ్గు గనుల సాధింపునకు వేలం పాటలో సింగరేణి యాజమాన్యం పాల్గొనాలని, సింగరేణి కార్మికునికి సొంతింటి కల నెరవేర్చుటకు చర్యలు తీసుకోవాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేసినారు, సింగరేణి కార్మికుల ఆదాయ పన్ను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సింగరేణి యాజమాన్యం రియంబర్స్ మెంట్ చెల్లించాలని, సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్యం కొరకు కార్పొరేట్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ ప్రతి రీజన్లో ఒకటి ఏర్పాటు చేయుటకు కృషి చేయాలని, సింగరేణి కార్మికుల పిల్లల మెరుగైన విద్య కోసం సింగరేణి వ్యాప్తంగా కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటుకు మరియు సీబీఎస్సీ సిలబస్ లో బోధన ఏర్పాట్లు కోసం కృషి చేస్తామని తెలిపినారు,ఏండ్ల తలబడి ఎదురుచూస్తున్న మారుపేర్ల మార్పిడి డిప్యూటీ సెంటర్ లేబర్ కమిషనర్ వద్ద జరిగిన మెమోరండం అప్ అండర్ స్టాండింగ్ మారుపేర్ల మార్పిడి అమలు చేయుటకు చర్యలు. తీసుకోవాలని డిమాండ్ చేసినారు, ఇండియా మాదిరిగా హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేసినారు, ఢిల్లీలో జరిగిన అపెక్స్ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయం. ప్రకారం సింగరేణిలో మిగులు క్వార్టర్స్ ను నామినల్ రెంటల్ ద్వారా కాంట్రాక్ట్ కార్మికులకు అలాట్ మెంట్ చేయాలని విజ్ఞప్తి చేసినారు ఈనెల 14వ తేదీన శ్రీరాంపూర్ లో జరుగు 28వ ద్వై వార్షిక మహాసభలను జయప్రదం చేయాలని నూతనంగా ఎన్నికైన కమిటీ ఏరియా ఉపాధ్యక్షులు డొనికెల రమేష్ , ఏరియా కార్యదర్శి, గుర్రం ప్రదీప్ కుమార్ ఆర్గనైజింగ్ సెక్రటరిలు 1. డి నరేష్, 2. పి శ్రీనివాస్,3. అఖిలేష్ 4. బల్ల సురేష్ సంయుక్త కార్యదర్శులు 1. ఓరం వినయ్ కుమార్, 2. బూడిద వెంకటేష్, 3. కలకోట నరేష్, 4. పలకపాటి సంతోష్, ట్రెజరర్ మాసాడి రవీందర్ ఎన్నికైనారు, ఈ కార్యక్రమంలో బి ఎం ఎస్. జిల్లా కార్యదర్శి మద్దూరి రాజు యాదవ్, చెట్టి వీరన్న, మారెల్లి అంబేద్కర్, సూరం సంపత్, ఎం కుమార్, అచ్చ ప్రదీప్, చంద్రగిరి శ్రీనివాస్, కే కిరణ్ కుమార్, కే నరేష్, ఇండియా మాదిరిగా హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేసినారు, ఢిల్లీలో జరిగిన అపెక్స్ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయం. ప్రకారం సింగరేణిలో మిగులు క్వార్టర్స్ ను నామినల్ రెంటల్ ద్వారా కాంట్రాక్ట్ కార్మికులకు అలాట్ మెంట్ చేయాలని విజ్ఞప్తి చేసినారు ఈనెల 14వ తేదీన శ్రీరాంపూర్ లో జరుగు 28వ ద్వై వార్షిక మహాసభలను జయప్రదం చేయాలని నూతనంగా ఎన్నికైన కమిటీ ఏరియా ఉపాధ్యక్షులు డొనికెల రమేష్ , ఏరియా కార్యదర్శి, గుర్రం ప్రదీప్ కుమార్ ఆర్గనైజింగ్ సెక్రటరిలు 1. డి నరేష్, 2. పి శ్రీనివాస్,3. అఖిలేష్ 4. బల్ల సురేష్ సంయుక్త కార్యదర్శులు 1. ఓరం వినయ్ కుమార్, 2. బూడిద వెంకటేష్, 3. కలకోట నరేష్, 4. పలకపాటి సంతోష్, ట్రెజరర్ మాసాడి రవీందర్ ఎన్నికైనారు, ఈ కార్యక్రమంలో బి ఎం ఎస్. జిల్లా కార్యదర్శి మద్దూరి రాజు యాదవ్, చెట్టి వీరన్న, మారెల్లి అంబేద్కర్, సూరం సంపత్, ఎం కుమార్, అచ్చ ప్రదీప్, చంద్రగిరి శ్రీనివాస్, కే కిరణ్ కుమార్, కే నరేష్, డి అరుణ్ కుమార్, బి సతీష్, కే సురేష్ పాటు 50 మంది కార్యకర్తలు పాల్గొన్నారు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ కేంద్ర ట్రెజరర్ పొన్నమనేని వేణుగోపాలరావు, ఉపాధ్యక్షులు వై సారంగపాణి, కేంద్ర కమిటీ సభ్యులు మాదాసి రవీందర్, మామిడి స్వామి, తదితరులు 65 మంది కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేసిన కార్మికులకు కార్మిక నాయకులకు మందమర్రి ఏరియా కమిటీ తెలిపినారు.

విజేత
సోమవారం జూలై 8,2024
STAY CONNECTED
అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION


## మృత్యువుతో పోరాడి ఎస్సై శ్రీనివాస్ మృతి



అక్షర విజేత అశ్వారావుపేట
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం పోలీస్ స్టేషన్లో ఎస్సై విధులు నిర్వహిస్తున్న శ్రీరాముల శ్రీనివాస్ పై పై స్థాయి అధికారి స్టేషన్లో పనిచేస్తున్న నలుగురు సిబ్బంది వేధింపులు ఏకంగా ఓ ఎస్ఐ ప్రాణం బలైపోయింది గత నెల జూన్ 30న మహబూబాద్ పట్టణంలో ఆత్మహత్యయత్నం చేసుకున్న ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్. హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృత్యువుతో పోరాడి ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు. శ్రీనివాస్ వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నారక్క పేట గ్రామం. ఆయనకు భార్య కుమార్తె కుమారుడు ఉన్నారు. పై అధికారుల వేధింపులు తాళ్లలేక ఆత్మహత్య చేసుకున్న శ్రీనివాస్ మృతితో ఎలాంటి ఆందోళన జరగకుండా పోలీసులు ఆయన మిత్రులు. ప్రతిపక్ష ,వామపక్ష, దళిత సంఘ నేతలను ముందస్తు అరెస్టు చేసినట్టు సమాచారం ఇది ఇలా ఉండగా పై అధికారి ఉపేందర్ రెడ్డిని హైదరాబాద్ డిజిపి ఆఫీసుకు అటాచ్ చేస్తూ. క్రింద స్థాయి సిబ్బందిని కొత్తగూడెం ఎస్పీ ఆఫీసుకు అటాచ్ చేసినట్లు సమాచారం,

## ఎస్సై శ్రీనివాస్ మృతికి కారణమైన వారిని విధుల నుండి తొలగించాలి
## మాల మహానాడు ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు పసుల రాకేష్



నర్సంపేట అక్షర విజేత జులై 7
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేటలో ఎస్సైగా బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీరాముల శ్రీనివాసును మానసికంగా వేధించి మృతికి కారణమైన సీఐ జితేందర్ రెడ్డి. నలుగురు కానిస్టేబుల్ మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు వెంటనే తీసుకోవాలని మాల మహానాడు వరంగల్ ఉమ్మడి జిల్లా నాయకులు రాకేష్ డిమాండ్ చేశారు.వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండలం నారక్క పేట శ్రీరాముల శ్రీనివాస్ గ్రామం. మృతునికి భార్య కుమార్తె కుమారుడు ఉన్నారు.భద్రాది కొత్తగూడెం అశ్వరావుపేట పోలీస్ స్టేషన్ విధులు లో నిర్వహిస్తున్న దళిత ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ గత ఆదివారం పురుగుల మందు తాగి వారం రోజులుగా హైదరాబాద్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందాడు.దళిత ఎస్ఐ శ్రీరాములు శ్రీనివాస్ కు ప్రభుత్వం అండగా ఉండాలని ఆర్థిక సహాయం తో పాటుకుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం వెంటనే ఇవ్వాలీన్నారు. లేనిపక్షంలో దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ప్రభుత్వానిని హెచ్చరించారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన జుక్కల్ ఎమ్మెల్యే



అక్షర విజేత పిట్లం.
కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జుక్కల్ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన లబ్ది దారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అందజేశారు..

## ఆషాడ భోనాల పూజా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే జారె



అక్షర విజేత అశ్వారావుపేట
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం గుర్రాలచెరువు గ్రామ సమీపంలో స్వయంభూ శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయంలో ఆషాడమాసం సందర్భంగా ప్రతిసంవత్సరం లాగానే ఈ ఏడాది కూడా వైభవంగా నిర్వహిస్తున్న ఆషాడ భోనాల పూజా కార్యక్రమానికి ఆలయ కమిటీ మరియు గ్రామస్తుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణకి పూజారులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గుర్రాలచెరువు గ్రామస్తులతో పాటు ఈ నియోజకవర్గ ప్రజలు పాడిపంటలతో, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ కనకదుర్గమ్మ అమ్మవారిని వేడుకున్నాననిఅన్నారు,అలాగే దేవాలయ అభివృద్ధికి తప్పకుండా సహాయ సహకారాలు అందిస్తానని దేవాలయ సిబ్బందికి గ్రామస్తులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లోకాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,,జూపల్లి రమేష్.తుమ్మ రాంబాబు.సుంకపల్లి వీరభద్రరావు.ముబారక్ బాబా స్థానిక కాంగ్రెస్ నాయకులు,,భక్తులు,, గ్రామస్తులు,, అధికారులు,, తదితరులు పాల్గొన్నారు,

## ఎస్ ఐ శ్రీరాముల శ్రీనివాస్ ది ముమ్మాటికీ కుల దురంకార హత్య
## మాల మహానాడు మండల నాయకులు దారా కుమారస్వామి



అక్షర విజేత దుగ్గొండి
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఎస్సై మరణించడం చాలా బాధాకరం, వారి ఆత్మహత్యకు కారణమైన జితేందర్ రెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ తో పాటు వారి సిబ్బందిని కఠినంగా శిక్షించాలని, విధుల నుండి తొలగించాలని మాల మహానాడు దుగ్గొండి మండలం నాయకులు దార కుమారస్వామిడిమాండ్ చేశారు. శ్రీరాముల శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, కోటి రూపాయలు ఎక్స్ గ్రేసియా ప్రకటించాలని మాల మహానాడు డిమాండ్ చేసింది. న్యాయాన్ని కాపాడాల్సిన పోలీసు వ్యవస్థలోనే ఇలాంటి కుల వివక్షత ఉండడం శోచనీయమన్నారు. అనునిత్యం అవమానిస్తూ, ఇబ్బందులకు గురి చేస్తూ, విధులలో ఆటంకాలు చేస్తూ, చివరికి ఎస్ ఐ శ్రీనివాస్ ను ఒంటరిగా చేసి ఆత్మహత్య చేసుకోవడానికి పురి గొలిపిన అశ్వరావుపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరినీ కఠినంగా శిక్షించాలని దార కుమారస్వామిడిమాండ్ చేశారు.

## ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ మృతి చాలా బాధాకరం
## మాజీ ఎమ్మెల్యే మెచ్చా
## కుటుంబానికి కోటి రూపాయలు తక్షణం పరిహారం అలాగే ఉద్యోగం ఇవ్వాలి



అక్షర విజేత అశ్వారావుపేట
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో ఎస్సై శ్రీరాములు శ్రీనివాస్ ఇటీవలే వేధింపులు భరించలేక ఆత్మహత్యాయత్నం చేసుకొని యశోద హాస్పిటల్స్ లో చికిత్స పొందుతూ మరణించారు ఆయన కుటుంబానికి సంతాపం వ్యక్తం చేశారు అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో పాలన నడుస్తుందని రైతులు, నిరుద్యోగులు,ఉద్యోగుల్ని సైతం వేధింపులకు గురి చేస్తున్నారని.పై అధికారుల వేధింపులు తట్టుకోలేక ఆపై ఉన్నతస్థాయి అధికారులకు లిఖితపూర్వకంగా తెలియజేసినా దళిత ఎస్సై అని అలాగే కాంగ్రెస్ నాయకుల సూచనల వల్ల కనీసం విచారణ చేయకుండా ఒదిలేసి నేడు ఎస్సై చావుకు కరణమైనారని. ఆయన మృతికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలినీ.కోటి రూపాయలు తక్షణం పరిహారం అలాగే కుటుంబానికి ఉద్యోగమివ్వలని డిమాండ్ చేశారు.గడచిన 10సం.లో కెసిఆర్ పరిపాలనలో ఎన్నడూ ఇలాంటివి సంఘటనలు చూడలేదని.నేడు హత్యలు,ఆత్మహత్యలు అనేకం చూస్తున్నామని.కాంగ్రెస్ పార్టీకి చరమగీతం పాడే రోజులు దగ్గర గడచిన 10సం.లో కెసిఆర్ పరిపాలనలో ఎన్నడూ ఇలాంటివి సంఘటనలు చూడలేదని.నేడు హత్యలు,ఆత్మహత్యలు అనేకం చూస్తున్నామని.కాంగ్రెస్ పార్టీకి చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



అక్షర విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి: ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రత్తిపాడులో బాబు జగజీవన్ రావ్ యూత్ సభ్యులు, ఎమ్మార్పీఎస్ యూత్ సభ్యులు ఆదివారం భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ ప్రెసిడెంట్ మోర్త ప్రసాద్ మాట్లాడుతూ మాదిగ జాతిపిత డాక్టర్ బాబు జగజీవన్ రామ్ స్వతంత్రం వచ్చిన తర్వాత దేశ అభివృద్ధి కోసం వివిధ శాఖలో పనిచేసే తన మేధాశక్తితో దేశాన్ని ఎంతో అభివృద్ధి చేసిన మహనీయుడని,భరతమాత ముద్దుబిడ్డ దళిత జాతి రత్న జగజ్జీవన్ రామ్ అని కొనియాడారు. అదే విధంగా ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. బాబు జగజీవన్ రామ్ స్ఫూర్తితో ఏళ్ల తరబడి నుంచి ఏబిసిడి వర్గీకరణ కోసం ఉద్యమాలు చేస్తున్న మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో త్వరలో వర్గీకరణ సాధిస్తామని యువకులందరూ బాబు జగజ్జీవన్ రామ్, మందకృష్ణ మాదిగ స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాకాడ నూకరాజు,కొముకూరు చిన్ని,పి నాని, సుధీర్,లాజర్ తదితర ఎమ్మార్పీఎస్, బాబు జగజీవన్ రామ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



అక్షర విజేత కొండపాక
కుకునూరుపల్లి మండలం లకుడారం గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందిన సింగాటం వెంకటవ్వ ఆమె కుటుంబాన్ని బీసీ జిల్లా అధ్యక్షుడు కందూరి అయిలయ్య కుటుంబాన్ని ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కంకణాల మల్లేశం మారపాక శివకుమార్ ఇరుకుల్ల సంపత్ టీచర్ రాజేందర్ భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అపోలో ఫార్మసీ మెడికల్ షాప్ ను ప్రారంభించిన : కొత్త కళ్యాణ్ రావు



అక్షర విజేత చిన్నంబావి
చిన్నంబావి మండల పరిధిలోని వెలగొండ గ్రామంలో వెంకట కృష్ణారెడ్డి మరియు వీరస్వామి కలిసి సంయుక్తంగా నిర్వహిస్తున్న అపోలో ఫార్మసీ మందుల దుకాణం ప్రారంభోత్సవానికి చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొత్త కళ్యాణ్ రావు ముఖ్యఅతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కొత్త కళ్యాణ్ రావు అపోలో ఫార్మసీ యాజమాన్యులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసి చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు మంచి మెడిసిన్ అందించాలనే సదుద్దేశంతో వెలగొండ గ్రామంలో అపోలో ఫార్మసీ మెడికల్ షాప్ ను నిర్వహించడం శుభపరిణామం అని అన్నారు.ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి.చంద్రశేఖర్ యాదవ్,మండల సీనియర్ నాయకులు మందడి చిదంబరం రెడ్డి,వెలగొండ ఎంపీటీసీ మహాదేవ్ గౌడ్,మహిళా మండల సమైక్య అధ్యక్షురాలు ఇంద్రారెడ్డి,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
సోమవారం జూలై 8,2024

## పోలీసు శాఖలో కుల వివక్షత సిగ్గుచేటు

### డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



అక్షర విజేత గజ్వేల్

అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యకు కారకుడైన సీఐ జితేందర్ రెడ్డి మరియు కానిస్టేబుల్ల పై హత్యా నేరం నేరంతో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని దళిత బహుజన ఫ్రంట్ డిబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏగొండ స్వామి మాట్లడుతూ ప్రజలందరికి అండగా, ధైర్యం గా ఉండవల్సిన పొలిస్ వ్యవస్థ లో కుడా కూల పిశాచి వివిధ రూపాలలో పంజా విసరడం దారణమన్నాడు. ప్రజా పాలనా, ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో కుడా పోలీసు శాఖలో కుల వివక్షత కనిపించటం సిగ్గుచేటని విమర్శించారు. ఈ కేసును పారదర్శకంగా విచారణ జరిపి బాధ్యులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో దళిత, సామాజిక, కుల, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించాడు.

## ఘనంగా ఆవిర్భావదినోత్సవం

### ఎర్ర నవీన్ మాదిగ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం మండలంలో వివిధ గ్రామాలలో ఎమ్మార్పీఎస్ 30 ఆవిర్భవదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది కల్వకోల్. దుబ్బచర్ల. సుభాన్ పూర్. మన్నాసన్పల్లి. నాగిరెడ్డిపల్లి. తదితర గ్రామాలలో జండా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది అలాగే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ,మాదిగ 60వ పుట్టినరోజు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధికార ప్రతినిధి బక్కని రవి మాదిగ మాట్లాడుతూ ఈరోజు ఎమ్మార్పీఎస్ ఉద్యమం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో గాని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గాని వికలాంగులకు వృద్ధులు వితంతువులకు పెన్షన్లు వస్తున్నాయంటే అది ఎమ్మార్పీఎస్ పుణ్యమే 2000 సంవత్సరంలో ఏ బి సి డి వర్గీకరణ సాధించడం జరిగింది అప్పుడు మాదిగ మాదిగ ఉపకులాలకు 23 వేల ఉద్యోగాలు రావడం జరిగింది మళ్లీ 2004లో రద్దు చేయడం జరిగింది ఇంజన్ల కృష్ణ మాదిగ ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఏబిసిడి వరికరణ చేసి మాదిగల రుణం తీర్చుకోవాలనికోరుచున్నాను ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఎర్ర కృష్ణ మాదిగ. నడు కూడా అర్జున్ మాదిగ. ఎర్ర నవీన్ మాదిగ. ఏర్పుల శంకరయ్య మాది. గూడెం రాములు, తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే అంజిబాబును సత్కరించిన రూపాంతర దేవాలయం....



లిఅక్షరవిజేత,భీమవరం :

భీమవరం రూపాంతర దేవాలయంలో ఎమ్మెల్యేగా గెలుపొందిన పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ను పాస్టర్లు, ప్రోగ్రాం కమిటీ చైర్మన్ రెమల్లి కమల్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ మీ ఆదరణ ఆప్యాయత ఎప్పటికీ మరవలేనని, ఈ గెలుపు మీదేనని అన్నారు. భీమవరం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, అందరికీ ఎల్లపుడూ అందుబాటులోనే ఉంటానని అన్నారు. కార్యక్రమంలో పీసీసీ చైర్మన్ ఉన్నమట్ల కరుణాకర్, పాస్టర్ నక్కా అశోక్ కుమార్, వి ఉదయ్ కుమార్, చిన్నం కమల్ హాసన్, వెంకటరత్నం, పీ వాల్టర్, పి విజయ కుమార్, ఆర్ ప్రవీణ్, సోడదాసీ రూబీన్, ఎద్దు ఏసుపాదం, సోడదాసి మోహన్, దొడ్డిగర్ల తులసి వెంకట కృష్ణారావు, జనసేన పట్టణ అధ్యక్షుడు చెన్నమల చంద్రశేఖర్, ఎఎంసి మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, చల్లా రాము తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బచర్ల లో మందా కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



అక్షర విజేత మహేశ్వరం

దేశ చరిత్రలో క్రమశిక్షణ తో 30 సంవత్సరాల ఉద్యమ ప్రయాణం ఒక ఎమ్మార్పీఎస్ కే సాధ్యంరంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తల్ మండల కేంద్రంతో పాటు గ్రామలాల్లో ఎమ్మార్పీఎస్ కార్యవర్గం తో కలిసి కేక్ కట్ చేసి ఎమ్మార్పీఎస్ జెండా వవిష్కరించడం జరిగింది,నవీన్ కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్లాడుతుమంద కృష్ణ మాదిగ, అద్భుతమైన నాయకత్వానికి నిలువెత్తు నిదర్శనం ముప్పై ఏళ్ల ఎమ్మార్పీఎస్ ఉద్యమం.నాయకుడి లేని ఉద్యమాలు కాలగర్భంలో కలిసిపోతాయి, నాయకుడు లేని జనసమూహాలు చెదిరిపోతాయి, ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి, మాదిగ జాతికి మంద కృష్ణ మాదిగ, రూపంలో సమర్థవంతమైన నాయకత్వం లభించింది. అందువల్లే కాలం పెట్టే ఎన్నో విషమ పరీక్షలకు ఎదురొడ్డి దృఢంగా స్థిరంగా ఎమ్మార్పీఎస్ నిలబడింది. మాదిగ జాతిని మూడు దశాబ్దాలుగా సంఘటితంగా నిలబెట్టింది.ముప్పై ఏళ్ళుగా తెలుగు నేలను సామాజిక, మనవీయ ఉద్యమాలతో అలికి ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలనే పంటలను అందించిన ఉద్యమం ఎమ్మార్పీఎస్.కులాలతో, మతాలతో సంబంధం లేకుండా 90% తెలుగు కుటుంబాలలో ఎమ్మార్పీఎస్ సాధించిన ఫలాలు ఉన్నాయి.ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని మంద కృష్ణ మాదిగ గారు మాదిగల కోసం ప్రారంభించారు.సమాజ ప్రయోజనాల కోసం ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని గొప్ప సామాజిక ఉద్యమంగా మంద కృష్ణ మాదిగ తీర్చిదిద్దారు.ఈ దేశంలో మా కులం బాగుండాలి, మాతోపాటు అన్ని కులాలు బాగుండాలని కోరుకునే ఏకైక సామజిక ఉద్యమ సంఘం ఎమ్మార్పీఎస్ మాత్రమే .ఎమ్మార్పీఎస్ ఉద్యమం సమాజాన్ని, అన్ని వర్గాల ప్రజలను అమితంగా ప్రేమిస్తుంది, ప్రజల సంక్షేమం పట్ల నిబద్ధతతో, అంకితభావంతో పని చేస్తుంది.తరతరాలుగా కులం పేరును దాచుకొని తలవంచుకొని బతికిన మాదిగలు,తమ పేరు ప్రక్కన కులం పేరును పెట్టుకొని, తల ఎత్తుకొని మాదిగలమని ప్రకటించుకుంటున్న ఆత్మగౌరవ విప్లవం ఈ శతాబ్దంలో వచ్చిన గొప్ప సామజిక సంస్కరణను నిలువెత్తు నిదర్శనం. దానికి ఆద్యులు మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ .పీడిత జాతుల స్వీయ అస్థిత్వం, ఆత్మగౌరవ పోరాట స్ఫూర్తికి ఎమ్మార్పీఎస్ వెలుగై నిలిచింది.తాడిత పీడిత ప్రజలకు గొంతుకై , సామజిక న్యాయం,ఆర్థిక న్యాయం ,రాజకీయ న్యాయం అదించే చోదక శక్తి ప్రయాణాన్ని సాగిస్తుంది.వివక్షత, అణచివేత,ఆధిపత్యం,లేని సమాజ నిర్మాణం కోసం, అణగారిన ప్రజల విముక్తి కోసం మాదిగ డప్పు దండోరై మోగుతూనే ఉంటుంది, చీకట్లను చీల్చడానికి నిప్పై ప్రకాశిస్తూనే ఉంటుంది.ఎమ్మార్పీఎస్ ముప్పై ఏళ్ల ప్రస్థానం..చరిత్ర నుదిటి మీద సామాజిక న్యాయ సంతకం..ఆధునిక భారతంలో అద్వితమైన ఘట్టం..కార్యక్రమంలో నవీన్ కుమార్ మాదిగ ఎర్ర కృష్ణ మాదిగ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్,సాల్మన్ రాజు శ్రీధర్ ఎర్ర జగన్ శ్రీధర్ పొట్టగాళ్ల రాజు నడ్డి సాయి కిరణ్ పొట్ట గల్లా అంబేద్కర్ నడ్డి గోపాల్ పొట్టగాళ్ల శేఖర్, తదితరులు పాల్గొన్నారు

# అందరికీ ఉచిత ఇసుక విధానంపై హర్షం

## వైసీపీ పాలనలో ఇసుక విధానంపై జనసేన పోరాటం చారిత్రకం

## జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి

అక్షర విజేత చిలకలూరిపేట

సోమవారం నుంచి ఉచిత ఇసుక విధానం అమలుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం హర్షనీయమని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. ఆదివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే మరో ఎన్నికల హామీని అమలు చేసేందుకు సిద్ధమైందని, సోమవారం నుంచి ఉచిత ఇసుక విధానం అమలు కానుందని వెల్లడించారు. గత వైసీపీ ప్రభుత్వంలో 'ముఖ్య'నేతలు ఇసుకను ఆదాయ వనరుగా మార్చుకుని రూ.వేల కోట్లు దోచుకున్నారని, .ఆ దోపిడీని, ప్రజల అవస్థలను గుర్తించిన కూటమి నేతలు.. తాము అధికారంలోకి వస్తే అందరికీ ఉచితంగా ఇసుక అందిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. . ఈ మేరకు అధికారం చేపట్టిన వెంటనే కీలక ఎన్నికల హామీ అయిన ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేసేందు సిద్ధమయ్యారని వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వంలో కనీవినీ ఎరుగని ఇసుక దోపిడి... జగన్ ప్రభుత్వంలో జరిగిన ఇసుక దోపిడీ కనీవినీ ఎరుగని రీతిలో కొనసాగిందన్నారు. గత ప్రభుత్వం తొలుత టన్ను ఇసుక రూ.375, తర్వాత రూ.475 చొప్పున విక్రయించారని . ఊరూపేరులేని కంపెనీలకు టెండర్లు కట్టబెట్టి, వాటిపేరిట 'ముఖ్య'నేతలే నేరుగా ఇసుక వ్యాపారంచేసి రూ.వేల కోట్లు పోగేసుకున్నారని మండి పడ్డారు. . ట్రాక్టర్ ఇసుక కావాలంటే రూ.10 వేలు, లారీ లోడు కావాలంటే రూ.25-30 వేలు వెచ్చించాల్సినంతలా ధరలు పెంచేశారని గుర్తు చేశారు. . దీంతో గత ఐదేళ్లూ రాష్ట్రంలో నిర్మాణ రంగం కుదేలైంది. నదుల్లో తవ్వకాలకు అనుమతులు లేకపోయినా, సుప్రీంకోర్టు, హైకోర్టు, ఎన్‌జీటీ హెచ్చరించినా ఏమాత్రం పట్టించుకోకుండా ఇసుక అక్రమ తవ్వకాలు సాగించారని పేర్కొన్నారు. ఇసుక విధానంపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వైసీపీ ప్రభుత్వ హాయంలో పెద్ద పోరాటమే చేశారని గుర్తు చేశారు. గత ప్రభుత్వ ఇసుకదోపిడిపై విచారణ జరపాలి వైసీపీ పాలన కాలంలో రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోనూ ఇసుక దోపిడి కొనసాగిందని బాలాజి గుర్తు చేశారు. సహజవనరులను సైతం



వదలకుండా చేసిన దోపిడితో పర్యావరణం సైతం దెబ్బతినిందని వెల్లడించారు. ఇసుక అక్రమాల్లో భాగస్వాములైన అందరిపైనా చర్యలు తీసుకోవాలని, సమగ్ర విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# నేడు మరికల్ కస్తూర్బా గాంధీ బాలికల నూతన భవనం ప్రారంభోత్సవం

## హాజరుకానున్న పాలమూరు ఎంపీ డీకే. అరుణమ్మ, పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి

అక్షర విజేత/ మరికల్/ ధన్వాడ :

మరికల్: నారాయణ పేట జిల్లా మరికల్ మండలంలోని పసుపుల గ్రామం వద్ద నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ, పేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డిలు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ఎంపీ డీకే అరుణమ్మ, పేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డిలు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మరియు బిజెపి నాయకులు విలేకరుల సమావేశంలో తెలియపరిచారు. అదేవిధంగా ఉదయం 10:00 గంటలకు మరికల్ గ్రామంలోని రైతువేదిక దగ్గర మరికల్ మండలానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పేట ఎమ్మెల్యే పాల్గొంటారని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మండల, వివిధ గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, కార్యకర్తలు లబ్ధిదారులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు మరియు బిజెపి నాయకులు విలేకరుల సమావేశంలో తెలియపరిచారు. అదేవిధంగా ఉదయం 10:00 గంటలకు మరికల్ గ్రామంలోని రైతువేదిక దగ్గర మరికల్ మండలానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పేట ఎమ్మెల్యే పాల్గొంటారని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మండల, వివిధ గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, కార్యకర్తలు లబ్ధిదారులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు..







అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
సోమవారం జులై 8,2024

## డాక్టర్ కొల్లా రామారావు కునివాళులర్పించిన చిలకలూరిపేట శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు



అక్షర విజేత చిలకలూరిపేట

చిలకలూరిపేట పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు, డాక్టర్ కొల్లా రామారావు ఇటీవల మృతి చెందడం జరిగింది, ఈ రోజు నన్నపనేని కళ్యాణమండపం నందు జరుగుచున్న వారి సంస్మరణ సభ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు, చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు . ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ఒక మంచి డాక్టర్, పేదల డాక్టర్ గా పేరొందిన మంచి మనిషి హఠాన్మరణం చెందడం నిజంగా నమ్మశక్యంగా లేదు, ప్రజల హృదయాల్లో మంచి ముద్ర వేసుకున్న డాక్టర్ నాకు మంచి ఆత్మీయులు, డాక్టర్ గా వైద్యం చేస్తూనే తెలుగుదేశం పార్టీ నేతగా ముద్ర వేసుకున్న మంచి నేత అన్నారు.

## భగత్ సింగ్ నగర్ లో డ్రైనేజీ సమస్య తీర్చిన రాష్ట్ర యువజన నాయకులు నల్లంకి ధనరాజ్ గౌడ్

అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్ గణేష్ మెడికల్ హాల్ దగ్గర ప్రజలు డ్రైనేజీ సమస్య తో ఇబ్బంది పడుతున్నా విషయం తెల్సుకుని వాటర్ వర్క్స్ అధికారులని పిలిపించి మ్యాన్ హోల్ రిపేర్ చేయించిన రాష్ట్ర యువజన నాయకులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్, ఈ కార్యక్రమంలో సరూర్ నగర్ డివిజన్ జనరల్ సెక్రెటరీ ఇమ్రాన్ అలి ,సరూర్ నగర్ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కలుముల సంతోష్ కుమార్ సీనియర్ నాయకులు నర్సింగ్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## వల్లాపురం గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణం పనులకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క శంకుస్థాపన

## నిర్మాణ వ్యయం 440 లక్షలు

అక్షర విజేత ముదిగొండ:-

ముదిగొండ:- ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గ పరిధిలోని ముదిగొండ మండలం. వల్లాపురం గ్రామంలో ఈరోజు బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన జరిగినది. ఈ నిర్మాణాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీరాజ్





ఇంజనీరింగ్ విభాగం చేపడుతుంది. ఈ నిర్మాణం అంచనా వ్యయం 440 లక్షల రూపాయలు. ఈరోజు మధిర శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారిచే వల్లాపురం గ్రామంలో శంకుస్థాపన జరిగినది ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమాన్ని వల్లపురం గ్రామ పెద్దలు మరియు కాంగ్రెస్ నాయకులు విజయవంతంగా నడిపించారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు తాటికొండ రమేష్, అయినా నరసింహారావు, దేశ గాని సురేష్ గాలి చిన్న నరసింహారావు గాలి గోపి గువ్వల గుంటి సత్యం నల్లమోతు రమణ మరియు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ జోరు.. కారు బేజారు

**బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పనున్న ఇద్దరు నేతలు..!!**

**ఇద్దరి నేతలతో కాంగ్రెస్ పార్టీ పెద్దలు చర్చలు..??**

**చేతికి,చెయ్యి తోడు కలుపుతున్నారని సోషల్ మీడియాలో చెక్కర్లు..??**

**అల్లంపూర్ నియోజకవర్గంలో కీలక నేత..!!**

**కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి మరో ఇద్దరు నేతల పరిస్థితి ఏంటి..??**

అక్షర విజేత వీపనగండ్ల:

ఉమ్మడి మహబూబ్ నగర్ లో 14 నియోజకవర్గాలకు కాను 12 నియోజకవర్గాలలో కాంగ్రెస్ దే హవా... గద్వాల్,అల్లంపూర్ నియోజకవర్గంలో మాత్రమే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందారు. తెలంగాణలో కొనసాగుతున్న కాంగ్రెస్ ఆకర్షణలో కీలక నేతలైనటువంటి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ చల్ల వెంకట్రాంరెడ్డి,ఎమ్మెల్యే విజయుడుతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం భేటీ అయినట్లు రాజకీయ విశ్లేషకుల సమాచారం. మూడు,నాలుగు రోజుల్లో బీఆర్ఎస్ పార్టీకి




గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడానికి సిద్ధమవుతున్నారని సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఉమ్మడి పాలమూరు పర్యటనలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎవరు కూడా కనపడకూడదని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయంపై గద్వాల్ నియోజకవర్గానికి చెందిన బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని గత రెండు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకున్నారు. అదేవిధంగా కీలక నేతలు ఎవరైతే బిఆర్ఎస్ పార్టీలో ఉన్నారో..?? వారిపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తీవ్రమైన దృష్టి సాధించి వారిని కారు దింపి హస్తానికి చేర్చే విధంగా భారీ ఎత్తున వ్యూహాలు పన్నుతున్నారని రాజకీయ మేధావులు చెప్పుకొస్తున్నారు. వచ్చే 2029 ఎన్నికల సమయం వరకు తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అనే మాట ఎక్కడ కూడా వినిపించకూడదని కాంగ్రెస్ పార్టీ పెద్దలు నిర్ణయించుకున్నట్లున్నారు. కాబట్టి వ్యూహాత్మకంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం బీఆర్ఎస్ పార్టీ నేతలపై ఆపరేషన్ మొదలు పెట్టిందని తెలంగాణలో చర్చనీయంగా మారింది. ఇప్పటికే ఏడుగురు ఎమ్మెల్యేలు,ఆరు మంది ఎమ్మెల్సీలు,బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న 32 మంది ఎమ్మెల్యేలలో కూడా మరికొందరు కాంగ్రెస్ పార్టీ పెద్దలతో స్పర్శలో ఉన్నట్లు విశ్వసనీయమైన సమాచారం. ఏది ఏమైనా బీఆర్ఎస్ పార్టీ రాబోయే ఎన్నికల వరకు గట్టు పరిస్థితి అని రాజకీయ పెద్దలు చెప్పుకొస్తున్నారు. రాబోయే ఎన్నికల వరకు బీఆర్ఎస్ పార్టీ కనుమరుగయ్యే చారలు ఏమన్నా కనిపిస్తున్నాయా..?? లేదా తెలంగాణ సెంటిమెంటుతో కెసిఆర్ వ్యూహాత్మకమైన పాచికల్ ఏమైనా వదులుతాడా చూడాలి అని రాజకీయ విశ్లేషకుల నూట నుండి మాటలు వినిపిస్తున్నాయి.

# మళ్లీ మొదలైన పీడీఎస్ బియ్యం దందా

**-పీడీఎస్ దందాకు సూత్రదారి ఎవరు?**

**-కళ్లుమూసుకున్నటాస్క్ ఫోర్స్, పోలీస్, సివిల్ సప్లయ్ అధికారులు..!**





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పీడీఎస్ దందా మళ్ళీ మొదలయింది. గత కొంత స్తబ్ధంగా ఉన్న పీడీఎస్ దందా మళ్ళీ జోరందుకుంది. పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం (పీడీఎస్) పక్కదారీ పడుతుంది. రేషన్ బియ్యం దందా పూర్తిగా రౌడిషిటర్ల చేతుల్లోకి వెళ్లిపోయింది. ఈ విషయం అధికారులకు తెలిసిన తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో ఏళ్ల తరబడి ఈ పీడీఎస్ బియ్యంను రీసైక్లింగ్ చేసేతంతు కొనసాగుతుంది. గతంలో రైస్ మిల్లర్లు పీడిఎస్ దందాను నిర్వహించగా ప్రస్తుతం వీరితోపాటు రౌడిషిటర్లు పీడిఎస్ దందాను తమ గుప్పిట్లో పెట్టుకున్నారు. ప్రతి నెల 1వ తారీఖు వచ్చిందంటే చాలు పీడీఎస్ దందా నిర్వాహకులకు పండుగ వచ్చినట్లు ఉంటుంది. గత ప్రభుత్వం హయం నుంచి పీడీఎస్ దందా మరింత ఎక్కువైందనే చెప్పాలి. వారి అండదండలతో పీడీఎస్ బియ్యం దందాను వారి అనుచరులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇక నగరంలో పీడీఎస్ దందాను రౌడి షీటర్లు గుప్పెట్లో పెట్టుకున్నారనే విషయం తెలిసిందే. ముఖ్యంగా నగరంలోని 1,2,5,6 పోలీస్ స్టేషన్ల పరిధిలో రౌడి షిటర్లు పీడీఎస్ బియ్యం దందాను యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. గతంలో పీడీఎస్ బియ్యం దందా వ్యవహారంలో రౌడి షిటర్లు మధ్య ఆధిపత్య పోరు నెలకొనడంతో వారి మధ్య ఏర్పడిన విభేదాలతో కొందరు ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటనలు ఉన్నాయి. కొన్ని రోజుల క్రితం పీడీఎస్ మాఫియా గోడౌన్ లో మరణాయుదాలు లభ్యంకావడం చర్చనీయంశం అయింది. ఈ పీడీఎస్ దందాను అన్ని తానే ఒకరు "నా మాటే శాసనం" అంటు ఈ పీడీఎస్ దందాను ముడు పువ్వులు , ఆరు కాయాలుగా కొనసాగిస్తున్నారు. ఈ వ్యవహారంలో గత ప్రభుత్వ అధికార పార్టీ అండదండలతో రౌడి షిటర్లు మరింత రెచ్చిపోయారు. ప్రస్తుతం అధికారంలో లేకపోయిన మాఫీయా డాన్ అగడాలకు అంతేలేకుండా పోతుంది. వీరిలో కొంత మందిపై మర్డర్ కేసు, అటాప్ట్ మర్డర్ కేసులో ఉన్నాయి. ప్రభుత్వం పేదల కోసం కేటాయించిన పీడీఎస్ బియ్యం జిల్లాతో పాటు జగిత్యాల జిల్లా నుంచి రేషన్ మాఫీయా సేకరిస్తుంది. రేషన్ దుకణాల నుంచి బియ్యాన్ని పేదలు తీసుకోగానే ముఠా సభ్యులు మోటార్ సైకిళ్లపై, ఆటోల పై ఇంటి ఇంటికి వచ్చి బియ్యం సేకరించి ఒక గోడౌన్ లో దాచిపేడుతున్నారు. ఈ గోడౌన్ ల నుంచి టన్నుల కొద్ది బియ్యాన్ని జిల్లాకు సరిహద్దుల్లో ఉన్న మహరాష్ట్రకు తరలిస్తున్నారు. రేషన్ దుకణాల, ప్రజల నుంచి అధిక రేట్లకు బియ్యాన్ని సేకరించడం, సరిహద్దులు దాటించడం పరిపాటిగా మారింది. ఏప్పుడైన రేషన్ బియ్యం పట్టుబడితే కేవలం డ్రైవర్లపై కేసులు పెడుతూ సూత్రదారులు తప్పించుకుంటున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పిడిఎస్ దందా మళ్ళీ యాథేచ్ఛగా కొనసాగుతుండడం చర్చనీయంశంగా మారింది. గతంలో నగరంలోని శాంతినగర్, మాలపల్లి, హమ్మి కాలనీ, పిలా స్కూల్, ఆటో నగర్, సారంగాపూర్, మహ్మదీయకాలనీ, నట్రాజ్ టాకిస్, మిర్చి కంపౌండ్ లోని అశోక్ నగర్, ఇస్లాంపూర, ఖోజాకాలని, హజ్జాం కాలనీ, ఫూలాంగ్, రాంనగర్, నేహ్రునగర్ తదితర ప్రాంతాల్లో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడిచేసి పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్న విషయం తెలిసిందే. అయితే బియ్యం తరలిస్తున్న వారినే పట్టకుంటున్నారే తప్పా సూత్రదారులను అరెస్ట్ చేసిన దాఖాలలు ఇప్పటి వరకు లేవు. ఇప్పటికైన టాక్స్ ఫోర్స్ పోలీసులు, సివిల్ సప్లయి అధికారులు రౌడి షిటర్లు, రేషన్ డీలర్లు నిర్వహిస్తున్న పీడీఎస్ దందాపై దృష్టి సారించి పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం అందేలా చర్యలు తీసుకొవాలని ప్రజలు కోరుతున్నారు.

రేషన్ డీలర్లు సైతం...ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యాన్ని రేషన్ డీలర్లు సైతం గుట్టు చప్పుడు కాకుండా ప్రజల నుంచి కొనుగోలు చేస్తున్నారు. ప్రతి నెల బియ్యం పంపిణీ జరిగే సమయంలో రేషన్ డీలర్ల వద్దకు వచ్చే వినియోగదారుల నుంచి నేరుగా అక్కడే బియ్యం కొనుగోలు చేస్తూ కొంత మంది రేషన్ డీలర్లు అక్రమ సంపాదనకు ఆజ్యం పోస్తున్నారు. నగరంలోని కొంత మంది రేషన్ డీలర్లు వినియోగారుల నుంచి కొనుగోలు చేయడం ప్రతి నెల పరిపాటిగా మారింది. డీలర్లు, కార్డుదారుని వద్ద నుంచి రూ.12 నుంచి రూ.14 వరకు కొంటు రూ.20 అమ్ముకుంటున్నారు. రేషన్ డీలర్లపై నిఘా పెట్టాల్సిన సివిల్ సప్లయ్ అధికారుల నిఘా కొరవడడంతో వారి అక్రమ వ్యాపారానికి అడ్డు అదుపు లేకుండాపోయింది.

# ఇసుక జీరో దందా అడ్డుకుంటే ఎస్సై దౌర్జన్యం..

**సిఐ గారు.. మీ హామీ ఏమైంది?**

**జీరో తో వెళ్తున్న లారీలను అడ్డుకుంటే పోలీసుల దౌర్జన్యం ఏమిటి?**



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో

సెలవు దినాలలో మంజీరా నదిలో ఇసుక త్రవ్వకాలు గాని, రవాణా గాని జరగకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని ఖతర్ చేయకుండా బీర్కూర్ ఇసుక క్వారీ నుంచి ఆదివారం గుట్టు చప్పుడు కాకుండా 25 లారీలలో ప్రభుత్వ అనుమతులు లేకుండా వెళుతున్న ఇసుక లారీలను ఓ యువకుడు బిచ్కుంద శివార్లో అడ్డుకున్నారు . ఇది తెలియగానే ఇసుక మాఫియా బిచ్కుంద ఎస్సై మోహన్ రెడ్డికి సమాచారం అందించారు. ఎవరైనా ప్రమాదంలో పడి గిలగిలా కొట్టుకొని చస్తుంటే పిలవగానే రాని పోలీసులు మాత్రం ఇసుక మాఫియా ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగానే వచ్చి ఇసుక లారీలను అడ్డుకున్న వ్యక్తిని పోలీస్ వాహనంలో ఎక్కించుకొని కొద్ది దూరం తీసుకువెళ్లి ఎస్సై మోహన్ రెడ్డి బెదిరించారు. ఇంకొకసారి లారీల జోలికి వస్తే మంచిగుండదు అంటూ హెచ్చరించారు. బిచ్కుంద సీఐ నరేష్ గారు.... మీరు న్యాయవాదులకు ఇచ్చిన హామీ ఏమిటి? మంజీరా నదిలో జరుగుతున్న బాగోతం ఏమిటి? వీటిపై మీ చర్యలు ఏమి లేవా? ఇటీవల బిచ్కుంద న్యాయవాదులు మంజీరా నది నుంచి రోజుకు 200 నుంచి 300 లారీలపైగా ప్రభుత్వ వే బిల్లులు లేకుండా బీర్కూర్, ఆ స్కూల్ క్వారీల నుంచి ఇసుక తరలిపోతుంది. ఈ విషయంపై న్యాయవాదులు అక్రమ ఇసుక అడ్డుకట్ట వేయడానికి ధర్నాకు దిగడానికి సిద్ధమవుతుండగా, బిచ్కుంద సీఐ నరేష్, న్యాయవాదులతో చర్చించి ఇకనుంచి మంజీరా నది నుంచి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక లారీలు వెళితే వాటిపై కేసు నమోదు చేస్తామని హామీ ఇవ్వడంతో న్యాయవాదులు తమ నిరసన విరమించుకున్నారు. మళ్లీ మంజీరా నదిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవు దినంలో కూడా అక్రమ ఇసుక త్రవ్వకాలు, రవాణా సాగుతుంది. ప్రభుత్వ అనుమతి లేకుండా పెద్ద ఎత్తున లారీలు తరలిపోతుంటే ఇద్దరు ముగ్గురు యువకులు స్పందించి లారీలను అడ్డుకుంటే ఎస్సై వారిపై దౌర్జన్యం చేసి లారీలను అడ్డుకుంటే బాగుండదు అంటూ హెచ్చరించడం ఇసుక మాఫియాకు ఎస్సై ఎంతవరకు సహకరిస్తున్నారు ఈ ఘటన చూస్తే తెలిసిపోతుంది. ఆయనకు ఇసుక క్వారీల నుంచి రోజుకు ఎంత మొత్తంలో పచ్చ నోట్లు ముడుతున్నాయో తెలిసిపోతుంది. మరి సిఐ గారు... మీరు వే బిల్లు లేకుండా, అధిక లోడ్ తో ఇసుక లారీలు పోతే వాటిపై చర్య తీసుకుంటామని హామీ ఇచ్చారు కదా.. అక్రమ ఇసుక లారీలు తరలిపోతుంటే , సీఐ నరేష్ గారు మీరు చేస్తుంది పని ఏమిటి? మీరు ఇచ్చిన హామీ ఏమిటి?తలెత్తుతున్నాయి.